సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

మంగళవారం | 9 డిసెంబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 49

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

☞ కరెంట్ అఫైర్స్

☞ నమూనా ప్రశ్నాపత్రాలు

☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, మార్గశిర మాసం కృష్ణ పక్షం పంచమి రా.8.01, పుష్యమి ఉ.8.34, వర్జ్యం రా.9.06 నుంచి 10.40 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.29 నుంచి 9.13 వరకు తిరిగి రా.10.30 నుంచి 11.22 వరకు

---

## దేశ ఐక్యతకు చిహ్నం
# వందేమాతరం

● వందేమాతరం 150 ఏళ్ల ఉత్సవాలపై లోక్‌సభలో చర్చ ● పేరు పలకడంపై తృణమూల్ ఎంపీ సూచన.. సానుకూలంగా స్పందించిన మోడీ ● వందేమాతరం గేయ రచయిత బంకించంద్ర ఛటర్జీ పేరును 'బంకిం దా' అని పలికిన మోడీ ● బంకిం బాబు అని సంబోధించాలని తృణమూల్ ఎంపీ సూచన ● పొరపాటును సరిచేసినందుకు ధన్యవాదాలు తెలిపిన మోడీ ● లోక్‌సభలో చర్చను ప్రారంభించిన ప్రధాని

వందేమాతరం కేవలం రాజకీయ స్వేచ్ఛ కోసం జపించిన మంత్రం కాదని, భరత మాతను వలసవాద అవశేషాల నుంచి విముక్తి చేయడానికి రూపొందించిన పవిత్ర యుద్ధ నినాదమని ప్రధాని మోడీ అన్నారు. వందేమాతరం 150 ఏళ్ల ఉత్సవాలపై లోక్‌సభలో మోడీ చర్చ ప్రారంభించిన ఆయన, ఏడాది పొడవునా వందేమాతరం వేడుకలు జరుపుకొంటున్నట్లు వివరించారు. ఇవాల్టి చర్చలు భవిష్యత్తు తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయన్న ప్రధాని, స్వాతంత్ర్య ఉద్యమానికి శక్తి, ప్రేరణను ఇచ్చిన వందేమాతరం 150 ఏళ్ల వేడుకల్లో మనం భాగం కావడం గర్వకారణమన్నారు. "జాతీయ గేయం వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఏడాది పొడవునా వేడుకలు జరుపుకొంటున్నాం.



6లో

---



2లో

## తెలంగాణ అభివృద్ధి కోసం
# క్యూర్, ప్యూర్, రేర్

● తెలంగాణ రైజింగ్ సమిట్‌లో ప్రకటించిన సీఎం రేవంత్ ● సదస్సును ప్రారంభించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ● పాల్గొన్న దేశ, విదేశీ కంపెనీల ప్రతినిధులు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు ● 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ● ఆ దిశగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంగానే ఈ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నాం ● అందరి సహకారంతో తాము లక్ష్యాన్ని అందుకుంటాం



---

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5లో

● భారీ నష్టాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు ● 609 పాయింట్లుల్లోపోయిన సెన్సెక్స్, 225 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ ● యూఎస్ ఫెడ్ పాలసీ నిర్ణయంపై ఇన్వెస్టర్ల ఆందోళన ● ఎఫ్ఐఐల అమ్మకాలు, రూపాయి పతనం మార్కెట్

## చైనా వీసా విధానంలో కీలక మార్పులు



6లో

● డిసెంబర్ 22న ఆన్‌లైన్ దరఖాస్తు వ్యవస్థ ప్రారంభం ● ఆన్‌లైన్ వీసా దరఖాస్తు వ్యవస్థను ప్రారంభించనున్న భారత్‌లోని చైనా రాయబార కార్యాలయం

---

## 2047 నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా తెలంగాణ

● డెయిరీ రంగంలో పెట్టుబడులకు ఆహ్వానం
● గ్లోబల్ సమ్మిట్‌లో మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

2047 నాటికి చేపల ఉత్పత్తిలో ప్రపంచం లోనే నెంబర్ వన్ గా తెలంగాణ వస్తుందని మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.

2లో

## సామాన్యుల ఎయిర్‌లైన్ 'ఇండిగో'కు గడ్డుకాలం

● రెండు కంపెనీల గుత్తాధిపత్యమే ప్రధాన సవాల్? ● భారత విమానయాన మార్కెట్‌పై రెండు కంపెనీల గుత్తాధిపత్యం

6లో

---


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## రాష్ట్రాన్ని గ్లోబల్ ఎడ్యుకేషన్ హబ్‌గా
# తీర్చిదిద్దడమే లక్ష్యం

● వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ● వైద్య రంగంలో తెలంగాణ హవా ● బాలికా విద్యకు పెద్దపీట వేస్తామన్న మంత్రి



2లో

తెలంగాణను ప్రపంచ విద్యా కేంద్రంగా (గ్లోబల్ ఎడ్యుకేషన్ హబ్)గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా స్పష్టం చేశారు. 'తెలంగాణ రైజింగ్-2047' విజన్‌లో భాగంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేర్చడంలో వైద్య, విద్యారంగాలే వెన్నముకగా నిలుస్తాయని ఆయన అన్నారు.

---

## యువ ముఖ్యమంత్రి అద్భుతాలు చేస్తున్నారు



2లో

● గాంధీ, నెహ్రూ మార్గంలో రేవంత్ రెడ్డి పాలన నడుస్తోంది ● 20 లక్షల మంది రైతుల రుణాలు మాఫీ చేసి మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించారు ● నోబెల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి

---

## దేశ ఆర్థిక వ్యవస్థలో
# తెలంగాణది ప్రత్యేకం

● రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని సుముఖంగా ఉన్నారు ● హైదరాబాద్ దేశంలోనే గుర్తింపు ఉన్న ప్రాంతం ● పెట్టుబడులు పెట్టడానికి విదేశీ ప్రముఖులు సైతం సిద్ధం ● కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి

హైదరాబాద్ నగరం అంటేనే సాంకేతికతో సంప్రదాయం, శాస్త్ర పరిజ్ఞానంతో ఆధ్యాత్మికత, వారసత్వ సంపదతో సృజనాత్మకత కలగలిసి ఉంటాయనీ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మె పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన 2014లోనే మార్పు, పారదర్శకత నినాదంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరించింది.



7లో

---

## అంతా ఇంతే!




మన దీక్షా దివస్‌కు సమిట్ అడ్డొచ్చింది సార్ !

---

అంతర్గత ప్రణాళికల వల్లే
## ఇండిగో సంక్షోభం



6లో

● ప్రయాణికుల భద్రతపై ఎలాంటి రాజీపడబోమని స్పష్టం ● రాజ్యసభలో రామ్మోహన్ నాయుడు

సిబ్బంది రోస్టింగ్, అంతర్గత ప్రణాళికల్లో లోపాల వల్లే ఇండిగో సంక్షోభం తలెత్తినట్టు పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ప్రయాణికులపై భద్రతపై ఎలాంటి రాజీపడబోమని స్పష్టం చేశారు. ఇండిగో సంక్షోభంపై రాజ్యసభ సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు కేంద్రమంత్రి ఈ మేరకు సమాధానం ఇచ్చారు.

---

## 2047 నాటికి జీరో ఎమిషన్
# మొబిలిటీ లక్ష్యం

● ఈవీలకు భారీ ప్రోత్సాహాలు ఇస్తామని భరోసా ● రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



2లో

గ్లోబల్ తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌లో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని వేగవంతం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. సోమవారం నాడు గ్లోబల్ తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌లో మంత్రి పొన్నం ప్రసంగించారు. కాలుష్య నియంత్రణ, ప్రజారోగ్యం, ఇంధన భద్రత, పట్టణ నివాసయోగ్యతకే కాదు, ఆర్థిక వృద్ధికి కూడా క్లీన్ మొబిలిటీని రాష్ట్రం ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు.

---

భవిష్యత్తును
## నిర్మిస్తాం



2లో

● మా ప్రతి అడుగు, ఆలోచన భావితరాల కోసమే... ● "ఫీనిక్స్" పక్షి స్ఫూర్తితోనే "తెలంగాణ రైజింగ్"కు శ్రీకారం ● 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చేలా దార్శనికతతో కూడిన అడుగులు ● "తెలంగాణ రైజింగ్ సమ్మిట్" ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు

---

## ఇందిరా మహిళా శక్తి
# స్టాల్ ప్రారంభం



2లో

● మహిళ ఎదిగితే కుటుంబం.. సమాజం .. రాష్ట్రం ఎదుగుతుందని వెల్లడి ● తెలంగాణ మహిళల ఆత్మవిశ్వాసం, పట్టుదలకు నిలువెత్తు నిదర్శనం అని వ్యాఖ్య ● మహిళకు వేదిక ఇస్తే ఆమె అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేస్తుందన్న మంత్రి సీతక్క




# తెలంగాణ అభివృద్ధి కోసం క్యూర్, ప్యూర్, రేర్ మోడల్స్

● తెలంగాణ రైజింగ్ సమిట్‌లో ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి ● సదస్సును ప్రారంభించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
● పాల్గొన్న దేశ, విదేశీ కంపెనీల ప్రతినిధులు , మంత్రులు , ప్రజా ప్రతినిధులు ● 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా..2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ
● ఆ దిశగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంగానే ఈ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నాం ● అందరి సహకారంతో తాము లక్ష్యాన్ని అందుకుంటాం






తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ అభివృద్ధి కోసం క్యూర్, ప్యూర్, రేర్ మోడల్స్‌తో ముందుకు వెళ్తామని .. ఆ దిశగా కొత్త రాష్ట్రమైన తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతుందని సీఎం రేవంత్ రెడ్డి
అన్నారు. 2047కు సరికొత్త లక్ష్యాలు నిర్దేశించుకుని ముందుకు సాగుతున్నామని అన్నారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలనేది తమ ఆశయమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని లక్ష్యంగా పెట్టుకున్నదని గుర్తు చేశారు. జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతం ఉండాలనేది తమ ఆశయమని చెప్పారు. పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల నుంచి ఆలోచనలు ఆహ్వానిస్తున్నామని, లక్ష్యం పెద్దది అయినప్పటికీ కష్టపడి సాధిస్తామనే నమ్మకం తమకుందని, అందరి సహకారంతో తాము లక్ష్యాన్ని అందుకుంటామని వివరించారు. సోమవారం నాడు 'తెలంగాణ రైజింగ్' పేరిట తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్లోబల్ సమిట్ 2025 ప్రారంభమైంది. ఈ సదస్సును గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. ఈ సమిట్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులతో పాటు ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున, రామోజీ గ్రూప్ సీఎండీ కిరణ్, వివిధ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లా కందుకూరులోని ఫ్యూచర్ సిటీలో వంద ఎకరాల విస్తీర్ణంలో ఈ సదస్సు జరుగుతోంది. సోమ , మంగళవారాల్లో
రెండు రోజుల పాటు ఇది కొనసాగనుంది. 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు.

**దేశంలో తెలంగాణను సమున్నత స్థానంలో నిలపాలన్నదే మా లక్ష్యం**

తెలంగాణను దేశంలో ఒక సమున్నతమైన స్థానంలో నిలపాలన్న దృఢ సంకల్పంతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌తో ముందుడుగు వేసిన మా ఈ ప్రయాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిలషించారు. దీక్షా సంకల్పంతో నిర్దేశించుకున్న లక్ష్య సాధనలో అందరి మద్దతు, సహాయ సహకారాలను కావాలని పారిశ్రామిక వేత్తలు, నిపుణులు, మేధావులు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ లో అత్యంత అద్భుతంగా ఏర్పాటు చేసిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 తొలిరోజు సదస్సు ప్రారంభోత్సవంలో కీలకోపన్యాసం చేస్తు తెలంగాణ భవిష్యత్తు కోసం నిర్దేశిత లక్ష్యాలను సవివరంగా ఆవిష్కరించారు.
"దేశానికి స్వాతంత్రం సిద్ధించి వందేళ్లు పూర్తి చేసుకుని ఉత్సవాలు చేసుకునే 2047 నాటికి యువ రాష్ట్రమైన తెలంగాణ ఏం సాధించగలదని నిపుణులతో ఆలోచన చేసినప్పుడు తెలంగాణ రైజింగ్ 2047 ఆలోచనలకు బీజం పడింది. భవిష్యత్తు కోసం లక్ష్యాలను నిర్ణయించుకుని సాధించాలని సంకల్పించినప్పుడు తెలంగాణ సంస్కృతిలో దేవుళ్ల ఆశీర్వాదం తీసుకోవడం, ప్రజల మద్దతు, సహకారం కోరడం మా సంప్రదాయం. తెలంగాణ భవిష్యత్తు కోసం రూపొందించుకున్న విజన్ లక్ష్యాల సాధన కోసం రాష్ట్రాన్ని సేవా రంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం.. అన్న మూడు ప్రాంతాలుగా విభజన చేశాం. ఈ మూడు ప్రాంతాల్లో స్పష్టమైన విధానాలతో దేశంలోనే తెలంగాణను మొట్ట స్థానంలో నిలపాలన్న లక్ష్యాలను నిర్దేశించాం. వాటినే క్యూర్, ప్యూర్, రేర్ అన్న మూడు ప్రత్యేక మండళ్లుగా విభజన చేశాం" అని సీఎం అన్నారు.

**తెలంగాణ అభివృద్ధి కోసం క్యూర్, ప్యూర్, రేర్ మోడల్స్**

కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (సీయుఆర్ఈ), పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ (పీయూఆర్ఈ ), గ్రామీణ వ్యవసాయ రీజియన్ ఎకానమీ (ఆర్ఏఆర్ఈ ) ఈ లక్ష్యాల రూపకల్పనలో ప్రజల నుంచి అభిప్రాయాలను కోరాం. వారి అంచనాలు, ఆలోచనలు, కలలను మాతో పంచుకున్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, నీతి ఆయోగ్ నిపుణులతో సంప్రదింపులు జరిపి వారి సహాయ, సహకారాలను తీసుకున్నాం. తెలంగాణ రైజింగ్ దార్శనికతను రూపొందించడంలో సహాయ పడినందుకు వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు. ఈ రకంగా నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో భాగంగా బృహత్తరమైన సంకల్పంతో నిర్వహిస్తున్న ఈ గ్లోబల్ సమ్మిట్‌కు వివిధ రంగాలకు చెందిన మేధావులు, నిపుణులు ఇందులో పాలుపంచుకోవడం తెలంగాణ అదృష్టంగా భావిస్తున్నాం. వ్యాపారవేత్తలు, కార్పొరేట్ దిగ్గజాలు, విధాన నిర్ణేతలు, దౌత్యవేత్తలు, ప్రభుత్వ నిపుణులు హాజరైన ఈ రెండు రోజుల సమ్మిట్‌లో మీరందించే సలహాలు, ఆలోచనలు, అభిప్రాయాలను ప్రభుత్వం స్వీకరిస్తుంది. అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.
1947 ఆగస్టు 15 అర్ధరాత్రి దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినప్పుడు మన నాయకులు దేశాన్ని ముందుకు నడిపించడానికి దూరదృష్టితో ఆలోచనలు చేశారు. ఒక గొప్ప దేశంగా తీర్చిదిద్దడానికి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడానికి చర్చోపచర్చల అనంతరం ప్రజాస్వామిక, సార్వభౌమ, ప్రజాస్వామిక, లౌకిక, గణతంత్ర దేశంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో రాజ్యాంగాన్ని రూపొందించారు. దేశ భవిష్యత్తుగా ఒక రోడ్ మ్యాప్ వేయాలని భావించిన మహాత్మగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లతో పాటు రాజ్యాంగ నిర్మాతల నుంచి ఎంతోమంది నుంచి మేము ప్రేరణ పొందాం. తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారు. 2014 లో శ్రీమతి సోనియా గాంధీ, ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో తెలంగాణ కలను సాధించుకున్నాం. దేశంలో ఒక కొత్త యువ రాష్ట్రంగా అవతరించింది. అలాంటి తెలంగాణలో 10 సంవత్సరాల తర్వాత ఇప్పుడు దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ప్రపంచంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నాలు ప్రారంభించాం. దేశంలో తెలంగాణ యువ రాష్ట్రం. ఈ రాష్ట్రం ఎంతో పెట్టుబడులకు సానుకూల వాతావరణం, ఎన్నో అవకాశాలున్నాయన్నారు.
2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, అలాగే 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. దేశ జనాభాలో తెలంగాణ దాదాపు 2.9% కలిగి ఉంది. జాతీయ జీడీపీలో దాదాపు 5% వాటాను అందిస్తున్నాం. 2047 నాటికి, దేశ జీడీపీలో 10% వాటాను తెలంగాణ అందించే విధంగా తీర్చిదిద్దాలనుకుంటున్నాం. ఈ సందర్భంగా ఒక ఉదాహరణను ప్రస్తావించదలచుకున్నాను. చైనాలోని గ్వాంగ్ – డాంగ్ ప్రావిన్స్ గురించి ఉదహరిస్తా. గ్వాంగ్ డాంగ్ ఆర్థిక వ్యవస్థ చైనాలోని ఏ ఇతర ప్రావిన్స్‌కైనా అతిపెద్దది. 20 సంవత్సరాల్లో వారు ప్రపంచంలోనే అత్యధిక పెట్టుబడులు సాధించడమే కాకుండా వృద్ధిని సాధించారు. తెలంగాణలో మేము కూడా ఆ నమూనాను అందిపుచ్చుకోవాలని నిర్ణయించాం. మేం చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాల నుంచి ప్రేరణ పొందాం. మేమిప్పుడు ఆ దేశాలతో పోటీ పడదలచుకున్నాం. అందుకోసం తెలంగాణ రైజింగ్ ప్రయాణంలో సహకరించాలని, పెట్టుబడులు పెట్టాలని, మాకు మద్దతు ఇవ్వడానికి వారిని ఆహ్వానించామన్నారు. " తెలంగాణ రైజింగ్ 2047 విజన్ లక్ష్యాలు కొంత కష్టంగా అనిపించవచ్చు. కానీ వాటిని సాధించగలమన్న విశ్వాసం మాకుంది. ఈ విషయంలో మా బృందానికి చెబుతున్నదేమంటే.. కష్టంగా ఉంటే దాన్ని వెంటనే చేసి చూపిద్దాం. మీరది అసాధ్యమని భావిస్తే మరికొంత గడువిస్తాను. నిన్నటికంటే ఈరోజు నాలో మరింత నమ్మకం పెరిగింది. నిన్నటి రోజున అదొక కల, ఒక ప్రణాళిక. ఇప్పుడు మీరంతా మాకు మద్దతుగా నిలిచారు. దృఢసంకల్పంతో సాగిస్తున్న మా ఈ ప్రయాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నాం. మీ అందరి మద్దతు, సహకారంతో లక్ష్యాలను సాధించగలం. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం భవిష్యత్తు ప్రణాళికలతో సాగుతున్న తెలంగాణ రైజింగ్‌కు తిరుగులేదు. ఒక మంచి సంకల్పంతో వేసిన ఈ ముందడుగులో మా లక్ష్యాలను సాధించడానికి మీరంతా భాగస్వాములు కావాలని కోరుకుంటున్నా.." అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

## యువ ముఖ్యమంత్రి అద్భుతాలు చేస్తున్నారు

● గాంధీ, నెహ్రూ మార్గంలో రేవంత్ రెడ్డి పాలన నడుస్తోంది
● 20 లక్షల మంది రైతుల రుణాలు మాఫీ చేసి మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించారు
● నొబెల్ బహుమతి గ్రహిత కైలాష్ సత్యార్థి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : యువ ముఖ్యమంత్రి అద్భుతాలు చేస్తున్నారని ప్రముఖ బాలల హక్కుల ఉద్యమకారుడు, నొబెల్ బహుమతి గ్రహిత కైలాష్ సత్యార్థి అన్నారు. గాంధీ, నెహ్రూ మార్గంలో రేవంత్ రెడ్డి పాలన నడుస్తోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక విజన్ దిశగా ముందుకు వెళ్తోందని తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైందని అన్నారు. సోమవారం నాడు ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న గ్లోబల్ సమ్మిట్ లో మాట్లాడిన ఆయన నిరుపేదలను దృష్టిలో పెట్టుకుని పాలసీలు తేవాలని తొలి ప్రధాని నెహ్రూకు గాంధీజీ దిశానిర్దేశం చేశారని గుర్తు చేశారు. యువ ముఖ్యమంత్రి అద్భుతాలు చేశారని విద్యాప్రమాణాలు పెంచేందుకు కృషిచేస్తున్నారని చెప్పారు. 20 లక్షల మంది రైతుల రుణాలు మాఫీ చేశారని మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే అవకాశం కల్పించారన్నారు. వికసిత్ భారత్ లక్ష్యం దిశగా ఈ రాష్ట్రం వేగంగా అడుగులు వేస్తోందని, 2047 లోగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణ మారుతుందన్నారు. సంస్కృతి, కళలు టెక్నాలజీ, పరిశ్రమల హబ్ గా తెలంగాణ అవతరించబోతున్నదని చెప్పారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన అసాధ్యమని అన్నారని కానీ సమస్యలకు ప్రతి భారతీయుడూ ఒక పరిష్కారం చూపిస్తాడని తాను చెప్పానన్నారు. ఐకమత్యం, శాంతియుత పరిస్థితులతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని మనం యావత్ ప్రపంచాన్ని ఒకే కుటుంబంగా చూస్తామన్నారు.

## 2047 నాటికి జీరో ఎమిషన్ మొబిలిటీ లక్ష్యం

● ఈవీలకు భారీ ప్రోత్సాహాలు ఇస్తామని భరోసా
● రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గ్లోబల్ తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌లో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని వేగవంతం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. సోమవారం నాడు గ్లోబల్ తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌లో మంత్రి పొన్నం ప్రసంగించారు. కాలుష్య నియంత్రణ, ప్రజారోగ్యం, ఇంధన భద్రత, పట్టణ నివాసయోగ్యతకే కాదు, ఆర్థిక వృద్ధికి కూడా క్లీన్ మొబిలిటీని రాష్ట్రం ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. తెలంగాణ 2047 నాటికి దేశంలో జీరో ఎమిషన్ మొబిలిటీకే దిక్సూచిగా మారడమే లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రీన్ మొబిలిటీ నినాదం కాదు.. తెలంగాణ భవిష్యత్ వృద్ధికి పునాది.. అని మంత్రి పొన్నం పేర్కొన్నారు.
**ఈవీ లకు భారీ ప్రోత్సాహాలు :** జీఓ 41 (16.11.2024) ప్రకారం 2026 డిసెంబర్ 31 వరకు అన్ని ఎలక్ట్రిక్ వాహనాలకు రోడ్డు పన్ను, రిజిస్ట్రేషన్ రుసుములపై 100% మినహాయింపు అమల్లో ఉందని తెలిపారు. దీనివల్ల ఈవీ వినియోగం 0.60% (2023) నుండి 1.39% (2025)కు పెరిగిందని చెప్పారు. రెండు ఏళ్లలో రూ.806.85 కోట్లు విలువైన పన్ను రాయితీలతో 1.59 లక్షల ఈవీ లకు మద్దతు లభించిందన్నారు.
**స్క్రాపేజ్ పాలసీ అమలు వేగం :** 2024లో ప్రకటించిన వాహన స్క్రాపేజ్ పాలసీ కింద గ్రీన్ టాక్స్ మినహాయింపులు, జరిమానాల రద్దు, కొత్త వాహనాలపై పన్ను రాయితీలు అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మూడు స్క్రాపింగ్ సెంటర్లు పనిచేస్తుండగా, 2024–26 మధ్య 5,400కు పైగా వాహనాలు స్క్రాప్ చేసినట్లు పొన్నం వివరించారు.
**ఏటీఎస్ లు, డిజిటల్ రవాణా సంస్కరణలు :** జిల్లాల వారీగా 37 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని, మొదటి దశలో 15 స్టేషన్లకు టెండర్లు జరుగుతున్నాయని చెప్పారు. ఫిట్‌నెస్ టెస్టింగ్‌లో పారదర్శకత, ఖచ్చితత్వం పెరుగుతుందని పేర్కొన్నారు.
**ఓఆర్ఆర్ ఆటో రిఫార్మ్ :** హైదరాబాద్‌లో స్థిరమైన లాస్ట్–మైల్ కనెక్టివిటీ కోసం 20,000 ఎలక్ట్రిక్, 10,000 సీఎన్‌జీ , 10,000 ఎల్‌పీజీ ఆటోలు, 25,000 రెట్రోఫిట్ ఈవీ ఆటోలకు అనుమతి ఇచ్చినట్లు వెల్లడించారు. ఓఆర్ఆర్ పరిధిలో పెట్రోల్–డీజిల్ ఆటో అనుమతులు రద్దు చేశామని తెలిపారు.
**ప్రభుత్వం– ఈవీ ల మొదటి వినియోగదారు :** అన్ని శాఖలు ఏటా కనీసం 25% వాహనాలను ఈవీ లుగానే కొనుగోలు చేయాలనే ప్రతిపాదన తీసుకొచ్చామని చెప్పారు. బలమైన ఛార్జింగ్ నెట్‌వర్క్, బ్యాటరీ రీసైక్లింగ్, నైపుణ్యాభివృద్ధి, ఎలక్ట్రిక్ బస్సులు, ఏ1 ఆధారిత పర్యవేక్షణ వంటి చర్యలను మంత్రి వివరించారు.

# 'ఇందిరా మహిళా శక్తి' స్టాల్‌ను ప్రారంభించిన సీతక్క

● మహిళ ఎదిగితే కుటుంబం.. సమాజం.. రాష్ట్రం ఎదుగుతుందని వెల్లడి ● తెలంగాణ మహిళల ఆత్మవిశ్వాసాం, పట్టుదలకు నిలువెత్తు నిదర్శనం అని వ్యాఖ్య ● మహిళకు వేదిక ఇస్తే ఆమె అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేస్తుందన్న మంత్రి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారత్ ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో మహిళా సాధికారతను ప్రతిబింబించే 'ఇందిరా మహిళా శక్తి' స్టాల్‌ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా–శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఘనంగా ప్రారంభించారు. స్టాల్‌ను సందర్శించిన అనంతరం ఆమె మాట్లాడుతూ, 'మహిళ ఎదిగితే కుటుంబం ఎదుగుతుంది.. సమాజం ఎదుగుతుంది.. రాష్ట్రం ఎదుగుతుంది. అందుకే మా ప్రభుత్వం మహిళ శక్తిని కేంద్ర బిందువుగా చేసుకుని పని చేస్తోంది. ఈ స్టాల్‌లో కనిపిస్తున్న ప్రతీ విజయకథ మా తెలంగాణ మహిళల ఆత్మవిశ్వాసానికి, పట్టుదలకు నిలువెత్తు నిదర్శనం' అని పేర్కొన్నారు. సెర్ప్, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా రూపొందించిన ఈ స్టాల్‌లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ఆధ్వర్యంలో మహిళల చేతుల్లో నడుస్తున్న విభిన్న వ్యాపారాలు, సేవలు, ఆర్థిక కార్యకలాపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ వేదికల వరకు మహిళల ప్రయాణాన్ని ప్రతిబింబించే డాక్యుమెంటరీలను స్టాల్‌లో ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలను పరిశీలించిన అనంతరం సీతక్క మాట్లాడుతూ.. 'గ్రామీణ మహిళా సంఘాలు ఈ రోజు పెద్ద స్థాయిలో వ్యాపారాలు నడపడం.. కార్పొరేట్ స్థాయి సేవలు అందించడం.. ఇదే కొత్త తెలంగాణ శక్తి. మహిళకు వేదిక ఇస్తే ఆమె అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేస్తుందనే దానికి ఈ మోడల్స్ సాక్ష్యం' అని అన్నారు. 'వేల కోట్ల బ్యాంకు లింకేజ్ రుణాలు, వడ్డీ రీయింబర్స్‌మెంట్, ప్రతి మహిళకు రూ. 10 లక్షల లోన్ బీమా, రూ. 2 లక్షల ప్రమాద బీమా–ఇవి అన్నీ తెలంగాణ మహిళకు ఆర్థికంగా రక్షణ ఇవ్వడానికి తీసుకున్న చారిత్రక నిర్ణయాలు. మా లక్ష్యం మహిళలను ఆత్మ విశ్వాసంతో నిలబడే యజమానిగా తీర్చిదిద్దడం' అని ఆమె స్పష్టం చేశారు. ప్రస్తుతం 20కు పైగా వ్యాపార రంగాల్లో మహిళా స్వయం సహాయక సంఘాలను ప్రవేశపెట్టి, మహిళలను ఆర్థికంగా నిలబెట్టే రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దడమే లక్ష్యమని సీతక్క తెలిపారు. "మహిళ ఉన్నతిలోనే తెలంగాణ ప్రగతి ఉంది. 'ఇందిరా మహిళా శక్తి' స్టాల్ మా రాష్ట్ర మహిళల ప్రతిభను, శక్తిని, సామర్థ్యాన్ని ప్రపంచానికి చూపిస్తున్న వేదిక. ఇది తెలంగాణ గర్వం మాత్రమే కాదు.. దేశ భవిష్యత్తుకు దారి చూపే శక్తి" అని ఆమె పేర్కొన్నారు.

# రాష్ట్రాన్ని గ్లోబల్ ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

● వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా
● విద్యా రంగంలో తెలంగాణ హవా.. ● బాలికా విద్యకు పెద్దపీట వేస్తామన్న మంత్రి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణను ప్రపంచ విద్యా కేంద్రంగా (గ్లోబల్ ఎడ్యుకేషన్ హబ్ )గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా స్పష్టం చేశారు. 'తెలంగాణ రైజింగ్–2047' విజన్‌లో భాగంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేర్చడంలో వైద్య, విద్యారంగాలే వెన్నముకగా నిలుస్తాయని ఆయన అన్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా 'తెలంగాణ యాజ్ ఏ గ్లోబల్ ఎడ్యుకేషన్ హబ్' అనే అంశంపై జరిగిన చర్చా వేదికలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ప్రసంగించారు.

**బాలికా విద్యకు పెద్దపీట**

బాలికా విద్య ప్రాముఖ్యతపై మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. "పేద, మధ్య తరగతి కుటుంబాల నుంచి వచ్చే అమ్మాయిలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి నర్సింగ్ వంటి వృత్తి విద్యా కోర్సులు ఎంతో దోహదపడతాయి. వారి కలలను సాకారం చేసేందుకే తెలంగాణ ప్రభుత్వం గతేడాది కొత్తగా 16 నర్సింగ్ కళాశాలలను ప్రారంభించింది. కేవలం డిగ్రీలు ఇవ్వడమే కాదు, అంతర్జాతీయ స్థాయిలో వారికి ఉద్యోగాలు కల్పించడమే మా లక్ష్యం. ఇందుకోసం నర్సింగ్ విద్యార్థులకు జర్మన్, జపనీస్, ఇంగ్లిష్ భాషల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. తద్వారా మన ఆడబిడ్డలు విదేశాల్లోనూ రాణించేలా తీర్చిదిద్దుతున్నాం," అని మంత్రి దామోదర రాజనర్సింహ వివరించారు.
నైపుణ్యంతో కూడిన విద్యే అసలైన ఆస్తి అని, సామాన్యుడి ఆశయ సాధనకు విద్యే ప్రధాన ఆయుధమని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుత ప్రపంచంలో కేవలం పుస్తక జ్ఞానం ఉంటే సరిపోదని, నైపుణ్యాభివృద్ధి, ఎంటర్ప్రెన్యూర్ షిప్ మిళితమైన విద్య అవసరమని తెలిపారు. అందరికీ అందుబాటులో నాణ్యమైన విద్యను అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు.

**విద్యా రంగంలో తెలంగాణ హవా**

"రాష్ట్రంలో ప్రస్తుతం 47 విశ్వవిద్యాలయాలు, 1,951 ఉన్నత విద్యా సంస్థలు ఉన్నాయి. దేశంలోనే అత్యధిక కళాశాల సాంద్రత కలిగిన రాష్ట్రాల్లో తెలంగాణ రెండో స్థానంలో ఉంది. గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియోలో తెలంగాణ దేశంలోని టాప్–5లో నిలిచింది." అని మంత్రి వెల్లడించారు.

**కీలక సంస్కరణలు – 'యంగ్ ఇండియా' విజన్స్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంస్కరణలను మంత్రి వివరిస్తూ.. సామాజిక అసమానతలను తొలగించి, అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే పరిశ్రమలకు అవసరమైన మానవ వనరుల కోసం 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ'ని నెలకొల్పామన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఆస్ట్రియాకు చెందిన ఆల్పా (%ూూూాూ%) సంస్థతో కలిసి ద్యుయల్ అప్రెంటిస్‌షిప్ ప్రోగ్రామ్‌ను అమలు చేస్తున్నట్లు వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా గుర్తుచేశారు.




**అంతర్జాతీయ సమాజానికి పిలుపు**

తెలంగాణ ప్రభుత్వం 2047 నాటికి ప్రతి పౌరుడిని నైపుణ్యవంతుడిగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తుందని, ఈ యజ్ఞంలో భాగస్వాములు కావాలని అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలకు, విద్యావేత్తలకు మంత్రి పిలుపునిచ్చారు. తాను చదువుకుని రాజయకీయాల్లోకి వచ్చే సమయంలో కేశవరావు విద్యాశాఖ మంత్రిగా ఉండేవారని, ఇప్పుడు ఆయనతో కలిసి విద్యా రంగానికి సంబంధించిన చర్చలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న నిపుణులు ఇచ్చిన సూచనలను తప్పకుండా పరిగణలోకి తీసుకుంటామని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా తెలిపారు.

## 2047 నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా తెలంగాణ

● డెయిరీ రంగంలో పెట్టుబడులకు ఆహ్వానం
● గ్లోబల్ సమ్మిట్‌లో మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : 2047 నాటికి చేపల ఉత్పత్తి లో ప్రపంచం లోనే నెంబర్ వన్ గా తెలంగాణ వస్తుందని మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్– 2047 లో భాగంగా రైతుల ఆదాయ వనరుల అభివృద్ధి కి తీసుకోవలసిన చర్యల పై జరిగిన సదస్సులో పాల్గొన్నారు రాష్ట్ర క్రీడా, పశు సంవర్ధక,మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గోదావరి,కృష్ణ నదుల మధ్య ఉన్న తెలంగాణలో నీటి వనరులు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. 26 వేల నీటి వనరులు కలిగిన తెలంగాణ రాష్ట్రంలో మత్స్య సంపద ఉత్పత్తి కి చాలా అనుకూలమైన ప్రదేశం అన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని రిజర్వాయర్లు చెరువులల్లో 122 కోట్ల బడ్జెట్ తో ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. చెరువులలో చేప పిల్లలను ఒక నిష్పత్తి ప్రకారం వదులడం జరిగిందని మంత్రి తెలియజేశారు. ఈ సంవత్సరం 8 లక్షల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ మత్స్య సంపద ద్వారా రాష్ట్రానికి అదనపు ఆదాయం చేకూరుతుందన్నారు. తెలంగాణ చేపను ఒక బ్రాండ్ గా ప్రపంచానికి పరిచయం చేస్తామన్నారు. 2047 నాటికి తెలంగాణ రాష్ట్ర మత్స్య సంపదను అగ్ర బాగానానిలబెడతామని తెలిపారు. మత్స్య పరిశ్రమలో ఐదు లక్షల కుటుంబాలు జీవనోపాధి కొనసాగిస్తుందని జీవనోపాధి కొనసాగిస్తున్నాయని మంత్రి తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం లో పాల ఉత్పత్తిలో విజయ డైరీ ని మరింత ఆధునీకరిస్తామన్నారు.

# భవిష్యత్తు కోసం ఎదురుచూడం... నిర్మిస్తాం

● మా ప్రతి అడుగు, ఆలోచన భావితరాల కోసమే... ● "ఫీనిక్స్" పక్షి స్ఫూర్తితోనే "తెలంగాణ రైజింగ్"కు శ్రీకారం
● 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చేలా దార్శనికతతో కూడిన అడుగులు ● "తెలంగాణ రైజింగ్ సమ్మిట్" ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా... దానిని మనం నిర్మించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మేం వేసే ప్రతి అడుగు... చేసే ఆలోచన భావితరాల ఆశయాలు, అవసరాలకు అనుగుణంగా "రేపటి తెలంగాణ" కోసమే అని వివరించారు. "ఫీనిక్స్" పక్షి స్ఫూర్తితో ఇన్నోవేషన్, హ్యూమన్ క్యాపిటల్, సస్టైనబులిటీ, గ్లోబల్ ఇన్వెస్టిమెంట్ డెస్టినేషన్ గా తెలంగాణను మార్చాలనే లక్ష్యంతోనే "తెలంగాణ రైజింగ్"కు శ్రీకారం చుట్టామన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న ఎకనామిక్ రీ అలైన్‌మెంట్స్, టెక్నలాజికల్ డిస్రప్షన్, క్లైమేట్ అన్‌సెర్టెనిటీ లాంటి సవాళ్లను అవకాశాలుగా మార్చుకొని 2047 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చేందుకు దార్శనికతతో కూడిన అడుగులు వేస్తున్నామన్నారు. ఈ ప్రయాణంలో తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో తమ ప్రభుత్వం వేసిన తొలి అడుగు "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025" అని అన్నారు. భౌగోళిక విస్తీర్ణం, జనాభాలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ చిన్నదే అయినా దేశ జీడీపీలో మాత్రం 5 శాతం వాటాను కలిగి ఉందన్నారు. 2024 – 2025 లో రాష్ట్ర జీఎస్డీపీ వృద్ధి రేటు 10.1 శాతం కాగా, జాతీయ సగటు 9.9 శాతంగా నమోదు అయ్యిందన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3.79 లక్షలు, జాతీయ సగటు కంటే 1.8 రెట్లు ఎక్కువ అని వివరించారు. రాష్ట్ర ఇండస్ట్రియల్, మాన్యుఫ్యాక్చరింగ్ ఎకానమీ వృద్ధి రేటు 7.6 శాతం కాగా, జాతీయ సగటు 6.6 శాతం మాత్రమే అన్నారు. రాష్ట్ర సేవల రంగం వృద్ధి రేటు 11.9 శాతంగా కాగా, అదే జాతీయ సగటు 10.7 శాతంగా ఉందన్నారు. రాష్ట్ర ఇండస్ట్రియల్ జీఎస్ వీఏ 12.6 శాతం వృద్ధి రేటుతో రూ.2.46 లక్షల కోట్ల నుంచి రూ.2.77 లక్షల కోట్లకు పెరిగిందన్నారు. మాన్యుఫ్యాక్చరింగ్, కన్ స్ట్రక్షన్, మైనింగ్, క్వారీయింగ్, ఎలెక్ట్రిసిటీ, గ్యాస్, వాటర్, ఇతర యుటిలిటీస్ లాంటి ఇండస్ట్రియల్ సబ్ సెక్టార్లలోనూ తెలంగాణ వృద్ధి రేటు జాతీయ సగటు కంటే ఎక్కువగా నమోదు కావడం తమ ప్రభుత్వ పనితీరుకు నిలువెత్తు నిదర్శనమన్నారు. దేశంలోనే తొలి ఏఐ పవర్డ్ విలేజ్ గా మారిన మంథని నియోజకవర్గంలోని ఒక మారుమూల గ్రామం "రేపటి తెలంగాణ"కు మార్గదర్శిగా నిలిచిందన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్, ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్, ఏఐ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ, అడ్వాన్స్డ్ ఐటీఐలు, ఏఐ ఆధారిత అకడమిక్ కరిక్యులం, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, లైఫ్ సైన్సెస్ హబ్ "వన్ బయో", సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ ఇన్ క్వాంటం టెక్నాలజీ లాంటి విప్లవాత్మక అడుగులు ప్రపంచపటంలో "తెలంగాణ"ను ప్రత్యేకంగా నిలుపుతాయన్నారు.

## 2026 ఏడాదికి సెలవులు ఖరారు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వచ్చే 2026 ఏడాదికి గానూ సాధారణ, ఐచ్ఛిక సెలవుల జాబితాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసింది. 2026 మొత్తంగా 27 సాధారణ సెలవులు, 26 ఐచ్ఛిక సెలవులను ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.
వివరాల్లోకి వెళితే...తెలంగాణ ప్రభుత్వం 2025లో అన్ని రాష్ట్ర ప్రభుత్వ సాధారణ సెలవుల జాబితాను ప్రకటించింది, వాటిలో ఆదివారం వచ్చే సందర్భాలు మరియు పండుగలు కూడా ఉన్నాయి. ఆదివారం వచ్చే సందర్భాలు మరియు పండుగలు కూడా ఉన్న అన్ని ఐచ్ఛిక సెలవులను కూడా ప్రకటించింది.
జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ నోటిఫికేషన్ ప్రకారం, "రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని కార్యాలయాలు 2025 సంవత్సరంలోని అన్ని నెలల్లో అన్ని ఆదివారాలు మరియు రెండవ శనివారాల్లో మూసివేయబడాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశిస్తుంది, ఫిబ్రవరి, 2025 నెలలో రెండవ శనివారం (08.02.2025) తప్ప, ఇది జనవరి 1, 2025న ప్రకటించిన ప్రభుత్వ సెలవుదినానికి బదులుగా పని దినం గా పేర్కొంది.
ఇలా సాధారణ సెలవులతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు 2025లో ఐదు ఐచ్ఛిక సెలవులను ఐచ్ఛిక సెలవుల జాబితా నుండి పొందవచ్చు, వారి అభీష్టానుసారం మరియు పండుగ ,మతంతో సంబంధం లేకుండా వినియోగించుకోవచ్చని తెలిపింది. ఇంకా, నోటిఫికేషన్‌లో ఇలా పేర్కొంది.

THIS IS A PUBLIC ANNOUNCEMENT FOR INFORMATION PURPOSES ONLY. THIS IS NOT A PROSPECTUS ANNOUNCEMENT AND DOES NOT CONSTITUTE AN INVITATION OR OFFER TO ACQUIRE, PURCHASE OR SUBSCRIBE TO SECURITIES. NOT FOR RELEASE, PUBLICATION OR DISTRIBUTION DIRECTLY OR INDIRECTLY OUTSIDE INDIA.
Initial Public Offer of equity shares on the main board of BSE Limited ("**BSE**") and National Stock Exchange of India Limited ("**NSE**", and together with BSE, the "**Stock Exchanges**") in compliance with Chapter II of the Securities and Exchange Board of India (Issue of Capital and Disclosure Requirements) Regulations, 2018, as amended ("**SEBI ICDR REGULATIONS**").

(Please scan this QR code to view the RHP)

nephroplus

# NEPHROCARE HEALTH SERVICES LIMITED

Our Company was incorporated as "Nephrocare Health Services Private Limited", a private limited company under the Companies Act, 1956, at Hyderabad with a certificate of incorporation issued by the Assistant Registrar of Companies, Andhra Pradesh ("**RoC Andhra Pradesh**") on December 18, 2009. Pursuant to resolutions dated April 11, 2025 and June 2, 2025 passed by our Board and Shareholders, respectively, our Company was converted into a public limited company and consequently, the name of our Company was changed to "Nephrocare Health Services Limited" with a fresh certificate of incorporation dated June 18, 2025 issued by the Registrar of Companies, Central Registration Centre. See "***History and Certain Corporate Matters – Changes in the Registered Office***" on page 350 of the red herring prospectus dated December 2, 2025 ("**RHP**" or "**Red Herring Prospectus**") filed with the RoC.

**Registered and Corporate Office**: 5th Floor, D Block, iLabs Centre, Plot 18, Software Units Layout, Survey No. 64, Madhapur, Shaikpet, Hyderabad - 500 081, Telangana, India
**Contact Person**: Kishore Kathri, Company Secretary and Compliance Officer; **Tel**: +91 40 4240 8039; **E-mail**: cs@nephroplus.com; **Website**: www.nephroplus.com; **Corporate Identity Number**: U85100TG2009PLC066359

## SECOND ADDENDUM TO THE RED HERRING PROSPECTUS

## PROMOTERS OF OUR COMPANY: VIKRAM VUPPALA, BESSEMER VENTURE PARTNERS TRUST, EDORAS INVESTMENT HOLDINGS PTE. LTD., HEALTHCARE PARENT LIMITED, INVESTCORP PRIVATE EQUITY FUND II AND INVESTCORP GROWTH OPPORTUNITY FUND

With reference to the red herring prospectus dated December 2, 2025 filed by our Company with the Registrar of Companies, Telangana at Hyderabad ("**RoC**"), SEBI and the Stock Exchanges ("**Red Herring Prospectus**" or "**RHP**") read along with the addendum to the Red Herring Prospectus dated December 6, 2025, investors may note the following:

1. Edoras Investment Holdings Pte. Ltd. has entered into a share purchase agreement with Motilal Oswal India Excellence Fund-Mid To Mega-Series III dated December 4, 2025 pursuant to which Edoras Investment Holdings Pte. Ltd. has agreed to sell to Motilal Oswal India Excellence Fund-Mid To Mega-Series III 652,174 Equity Shares having face value of ₹2 each ("**Sale Shares**") at a price of ₹460 per Equity Share. The Sale Shares were transferred on December 8, 2025 ("**Transfer**"). The Sale Shares represent 0.69% of our Company's pre-Offer paid-up Equity Share capital on a fully diluted basis.
2. Subject to satisfaction of the terms and conditions of the share purchase agreement, the particulars of the Transfer are set out below:

| Date of instrument of transfer | Name of the Transferor | Name of the Transferee | Number of Equity Shares | Percentage of pre-Offer share capital of the Company on a fully-diluted basis (%) | Transfer Price per Equity Share (in ₹) | Total Consideration (in ₹) |
|---|---|---|---|---|---|---|
| December 8, 2025 | Edoras Investment Holdings Pte. Ltd. | Motilal Oswal India Excellence Fund-Mid to Mega-Series III | 652,174 | 0.69 | 460.00 | 300,000,040 |

3. Please note that the Sale Shares do not form part of the Equity Shares proposed to be offered for sale by Edoras Investment Holdings Pte. Ltd. in the Offer for Sale. Further, the Sale Shares shall be subject to lock-in, in accordance with Regulation 17 of the SEBI ICDR Regulations, as applicable, in the hands of the transferee.
4. Set out below is the shareholding of Edoras Investment Holdings Pte. Ltd. post the Transfer:

| Name of the Shareholder | Number of Equity Shares held on a fully diluted basis, prior to the Transfer | Percentage of pre-Offer share capital of the Company on a fully diluted basis, prior to the Transfer (%) | Number of Equity Shares held on a fully diluted basis, after the Transfers | Percentage of pre-Offer share capital of the Company on a fully diluted basis, after the Transfers (%) |
|---|---|---|---|---|
| Edoras Investment Holdings Pte. Ltd.(1) | 31,937,354 | 33.77 | 31,285,180 | 33.08 |

(1)*Also a Promoter Selling Shareholder.*

5. Accordingly, the disclosures in relation to the pre-Offer Shareholding of Edoras Investment Holdings Pte. Ltd. and the top 10 Shareholders (excluding the Promoters and Other Selling Shareholders) shall stand updated and be read in the following manner, across the Red Herring Prospectus:

***Aggregate pre-Offer and post-Offer Shareholding of our Promoters, members of our Promoter Group, each of the Selling Shareholders and top 10 Shareholders on page 20 of the Red Herring Prospectus***

| S. No. | Name of Shareholders | Pre-Offer shareholding as at the date of the advertisement | | Post-Offer shareholding as at Allotment* | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | At the lower end of the price band ₹438 | | At the upper end of the price band ₹460 | |
| | | No. of Equity Shares of face value of ₹2 each held | % of Equity Share capital# | No. of Equity Shares of face value of ₹2 each held | % of Equity Share capital# | No. of Equity Shares of face value of ₹2 each held | % of Equity Share capital# |
| ***Promoters*** | | | | | | | |
| 1. | Vikram Vuppala | 9,824,227 | 10.39 | [●] | [●] | [●] | [●] |
| 2. | BVP Trust | 8,685,150 | 9.18 | [●] | [●] | [●] | [●] |
| 3. | Edoras Investment Holdings Pte. Ltd.(1) | 31,285,180 | 33.08 | [●] | [●] | [●] | [●] |
| 4. | HPL(1) | 7,429,167 | 7.86 | [●] | [●] | [●] | [●] |
| 5. | IPEF II(1) | 6,855,238 | 7.25 | [●] | [●] | [●] | [●] |
| 6. | IGOF(1) | 622,395 | 0.66 | [●] | [●] | [●] | [●] |
| | **Total (A)** | **64,701,357** | **68.41** | **[●]** | **[●]** | **[●]** | **[●]** |
| ***Members of the Promoter Group*** | | | | | | | |
| 1. | Manvi Family Trust | 1,772,265 | 1.87 | [●] | [●] | [●] | [●] |
| 2. | Viraaj Family Trust | 1,857,150 | 1.96 | [●] | [●] | [●] | [●] |
| 3. | Pankaja Gatuku | 22,665 | 0.02 | [●] | [●] | [●] | [●] |
| 4. | Quadria Capital India Fund III | 1,882,080 | 1.99 | [●] | [●] | [●] | [●] |
| | **Total (B)** | **5,534,160** | **5.85** | **[●]** | **[●]** | **[●]** | **[●]** |
| ***Other Selling Shareholders*** | | | | | | | |
| 1. | IIPEOL | 513,810 | 0.54 | [●] | [●] | [●] | [●] |
| 2. | IFC | 6,179,325 | 6.53 | [●] | [●] | [●] | [●] |
| 3. | 360 One Series 9 | 2,866,935 | 3.03 | [●] | [●] | [●] | [●] |
| 4. | 360 One Series 10 | 889,350 | 0.94 | [●] | [●] | [●] | [●] |
| | **Total (C)** | **10,449,420** | **11.04** | **[●]** | **[●]** | **[●]** | **[●]** |
| ***Top 10 Shareholders (excluding the Promoters and Other Selling Shareholders)^*** | | | | | | | |
| 1. | IIIHL | 63,08,976 | 6.67 | [●] | [●] | [●] | [●] |
| 2. | Kamal D Shah | 8,58,750 | 0.91 | [●] | [●] | [●] | [●] |
| 3. | TIMF Holdings | 7,69,644 | 0.81 | [●] | [●] | [●] | [●] |
| 4. | Motilal Oswal India Excellence Fund-Mid to Mega-Series III | 6,52,174 | 0.69 | [●] | [●] | [●] | [●] |
| 5. | Prabhakanth Sinha | 6,29,565 | 0.67 | [●] | [●] | [●] | [●] |
| 6. | Rohit Singh | 4,71,765 | 0.50 | [●] | [●] | [●] | [●] |
| 7. | Axis Max Life Insurance Limited | 4,34,783 | 0.46 | [●] | [●] | [●] | [●] |
| 8. | Malabar India Fund Limited | 4,32,391 | 0.46 | [●] | [●] | [●] | [●] |
| 9. | Sandeep Gudibanda | 4,25,955 | 0.45 | [●] | [●] | [●] | [●] |
| 10. | Sukaran Singh Saluja | 3,76,959 | 0.40 | [●] | [●] | [●] | [●] |
| | **Total (D)** | **11,360,962** | **12.01** | **[●]** | **[●]** | **[●]** | **[●]** |
| | **Total (A+B+C+D)** | **9,20,45,899** | **97.33** | **[●]** | **[●]** | **[●]** | **[●]** |

** Based on the Offer Price of ₹[●] and subject to finalization of the basis of allotment.*

*#Percentage on a fully diluted basis. Includes all employee stock options that have been exercised until date of Prospectus and any transfers of Equity Shares by existing Shareholders after the date of the Price Band advertisement until date of the Prospectus.*

*^Number of Equity Shares held include Equity Shares to be allotted pursuant to the exercise of all outstanding options vested under the NephroPlus Employee Stock Option Scheme.*

(1)*Also a Promoter Selling Shareholder*

6. ***Secondary transactions of Equity Shares and Preference Shares on page 153 of the Red Herring Prospectus***

The disclosure, as on the date of this Addendum, stands modified to add the below details:

| Date of transfer | Number of securities | Nature of securities | Transferor | Transferee | Nature of transaction | Face value per security (₹) | Issue/acquisition/ transfer price per security (₹) | Nature of consideration |
|---|---|---|---|---|---|---|---|---|
| ***Edoras Investment Holdings Pte. Ltd.*** | | | | | | | | |
| December 8, 2025 | (652,174) | Equity Shares | Edoras Investment Holdings Pte. Ltd. | Motilal Oswal India Excellence Fund-Mid to Mega-Series III | Transfer | 2.00 | 460.00 | Cash |

7. ***Shareholding of our Promoters and members of our Promoter Group on page 160 of the Red Herring Prospectus***

The disclosure, as on the date of this Addendum, stands modified as set out below:

| Name of Promoter/ Selling Shareholder | Pre-Offer | | Post-Offer | |
|---|---|---|---|---|
| | Number of Equity Shares of face value of ₹2 each | Percentage of pre-Offer Equity Share capital on a fully diluted basis (%)# | Number of Equity Shares of face value of ₹2 each | Percentage of post-Offer Equity Share capital on a fully diluted basis (%)* |
| ***Promoters*** | | | | |
| Vikram Vuppala | 9,824,227 | 10.39 | [●] | [●] |
| BVP Trust | 8,685,150 | 9.18 | [●] | [●] |
| Edoras Investment Holdings Pte. Ltd. | 31,285,180 | 33.08 | [●] | [●] |
| HPL | 7,429,167 | 7.86 | [●] | [●] |
| IPEF II | 6,855,238 | 7.25 | [●] | [●] |
| IGOF | 622,395 | 0.66 | [●] | [●] |
| **Total (A)** | **64,701,357** | **68.41** | **[●]** | **[●]** |
| ***Promoter Group*** | | | | |
| Manvi Family Trust | 1,772,265 | 1.87 | [●] | [●] |
| Viraaj Family Trust | 1,857,150 | 1.96 | [●] | [●] |
| Pankaja Gatuku | 22,665 | 0.02 | [●] | [●] |
| Quadria Capital India Fund III | 1,882,080 | 1.99 | [●] | [●] |
| **Total (B)** | **5,534,160** | **5.85** | **[●]** | **[●]** |
| **Total (A+B)** | **70,235,517** | **74.27** | **[●]** | **[●]** |

**Subject to finalisation of Basis of Allotment*

*# Includes Equity Shares to be allotted pursuant to exercise of all outstanding options vested under the NephroPlus Employee Stock Option Scheme.*

8. ***History of build-up of Promoters' shareholding in our Company – Equity Share capital history on page 161 of the Red Herring Prospectus***

The disclosure, as on the date of this Addendum, stands modified as set out below:

| Date of allotment/ transfer | Nature of transaction | Number of Equity Shares allotted/ transferred | Face value per Equity Share (₹) | Issue/acquisition / transfer price per Equity Share (₹) | Nature of consi-deration | % of the pre-Offer Equity Share capital# | % of the post-Offer Equity Share capital |
|---|---|---|---|---|---|---|---|
| ***Edoras Investment Holdings Pte. Ltd.*** | | | | | | | |
| December 8, 2025 | Transfer to Motilal Oswal India Excellence Fund-Mid to Mega-Series III | (652,174) | 2.00 | 460.00 | Cash | (0.69) | [●] |

*The total shareholding of each of the Promoters and the aggregate shareholding of all the Promoters appearing in relation to the above disclosure shall also be updated accordingly.*

9. ***Our shareholding pattern on page 178 of the Red Herring Prospectus***

*The disclosure, as on the date of this Addendum, stands modified as set out below:*

| Category (I) | Category of the Shareholder (II) | No. of Shareholders(1) (III) | No. of fully paid-up Equity Shares held (IV) | No. of partly paid-up Equity Shares held (V) | No. of Equity Shares underlying depository receipts (VI) | Total No. Equity Shares held (VII) = (IV)+(V)+ (VI) | Shareholding as a % of total no. of Equity Shares (calculated as per SCRR, 1957) As a % of (A+B+C2) (VIII) | Number of voting rights held in each class of securities (IX) | | | | No. of Equity Shares underlying outstanding convertible securities (including warrants) (X) | Shareholding as a % assuming full conversion of convertible securities (as a % of diluted share capital) (XI)=(VII)+ (X) as a % of (A+B+C2) | Number of locked in Equity Shares (XII) | | Number of Equity Shares pledged or otherwise encumbered (XIII) | | Number of Equity Shares held in dematerialized form (XIV) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | Number of voting rights (X) | | | Total as a % of total voting rights | | | No. (a) | As a % of total Equity Shares held (b) | No. (a) | As a % of total Equity Shares held (b) | |
| | | | | | | | | Class (Equity Shares) | Class (Others) | Total | | | | | | | | |
| (A) | Promoters & Promoter Group | 10 | 70,235,517 | - | - | 70,235,517 | 75.81 | 70,235,517 | - | 70,235,517 | 75.81 | - | - | - | - | - | - | 70,235,517 |
| (B) | Public | 85 | 22,415,282 | - | - | 22,415,282 | 24.19 | 22,415,282 | - | 22,415,282 | 24.19 | - | - | - | - | - | - | 22,337,642 |
| (C) | Non Promoter-Non Public | - | - | - | - | - | 0.00 | - | - | - | - | - | - | - | - | - | - | - |
| (1) | Shares underlying Custodian/ Depository Receipts | - | - | - | - | - | 0.00 | - | - | - | - | - | - | - | - | - | - | - |
| (2) | Shares held by employee trusts | - | - | - | - | - | 0.00 | - | - | - | - | - | - | - | - | - | - | - |
| | **Total (A)+(B)+(C)** | **95** | **92,650,799** | **-** | **-** | **92,650,799** | **100.00** | **92,650,799** | **-** | **92,650,799** | **100.00** | **-** | **-** | **-** | **-** | **-** | **-** | **92,573,159** |

10. **Details of equity shareholding of the major Shareholders of our Company on page 198 of the Red Herring Prospectus**

*The Shareholders holding 1% or more of the equity paid-up capital of our Company as on the date of this Addendum, stands modified as follows:*

| S. No. | Name of the Shareholder | Number of Equity Shares of face value ₹2 | Percentage of Equity Share capital on a fully diluted basis (%)(1) |
|---|---|---|---|
| 1. | Edoras Investment Holdings Pte. Ltd. | 31,285,180 | 33.08 |
| 2. | Vikram Vuppala | 9,824,227 | 10.39 |
| 3. | BVP Trust | 8,685,150 | 9.18 |
| 4. | HPL | 7,429,167 | 7.86 |
| 5. | IPEF II | 6,855,238 | 7.25 |
| 6. | IIIHL | 6,308,976 | 6.67 |
| 7. | IFC | 6,179,325 | 6.53 |
| 8. | 360 One Series 9 | 2,866,935 | 3.03 |
| 9. | Quadria Capital India Fund III | 1,882,080 | 1.99 |
| 10. | Viraaj Family Trust | 1,857,150 | 1.96 |
| 11. | Manvi Family Trust | 1,772,265 | 1.87 |

(1) *Includes Equity Shares to be allotted pursuant to exercise of all outstanding options vested under the NephroPlus Employee Stock Option Scheme.*

11. ***Average cost of acquisition per Equity Share for our Promoters and each of the Selling Shareholders on page 42 of the Red Herring Prospectus***

*The disclosure, as on the date of this Addendum, stands modified as set out below:*

| S. No. | Name of Promoter/ Selling Shareholder | Number of Equity Shares of face value of ₹2 each held as on the date of this Red Herring Prospectus | Average cost of acquisition per Equity Share on a fully diluted basis(1) (in ₹) | % of the pre-Offer paid-up Equity Share capital, on a fully diluted basis (%)(1) |
|---|---|---|---|---|
| ***Promoters*** | | | | |
| 1. | Vikram Vuppala | 9,824,227 | 57.63 | 10.39 |
| 2. | BVP Trust | 8,685,150 | 46.75 | 9.18 |
| 3. | Edoras Investment Holdings Pte. Ltd.(2) | 31,285,180 | 246.60 | 33.08 |
| 4. | HPL(2) | 7,429,167 | 95.19 | 7.86 |
| 5. | IPEF II(2) | 6,855,238 | 91.40 | 7.25 |
| 6. | IGOF(2) | 622,395 | 241.00 | 0.66 |
| ***Other Selling Shareholders*** | | | | |
| 7. | IIPEOL | 513,810 | 220.03 | 0.54 |
| 8. | IFC | 6,179,325 | 54.67 | 6.53 |
| 9. | 360 One Series 9 | 2,866,935 | 220.03 | 3.03 |
| 10. | 360 One Series 10 | 889,350 | 220.03 | 0.94 |

*As certified by Agarwal and Ladda, Chartered Accountants, by way of their certificate dated December 8, 2025.*

(1) *Includes Equity Shares to be allotted pursuant to exercise of all outstanding options vested under the NephroPlus Employee Stock Option Scheme.*

(2) *Also a Promoter Selling Shareholder.*

12. ***Weighted average cost of acquisition of all specified securities transacted in the one year, eighteen months and three years preceding on page 42 of the Red Herring Prospectus***

The disclosure, as on the date of this Addendum, stands modified as set out below:

***A. Equity Shares***

| Period | Weighted average cost of Acquisition of Equity Shares^ (in ₹) | Cap Price is 'X' times the weighted average cost of acquisition of Equity Share* | Range of acquisition price: lowest price - highest price (in ₹) |
|---|---|---|---|
| Last one year | 261.53 | 1.76 | 5.96-460.00 |
| Last eighteen months | 260.78 | 1.76 | 5.96-460.00 |
| Last three years | 223.99 | 2.05 | 5.96-460.00 |

**To be updated upon finalization of the Price Band.*

*^As certified by Agarwal and Ladda, Chartered Accountants, by way of their certificate dated December 8, 2025.*

***B. Preference Shares***

| Period | Weighted average cost of Acquisition of Equity Shares^ (in ₹) | Cap Price is 'X' times the weighted average cost of acquisition of Equity Share* | Range of acquisition price: lowest price - highest price (in ₹) |
|---|---|---|---|
| Last one year | 245.56 | 1.87 | 234.80-280.42 |
| Last eighteen months | 245.56 | 1.87 | 234.80-280.42 |
| Last three years | 246.25 | 1.87 | 234.80-280.42 |

**To be updated upon finalization of the Price Band.*

*^As certified by Agarwal and Ladda, Chartered Accountants, by way of their certificate dated December 8, 2025.*

13. The Red Herring Prospectus stands amended and updated to the extent stated hereinabove and the Red Herring Prospectus as well as all the Offer related material shall be read in conjunction with this Addendum and accordingly, their references in the Red Herring Prospectus shall stand updated pursuant to this Addendum. Please note that this Addendum does not reflect all the changes that have occurred between the date of filing of the Red Herring Prospectus and the date hereof, and accordingly does not include all the changes and/or updates that will be included in the Prospectus. The information in this Addendum supersedes the information provided in the Red Herring Prospectus to the extent inconsistent with the information in the Red Herring Prospectus. Please note that the Red Herring Prospectus shall be suitably updated, including to the extent included in this Addendum, in all relevant sections, as may be applicable, in the Prospectus, as and when it is filed with the RoC, and subsequently with the SEBI and the Stock Exchanges.
14. Investors should read this Addendum along with the Red Herring Prospectus, filed with the RoC, SEBI and the Stock Exchanges before making an investment decision with respect to the Offer.
15. No Pre-IPO Placement has been undertaken by the Company after the DRHP.
16. All capitalised terms used in this Addendum shall, unless the context otherwise requires, have the meaning ascribed to them in the Red Herring Prospectus.

**For and on behalf of Nephrocare Health Services Limited**
Sd/-
**Kishore Kathri**
*Company Secretary and Compliance Officer*

Place: Hyderabad
Date: December 8, 2025

**NEPHROCARE HEALTH SERVICES LIMITED** is proposing, subject to applicable statutory and regulatory requirements, receipt of requisite approvals, market conditions and other considerations, to make an initial public offering of its Equity Shares and has filed the RHP with RoC and the Stock Exchanges on December 2, 2025. The RHP shall be available on the website of SEBI at www.sebi.gov.in, and is available on the websites of the Stock Exchanges i.e. BSE and NSE at www.bseindia.com and www.nseindia.com, respectively, on the website of the Company at www.nephroplus.com and the websites of the BRLMs, i.e., ICICI Securities Limited, Ambit Private Limited, IIFL Capital Services Limited *(formerly known as IIFL Securities Limited)* and Nomura Financial Advisory and Securities (India) Private Limited at www.icicisecurities.com, www.ambit.co, www.iiflcap.com and www.nomuraholdings.com/company/group/asia/india/index.html, respectively. Any potential investors should note that investment in equity shares involves a high degree of risk and for details relating to such risk, see "*Risk Factors*" beginning on page 49 of the RHP. Potential investors should not rely on the DRHP filed with SEBI and the Stock Exchanges, and should instead rely on their own examination of our Company and the Offer, including the risks involved, for making any investment decision.

The Equity Shares offered in the Offer have not been and will not be registered under the U.S. Securities Act of 1933, as amended (the "**U.S. Securities Act**") or any state securities laws in the United States, and unless so registered, may not be offered or sold within the United States, except pursuant to an exemption from, or in a transaction not subject to, the registration requirements of the U.S. Securities Act and in accordance with any applicable U.S. state securities laws. Accordingly, the Equity Shares are being offered and sold only outside the United States in 'offshore transactions' in compliance with Regulation S under the U.S. Securities Act and the applicable laws of the jurisdictions where such offers and sales are made. The Equity Shares have not been and will not be registered, listed or otherwise qualified in any other jurisdiction outside India and may not be offered or sold, and Bids may not be made by persons in any such jurisdiction, except in compliance with the applicable laws of such jurisdiction.

Adfactors 681/25




## అత్యున్నత అందలాలవైపు అతివ అడుగుజాడలెన్నడు?

భారతదేశం ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా నిలుస్తోంది. ఐ.ఎం.ఎఫ్ అంచనాల ప్రకారం, ఈ సంవత్సరం 6.8% వృద్ధిని నమోదు చేసి, 2030 నాటికి దేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా నిలవనుంది. అయితే, ఈ బలమైన ఆర్థిక ప్రగతికి విరుద్ధంగా, దేశంలో ఒక పెద్ద ఆర్థిక చిక్కుముడి నెలకొంది: దేశం సంపన్నమవుతున్నా, మహిళలు మరింత విద్యావంతులవుతున్నా, వారి ఉపాధి భాగస్వామ్య రేటు మాత్రం ఆందోళనకరంగా తగ్గుతోంది. గత రెండు దశాబ్దాల గణాంకాలు ఈ పరిస్థితిని స్పష్టం చేస్తున్నాయి: భారత మహిళల ఉపాధి భాగస్వామ్యం 2005లో 32% నుండి 2021 నాటికి 19%కి పడిపోయింది (ప్రపంచ బ్యాంకు గణాంకాలు). ఈ అత్యల్ప రేటు పాకిస్తాన్ కంటే తక్కువగా, 2021లో తాలిబాన్ స్వాధీనం కంటే ముందు అఫ్ఘనిస్తాన్ రేటుకు దాదాపు సమానంగా ఉండటం గమనార్హం.'గ్రేట్ ప్లేస్ టు వర్క్' వంటి తాజా నివేదికల ప్రకారం, వ్యవస్థీకృత రంగంలో మహిళల ప్రాతినిధ్యం 26% వద్ద స్తబ్దుగా కొనసాగుతున్నప్పటికీ, ఈ వైరుధ్యానికి ప్రధానంగా ఐదు అంశాల దోహదపడుతున్నాయి. మొదటిది, కుటుంబ సంపద పెరగడం వల్ల మహిళలు పని చేయాల్సిన అవసరం తగ్గడం.కుటుంబం ఆర్థికంగా స్థిరపడగానే, మహిళల పనిని అత్యవసర చర్యగా చూసే సంప్రదాయ ధోరణి కారణంగా వారు ఉద్యోగం చేయాల్సిన అవసరం లేదని భావిస్తున్నారు. . రెండవది, ఉన్నత విద్య అభ్యసించడం వల్ల పనిలో చేరే వయస్సు పెరగడం, ఆ విద్యకు తగిన నాణ్యమైన, సురక్షితమైన ఉద్యోగాలు లభించకపోవడం పెద్ద సమస్య. మూడవది ,సంప్రదాయ సామాజిక నియమాలు బలంగా ఉండటం. భారతదేశంలో, కుటుంబ బాధ్యతలు, ఇంటి పనులకు ప్రాధాన్యత ఇచ్చే సంప్రదాయ భావాలు బలంగా ఉండి, మహిళలను వృత్తిని విడిచిపెట్టి ఇంటికే పరిమితం చేయాలని ప్రోత్సహిస్తాయి. ఈ ధోరణి ధనిక, పేద, పట్టణ, గ్రామీణ ప్రాంతాలు అనే తేడా లేకుండా అన్ని వర్గాల మహిళల్లో కనిపిస్తుండగా, ఈ అంశాలు భారతదేశ ఆర్థిక వృద్ధికి అడ్డంకులుగా మారుతున్నాయి.నాల్గవ అంశం వలస సమస్యలు, భద్రతాపరమైన ఆందోళనలు. పురుషులు మాత్రమే వలస వెళ్లినప్పుడు, మహిళలు తమ గ్రామాలలో పిల్లల బాధ్యతను చూస్తూ పని చేయడానికి స్వేచ్ఛ లేకుండా పోతుంది. మహిళలు పట్టణాలకు వెళ్లినా, ప్రజా రవాణాలో భద్రత లేకపోవడం, సుదీర్ఘ ప్రయాణ సమయాల కారణంగా కుటుంబాలు వారి ఉద్యోగాలను రిస్క్‌గా భావించి మాన్పించడం జరుగుతోంది. ఐదవది, మహిళా శ్రమను గణాంకాలు సరిగా లెక్కించలేకపోవడం. మహిళలు ఇంట్లో చేసే చెల్లించని పనులు – వంటచెరకు సేకరించడం, కుటుంబ పొలంలో పనిచేయడం వంటివి – ఆర్థిక కార్యకలాపాలుగా అధికారికంగా నమోదు కాకపోవడం వల్ల, వాస్తవ ఉపాధి రేటు తక్కువగా కనిపిస్తుంది. భారతదేశంలో 2000వ సంవత్సరం నుండి ప్రారంభించి, ప్రతి దశాబ్దంలో మహిళల విద్యా స్థాయి గణనీయంగా పెరిగింది. ప్రభుత్వ విధానాలు, సామాజిక అవగాహన పెరుగుదల కారణంగా బాలికలు పాఠశాలలు, కళాశాలల్లో చేరడం, ఉన్నత విద్యను అభ్యసించడం రికార్డు స్థాయిలో పెరిగింది. నేడు, భారతీయ మహిళలు మునుపటి తరాల కంటే ఎక్కువ అక్షరాస్యులు, విద్యావంతులు. అయితే, విద్యాపరమైన ఈ ఘనత ఆర్థిక వృద్ధిగా మారడంలో విఫలమైంది. పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే గణాంకాల ప్రకారం, ఉన్నత విద్యను పూర్తి చేసిన మహిళల్లో నిరుద్యోగిత రేటు పురుషుల కంటే అధికంగా ఉంది. అంటే, ఒకవైపు మహిళలు పెద్ద సంఖ్యలో డిగ్రీలు, పీజీలు పొందుతున్నా, మరోవైపు వారందరికీ వారి విద్యకు, నైపుణ్యాలకు తగిన నాణ్యమైన ఉద్యోగాలు లభించడం లేదు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థ ముందున్న అతిపెద్ద సవాలుగా మారింది.ఉన్నత విద్య అభ్యసించిన మహిళలు ఉపాధి పొందలేకపోవడానికి ప్రధానంగా రెండు అంశాలు కారణమవుతున్నాయి. మొదటిది, డిమాండ్‌కు సరిపడా ఉద్యోగాలు లేకపోవడం. భారతదేశ ఆర్థిక వృద్ధి రేటు వేగంగా ఉన్నప్పటికీ, అది వేతనాలు ఎక్కువ ఇచ్చే, నైపుణ్యం అవసరమైన ఉద్యోగాలను ఆశించిన స్థాయిలో సృష్టించడం లేదు. విద్యావంతులైన మహిళలు తక్కువ వేతనాల, శారీరక శ్రమతో కూడిన ఉద్యోగాలు చేయడానికి ఇష్టపడరు. రెండవది, సంప్రదాయ సామాజిక అడ్డంకులు . ఉన్నత విద్య ఉన్నప్పటికీ, వివాహం తర్వాత కుటుంబ బాధ్యతలు, పిల్లల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలనే సంప్రదాయ సామాజిక ఒత్తిడి కారణంగా చాలా మంది మహిళలు ఉద్యోగాలను విడిచిపెడుతున్నారు. తల్లిదండ్రులు లేదా అత్తమామల సహకారం లేకపోవడం, ఇంటి పనులకు చెల్లించని శ్రమను కేటాయించాల్సి రావడం వల్ల, వారు వృత్తి జీవితాన్ని కొనసాగించలేకపోతున్నారు.ఈ కారణాల వల్ల విద్యకు, ఉపాధికి మధ్య వ్యత్యాసం ఏర్పడుతోంది.ఈ సమస్యను అధిగమించడానికి మరియు విద్యావంతులైన మహిళా శక్తిని సమర్థవంతంగా వినియోగించుకోవడానికి రెండు రకాల చర్యలు తక్షణమే తీసుకోవాలి. మొదటిది, సరైన నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ సృష్టి .మహిళలు చదువుతున్న కోర్సులు, పరిశ్రమల డిమాండ్‌కు అనుగుణంగా ఉండేలా విద్యా వ్యవస్థను మార్చాలి. ముఖ్యంగా, భవిష్యత్తులో ఉద్యోగాలు కల్పించే టెక్నాలజీ, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాలలో సాంకేతిక నైపుణ్య శిక్షణను విస్తృతం చేయాలి. మరోవైపు, ప్రభుత్వం పెట్టుబడులు, ఉత్పాదకత ఆధారిత విధానాలను ప్రోత్సహించడం ద్వారా భారీగా నాణ్యమైన ఉద్యోగాలను సృష్టించాలి. రెండవది, సామాజిక, మౌలిక సదుపాయాల సంస్కరణలు.మహిళలు సురక్షితంగా ప్రయాణించేలా ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచాలి. పని ప్రదేశాలలో చైల్డ్ కేర్ సెంటర్లు తప్పనిసరి చేయాలి. అలాగే, వృత్తి జీవితం నుండి విరామం తీసుకున్న మహిళలు తిరిగి ఉద్యోగంలో చేరడానికి వీలుగా రీ–స్కిల్లింగ్ ప్రోగ్రామ్స్ మరియు సౌకర్యవంతమైన పనివేళలు వంటి కార్పొరేట్ విధానాలను ప్రోత్సహించాలి.

మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించడం అనేది కేవలం వ్యక్తిగత స్వేచ్ఛకు వరాత్రమే కాక, దేశ సమగ్రాభివృద్ధికి ఒక ముఖ్యమైన చోదక శక్తి. సొంత ఆదాయం మహిళలకు కుటుంబంలో నిర్ణయాధికారాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. పిల్లల విద్య, ఆరోగ్యం వంటి ముఖ్యమైన అంశాలలో వారి అభిప్రాయానికి విలువ పెరుగుతుంది . అంతేకాక, అనుకోని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనప్పుడు, తమను, తమ పిల్లలను పోషించుకోగలిగే ఆర్థిక భద్రత వారికి లభిస్తుంది. మహిళలు సంపాదించడం ద్వారా కుటుంబ ఆదాయం పెరిగి, పేదరికం తగ్గుతుంది, దేశ 'స్థూల జాతీయోత్పత్తి' (జిడిపి)లో వారి భాగస్వామ్యం గణనీయంగా పెరిగి, దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది.

ఈ సవాళ్లను అధిగమించడానికి మహిళలు నిరంతర అభ్యాసంపై దృష్టి పెట్టాలి. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న డిజిటల్ అక్షరాస్యత, కంప్యూటర్ నైపుణ్యాలు వంటి కొత్త నైపుణ్యాలను నేర్చుకోవాలి. ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా, 'స్వయం ఉపాధి'ని లక్ష్యంగా పెట్టుకుని, చిన్న తరహా వ్యాపారాలు ప్రారంభించడానికి ముద్ర యోజన వంటి ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలి. అంతకంటే ముఖ్యంగా, మహిళలు ఆర్థిక నిర్వహణ గురించి తెలుసుకోవాలి–బడ్జెట్ వేసుకోవడం, తెలివిగా పొదుపు చేసి, మ్యూచువల్ ఫండ్స్ వంటి సాధనాలలో పెట్టుబడులు పెట్టడం నేర్చుకోవాలి. భద్రత, లింగ సమానత్వంపై కుటుంబ సభ్యులు, సమాజంలో అవగాహన పెంచడం కూడా సమాంతరంగా జరగాలి.భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక కార్యనిర్వహణ వయస్సు గల జనాభాను కలిగి ఉన్నందున, ఈ 'డెమోగ్రాఫిక్ డివిడెండ్' ద్వారా దేశం వృద్ధిని పొందాలంటే, మహిళా ఉద్యోగులను విస్మరించకూడదు. ఈ కీలకమైన మానవ వనరును పూర్తిగా వినియోగించుకోవాలంటే, కేవలం ఉద్యోగాలు సృష్టించడం సరిపోదు. మహిళలకు భద్రత, సరైన మౌలిక సదుపాయాలు, గౌరవప్రదమైన ఉపాధి లభించే పరిస్థితులను కల్పించడం, వారికి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని అందించడం దేశ ప్రభుత్వం ముందున్న అతిపెద్ద ఆర్థిక, సామాజిక సవాలు. ఈ లక్ష్యాన్ని సాధించినప్పుడే, దేశం తన పూర్తి సామర్థ్యాన్ని చేరుకోగలుగుతుంది.ఆర్థిక స్వావలంబన సాధించడానికి మహిళలు కూడా తమంతట తాముగా కృషి చేయాలి. కేవలం ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా, వ్యాపారవేత్తలుగా ఎదగడానికి ప్రయత్నించాలి. ప్రభుత్వం అందించే ముద్ర, స్టాండప్ ఇండియా వంటి రుణ పథకాలను ఉపయోగించుకుని, స్వయం ఉపాధిని ప్రారంభించాలి. డిజిటల్ మార్కెటింగ్, ఫ్రీలాన్సింగ్ వంటి ఇంటి నుండి పనిచేసే అవకాశాలను అందిపుచ్చుకోవాలి. మహిళలు సంపాదించిన డబ్బును తెలివిగా పెట్టుబడులు పెట్టి, ఆర్థిక అక్షరాస్యతను పెంచుకోవాలి. ఈ దిశగా ప్రభుత్వ, సామాజిక, వ్యక్తిగత స్థాయిలో సమన్వయ ప్రయత్నాలు అవసరం.

# ఆర్థిక మహాశక్తిగా భారత్ అవతరించాలి!

■ ప్రపంచ వినియోగ మార్కెట్‌కు అమెరికా ఓ బెంచ్ మార్క్ ■ నేడు భారత్ భాగస్వామ్యం భారీగా పెరిగటంతో అగ్రరాజ్యం అక్కసు ■ మన దేశంలో సైతం పెరిగిన సామాన్యుల కొనుగోలు శక్తి ■ ప్రపంచ నగరాలకు ధీటుగా ఎదుగుతున్న తీరు ■ టైర్ 3 రగకాలు సైతం ఆశ్చర్యం కలిగించే లా పోటీ



**తేజస్వి**
**హైదరాబాద్**

భార నగరాలు సైతం వ్యాపతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం ఒక ఆశాజనకమైన మలుపులో ఉంది. ఒకప్పుడు అమెరికా బ్లాక్ ఫ్రైడే అమ్మకాలు ప్రపంచ వినియోగ మార్కెట్‌కు బెంచ్‌మార్క్‌గా ఉండేవి. అయితే, భారత్ ఇక్కడి పండుగల సీజన్‌లో, ముఖ్యంగా డైరెక్ట్–టు–కన్స్యూమర్ (డి టు సి ) బ్రాండ్‌ల అమ్మకాలు విపరీతంగా పెరగడం ద్వారా, దేశీయ వినియోగ సామర్థ్య ప్రపంచ ప్రమాణాలను అధిగమించింది. ఈ–కామర్స్‌లో భారతదేశపు చిన్న పట్టణాలు లేదా భారత్ యొక్క భాగస్వామ్యం భారీగా పెరిగింది. ఒక నివేదిక ప్రకారం, భారతీయ డిటుసి బ్రాండ్‌ల బ్లాక్ ఫ్రైడే మరియు సైబర్ మండే అమ్మకాలు సంవత్సరానికి 58 శాతం పెరిగాయి, ఇది ప్రపంచ మార్కెట్ల కంటే రెండు రెట్లు ఎక్కువ. ఈ పెరుగుదలకు ప్రధానంగా టైర్ 3 నగరాలైన రంగారెడ్డి (హైదరాబాద్ దగ్గర), గౌతమ్ బుద్ధ నగర్ (నోయిడా దగ్గర) వంటి ప్రాంతాల కొనుగోలు శక్తి దోహదపడింది.ఈ అపూర్వమైన అమ్మకాల పెరుగుదల కేవలం సంఖ్యలకే పరిమితం కాలేదు. ఇది భారతీయ వినియోగదారుల యొక్క పెరుగుతున్న ఆర్థిక విశ్వాసాన్ని కూడా సూచిస్తోంది. సంప్రదాయంగా వస్తువులు అందిన తర్వాత డబ్బు చెల్లించే విధానం నుండి ఆన్‌లైన్ చెల్లింపు పద్ధతులకు మారడం జరిగింది. ఈ మెగా–సేల్ ఈవెంట్‌ల సమయంలో, ఆన్‌లైన్ చెల్లింపులు సీఓడీని అధిగమించాయి, ఇది దేశవ్యాప్తంగా డిజిటల్ లావాదేవీలపై ప్రజల నమ్మకం పెరిగిందని స్పష్టం చేస్తోంది. దనంగా, బ్రాండ్‌లు వాట్సాప్ కామర్స్ ద్వారా కస్టమర్‌లతో రియల్ టైమ్‌లో నిమగ్నం కావడం ద్వారా అమ్మకాలు పెరిగాయి. ఈ పరిణామాలు, మెట్రో నగరాలకే పరిమితమైన ఆన్‌లైన్ షాపింగ్ ట్రెండ్, ఇప్పుడు దేశవ్యాప్త రిటైల్ దృగ్విషయంగా విస్తరించిందని, ఈ–కామర్స్ రంగం పరిపక్వత చెందిందని నిరూపిస్తున్నాయి.

**ప్రపంచ సవాళ్లకు భారతదేశ ఆర్థిక వ్యూహం:**

**ఎగుమతుల వృద్ధి:** ప్రస్తుతం ప్రపంచంలో నెలకొన్న యుద్ధాలు, వాణిజ్య పన్నులు మరియు ఇతర సవాళ్ల నేపథ్యంలో, దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడానికి అత్యంత కీలకం ఎగుమతులను పెంచడం. నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేసి ప్రపంచ మార్కెట్లకు ఎగుమతి చేయడం ద్వారా మాత్రమే దేశీయ ఉత్పత్తిదారులకు ప్రోత్సాహం లభిస్తుంది, ఇది పెద్ద సంఖ్యలో ఉద్యోగాల సృష్టికి దారితీసి నిరుద్యోగాన్ని ఎదుర్కోవడంలో సహాయపడుతుంది. అంతేకాక, ఎగుమతుల వృద్ధి దేశం యొక్క వాణిజ్య లోటును సమర్థవంతంగా తగ్గిస్తుంది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి, ప్రభుత్వం ఉత్పత్తి–ఆధారిత ప్రోత్సాహకాల వంటి పథకాలతో పాటు, ఎగుమతి విధానాలను మరింత సరళతరం చేయడంపై అత్యవసరంగా దృష్టి సారించాలి. ప్రపంచ వాణిజ్య విధానాలు, సుంకాలు మారుతున్నప్పుడు, భారతీయ ఎగుమతిదారులు త్వరగా ఆ మార్పులకు అనుగుణంగా తమ ఉత్పత్తులను, ధరలను సర్దుబాటు చేసుకోగలగాలి. ముఖ్యంగా, వాతావరణ మార్పుల కారణంగా ఏర్పడుతున్న హరిత సుంకాలు వంటి కొత్త నిబంధనలను దృష్టిలో ఉంచుకుని, భారతీయ ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి.

**విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు,ఆర్ బి ఐ సరళీకరణ:**

ఎగుమతులతో పాటు, దేశంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను గణనీయంగా పెంచాల్సిన అవసరం ఉంది. ఎఫ్‌డిఐ అనేది దీర్ఘకాలిక వృద్ధికి, సాంకేతిక పరిజ్ఞాన బదిలీకి, మరియు స్థిరమైన ఉద్యోగాల సృష్టికి ఒక బలమైన ఆధారం. ఎఫ్‌డిఐలను ఆకర్షించడమే కాకుండా, వాటిని స్వీకరించే ప్రక్రియలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు ఇతర నియంత్రణ సంస్థల ద్వారా మరింత సరళతరం చేయాలి.నియమ నిబంధనలు, అనుమతులను వేగవంతం చేస్తేనే అంతర్జాతీయ పెట్టుబడిదారులు భారత్‌ను సురక్షితమైన, లాభదాయకమైన గమ్యస్థానంగా పరిగణించి, తమ పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తారు. ఎఫ్‌డిఐ ప్రవాహాన్ని సులభతరం చేయడం ద్వారా, దేశంలోని మౌలిక సదుపాయాలు, తయారీ రంగం, సాంకేతికత వంటి కీలక రంగాలలో మూలధనం అందుబాటులోకి వస్తుంది. ఈ మూలధనంతోనే ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెంది, ద్రవ్యోల్బణం వంటి సమస్యలను దీర్ఘకాలికంగా నియంత్రించడానికి బలం చేకూరుతుంది.

**డాలర్ల అందుబాటు: అంతర్జాతీయ వాణిజ్యానికి కీలకం**

అంతర్జాతీయ వాణిజ్యానికి, పెట్టుబడులకు కీలకం అయిన డాలర్ల అందుబాటును వ్యాపార సంస్థలకు సులభతరం చేయడం తక్షణావసరం. రూపాయి స్థిరత్వాన్ని కాపాడుతూనే, వ్యాపారాలు సులభంగా విదేశీ కరెన్సీని పొందే వాతావరణాన్ని కల్పించడం ద్వారా, ప్రపంచ సరఫరా గొలుసులలో భారత్ మరింత క్రియాశీలక పాత్ర పోషించగలుగుతుంది.

డాలర్ల లభ్యతలో అడ్డంకులు లేకపోవడం ఎగుమతిదారులకు, దిగుమతిదారులకు లావాదేవీల ఖర్చులను తగ్గిస్తుంది. ఆర్ బి ఐ విధానాలు ఈ దిశగా ఉండాలి. అంతేకాక, డాలర్ల అందుబాటును సులభతరం చేయడం వల్ల దేశీయ బ్యాంకులు, సంస్థలు అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నుండి సులభంగా రుణాలు సేకరించడానికి వీలు కలుగుతుంది, తద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ

**జిడిపి వృద్ధి:** భారతదేశం ఇప్పటికే ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉన్నప్పటికీ, నిజమైన ఆర్థిక శక్తిగా ఎదగాలంటే, రెండు అంకెల జిడిపి వృద్ధిని స్థిరంగా సాధించాల్సిన అవసరం ఉంది. కేవలం 6–7% వృద్ధి రేటు మాత్రమే దేశంలోని భారీ జనాభా అవసరాలు, నిరుద్యోగ సమస్య మరియు పేదరికాన్ని పూర్తిగా పరిష్కరించలేదు . ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి, దేశీయ వినియోగం మరియు ప్రభుత్వ పెట్టుబడులతో పాటు, మరింత పటిష్టమైన నిర్మాణాత్మక సంస్కరణలు అవసరం. ఈ సంస్కరణలు ఆర్థిక వ్యవస్థలోని ప్రధాన ఉత్పాదక శక్తులను విముక్తం చేయాలి. మొదటి ముఖ్యమైన చర్య ఉత్పాదక రంగం సామర్థ్యాన్ని విపరీతంగా పెంచడం . తయారీ రంగం దేశ జిడిపి లో దాని ప్రస్తుత వాటాను గణనీయంగా పెంచాలి, తద్వారా భారీ స్థాయిలో ఉద్యోగ సృష్టి జరుగుతుంది. పిఎల్ ఐ (ఉత్పత్తి–ఆధారిత ప్రోత్సాహకాలు) వంటి పథకాలను విస్తృతం చేయడంతో పాటు, ప్రపంచంలోని అతిపెద్ద సరఫరా గొలుసుల నుండి భారత్ వాటాను దక్కించుకోవాలి. దీనికి అనుగుణంగా, తయారీదారులకు అవసరమైన భూమి, కార్మిక చట్టాలు మరియు పర్యావరణ అనుమతులను మరింత సరళతరం చేయాలి. ప్రపంచ స్థాయి నాణ్యతతో ఉత్పత్తులను తయారు చేయడం ద్వారా, అంతర్జాతీయ మార్కెట్లలో భారతీయ ఉత్పత్తులు పోటీపడేలా చేయాలి.

రెండవ కీలకమైన రంగం మౌలిక సదుపాయాలు. రోడ్లు, రైల్వేలు, ఓడరేవులు మరియు ఇంధన రంగాలలో భారీగా మరియు వేగంగా పెట్టుబడులు పెట్టాలి. ప్రపంచ బ్యాంక్ వంటి సంస్థల నివేదికల ప్రకారం, మెరుగైన మౌలిక సదుపాయాలు వస్తువుల రవాణా ఖర్చులను తగ్గించడమే కాకుండా, కొత్త పెట్టుబడులను ఆకర్షిస్తాయి మరియు తయారీదారుల సమయాన్ని ఆదా చేస్తాయి. ఈ పెట్టుబడులు ముఖ్యంగా పట్టణీకరణ వేగంగా జరుగుతున్న టైర్ 2, టైర్ 3 నగరాల్లో ఉండాలి. వీటితో పాటు, శక్తి రంగంలో పునరుత్పాదక ఇంధన వనరులలో భారీ పెట్టుబడులు పెట్టడం ద్వారా వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కొంటూనే, పారిశ్రామిక రంగానికి నిరంతర విద్యుత్ సరఫరాను అందించాలి. ద్రవ్య లభ్యత పెరిగి, దేశ ఆర్థిక వృద్ధి మరింత వేగం పుంజుకుంటుంది. మూడవది, మానవ వనరుల అభివృద్ధి మరియు సాంకేతికత వినియోగం. దేశంలో ఉన్న యువ జనాభా శక్తిని పూర్తిగా వినియోగించుకోవాలంటే, విద్య, నైపుణ్యం రంగాలలో తక్షణ సంస్కరణలు అవసరం. పాఠశాల విద్య నుండే డిజిటల్ అక్షరాస్యత మరియు సాంకేతిక నైపుణ్యాలను పెంచాలి. యువతకు మార్కెట్ అవసరాలకు సరిపోయేలా రీ–స్కిల్లింగ్, అప్–స్కిల్లింగ్ కార్యక్రమాలను విస్తృతం చేయాలి. మరోవైపు, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు ఆటోమేషన్, కృత్రిమ మేధస్సు వంటి సాంకేతికతలను వినియోగించుకోవడానికి ప్రభుత్వం ప్రోత్సహించాలి. మెరుగైన సాంకేతికత వినియోగం ద్వారా ఉత్పాదకత పెరుగుతుంది, ఇది రెండు అంకెల వృద్ధికి కీలకమైన ఆధారం.

చివరిగా, ఆర్థిక రంగ సంస్కరణలు మరియు నియంత్రణల సరళీకరణ ముఖ్యం. బ్యాంకింగ్ వ్యవస్థలో మూలధన లభ్యతను పెంచాలి మరియు రుణాలు అందించే ప్రక్రియలను మరింత వేగవంతం చేయాలి. ముఖ్యంగా, చిన్న వ్యాపారాలకు, స్టార్టప్‌లకు సులభంగా రుణాలు అందించడానికి వీలుగా విధానాలు ఉండాలి. ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులను ఆకర్షించడానికి, నియంత్రణ సంస్థల పర్యవేక్షణను పటిష్టం చేస్తూనే, వ్యాపారాలు ప్రారంభించడం, నిర్వహించడం మరియు మూసివేయడం వంటి ప్రక్రియలను సులభతరం చేయాలి. ఈ సమగ్ర, వేగవంతమైన చర్యల కలయిక ద్వారా మాత్రమే భారతదేశం తన ఆర్థిక వృద్ధి రేటును 10% కంటే ఎక్కువకు తీసుకెళ్లగలుగుతుంది, తద్వారా ప్రపంచంలోనే అగ్రగామి ఆర్థిక శక్తిగా స్థిరపడుతుంది.

భారతదేశం తన ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడానికి, ప్రపంచ సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవడానికి, మరియు రెండు అంకెల జిడిపి వృద్ధి లక్ష్యాన్ని స్థిరంగా చేరుకోవడానికి సమగ్రమైన, బహుళ రంగాల వ్యూహాన్ని అనుసరించడం అత్యవసరం. కేవలం అంతర్గత వినియోగంపై ఆధారపడకుండా, ఎగుమతులను భారీగా పెంచడం, ఆర్ బి ఐ ద్వారా ఎఫ్ డి ఐ ప్రక్రియలను సరళీకృతం చేయడం, మరియు డాలర్ల లభ్యతను సులభతరం చేయడం వంటి ఆర్థిక చర్యలను వేగవంతం చేయాలి. అంతేకాక, బిట్‌కాయిన్ వంటి క్రిప్టో మార్కెట్ల అస్థిరత నుండి గుణపాఠాలు నేర్చుకుని, స్టేబుల్‌కాయిన్‌ల వినియోగాన్ని నియంత్రించే పటిష్టమైన క్రిప్టో సంస్కరణలు చేపట్టడం ద్వారా సరిహద్దు చెల్లింపులలో సామర్థ్యాన్ని పెంచాలి. ఈ విధానాలన్నీ కలిపి, ఉత్పాదక రంగం మరియు మౌలిక సదుపాయాలలో భారీ పెట్టుబడులకు దారి తీసి, నిరుద్యోగం మరియు ద్రవ్యోల్బణం వంటి సమస్యలను సమర్థవంతంగా నియంత్రిస్తాయి, తద్వారా భారతదేశం ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన ఆర్థిక కేంద్రంగా ఎదగడానికి మార్గం సుగమం అవుతుంది.

# పాత గాయాలను కెలకడం సమంజసమా?



**అనంతాత్మకుల కొండబాబు**
**94944 08878**

సుదీర్ఘ తెలంగాణ అస్తిత్వ పోరాటం ముగిసి భౌగోళిక రాష్ట్రంగా ఏర్పడింది నిన్న, మొన్ననే కదా.ఎన్నో అవమానాలు, అవహేళనలను దశాబ్దాల పాటు భరించి వాటికి భౌగోళిక గీతలు గీసుకొని వేరుపడి కేవలం ఒక దశాబ్ది కాలం వరాత్రమే పూర్తయింది. ఆ గాయాలు, అవమానాలు, సంస్కృతిపై చేసిన దాడులు ,అవహేళనలు తెలంగాణ సమాజం ఇంకా పూర్తిగా మరచి పోలేదు. ఆ గాయాలు పూర్తిగా మానిపోలేదు. అవి ఇంకా కొంత పచ్చిగానే ఉన్నాయి. వేరు పడిన తరువాత తెలంగాణ–ఆంధ్రల మధ్య ఇప్పుడిప్పుడే కొంత సామరస్యం నెలకొంటున్న స్థితి.రాష్ట్ర విభజన ఉద్యమం నాటి వైరం, వైషమ్యంఇప్పుడు కొంత మేరకు తగ్గి పోయాయి.ఆరు దశాబ్దాల కింద రెండు జాతుల మధ్య కట్టిన, కట్టుకున్న గోడలు దాదాపుగా కూలిపోయాయి. వేరుపడిన పదేళ్ల తరువాత అవి బలహీనపడుతూ వస్తున్నాయి.

ఇరు ప్రాంతాల మధ్య ఇప్పుడు రాకపోకలు యధావిధిగా కొనసాగుతున్నాయి. రెండు రాష్ట్రాల మధ్య అప్పుడున్న ద్వేష భావం కూడా బలహీనపడుతున్నది. ఆంధ్ర రాష్ట్ర రాజకీయ నాయకత్వంలోని కీలక ప్రముఖుల్లో ఎక్కువ మంది నివాసం నాటి నుంచి నేటి వరకు హైదరాబాద్ నగరమే.

సినిమా పరిశ్రమ,దానికి సంబంధించిన చాలా మంది ప్రముఖుల నివాసాలు, వారి పరిశ్రమలు వ్యాపారాలు, ఎంతో మంది కీలక పారిశ్రామిక వేత్తల వ్యాపారాలు, నివాసాలు కూడా హైదరాబాద్ నగరమే.

నగరంలో వీరంతా ఎలాంటి సమస్యలు, ఇబ్బందులూ లేకుండా ప్రశాంతంగా ఉన్నారు.తెలంగాణ–ఆంధ్ర అనే నాటి వైరం,విభేదం ఇప్పుడు నాటి స్థాయిలో లేవు.ఇలాంటి సామరస్య స్థితి ఏర్పడుతున్న వేళ దానిని చెడగొట్టేందుకు కొన్ని శక్తులు ప్రయత్నించడం బాధాకరం.ఇలాంటి ప్రయత్నాలు ఇప్పుడు తగునా?

పాత గాయాలను కెలకడం,వాటిపై ఉప్పు,కారం జల్లి మళ్ళీ రెచ్చగొట్టే ప్రయత్నాలు ఎందుకు? అనే ప్రశ్నలు ఉత్పనమవుతున్నాయి.

హైదరాబాద్ లోని ప్రముఖ కళా కేంద్రం రవీంద్ర భారతిలో విశిష్ట గాయకుడు , సంగీత కళాకారుడు దివంగత ఎస్.పీ. బాల సుబ్రమణ్యం విగ్రహాన్ని స్థాపించాలని సర్కారు ఒక నిర్ణయం తీసుకుంది.

దానికి సంబంధించి ఏర్పాట్లు కూడా పూర్తయ్యాయి.

హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి సాహిత్యం, కళలకు నిలయం. కనుక దాని ఆవరణలో గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఏర్పాటు చేయబోతున్నారు. అది రవీంద్ర భారతికి మరింత గౌరవప్రదమే అవుతుంది. తన పాటలతో దశాబ్దాల పాటు తెలుగు ప్రజలని మాత్రమే కాదు.. దక్షిణాది రాష్ట్రాల ప్రజలను, తన హిందీ పాటలతో అటు ఉత్తరాది ప్రజలను కూడా అలరించారు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం. ఆయన పాటకు భాషల హద్దులు, భౌగోళిక సరిహద్దులు లేవు. కనుకనే తమిళనాడు ప్రభుత్వం మద్రాసులో ఓ వీధికి ఆయన పేరు పెట్టి గౌరవించింది.

దానికి తెలంగాణ సమాజం నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. సదరు వ్యతిరేకతను ప్రశ్నిస్తూ, వ్యతిరేకించే వర్గం పలు ప్రశ్నలను వేస్తున్నది. దీంతో అది ఒక వివాదంగా మారిపోయింది. తెలంగాణలో విశిష్ట స్థానం పొందిన కళాకారులు పలువురు ఉండగా తెలంగాణ ఆత్మ లాంటి హైదరాబాద్ నగరంలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన "బాలు" విగ్రహ స్థాపన ఏమిటనేది వ్యతిరేకించే వారి ప్రశ్న.పోతన, దాశరథి, కాళోజీ, సి.నా.రె, అందెశ్రీ లాంటి గొప్ప కళాకారులు అనేకులు ఇక్కడి వారే కదా. వారి విగ్రహాలను నెలకొల్పవచ్చును. కీలక ప్రదేశాల్లో స్థాపించవచ్చును కదా. అనేది బాలు విగ్రహ స్థాపనను వ్యతిరేకించే వారి అభ్యంతరం.

ఇటువంటి వాదనలకు బీజం వేసిన పాపం కేసీఆర్‌దే అని చెప్పక తప్పదు. నాడు ఉద్యమస్ఫూర్తిని రగిలించేందుకు తాను ఆంధ్రాని బూచిగా చూపిస్తూ ద్వేషిస్తూ మాట్లాడానని ఆయనే ఓ సందర్భంలో చెప్పుకున్నారు.

కానీ ఆయన ప్రజల మనసులలో నాటిన ఆ విద్వేష బీజాలను నేటికీ పెంచి పోషిస్తూనే ఉన్నారు. అందువల్లే నేడు పృధ్విరాజ్ వంటివారు ఇటువంటి సంకుచిత వాదనలు చేస్తున్నారని భావించవచ్చు.

ఇటువంటి వాదనలతో కొంతమంది గుర్తింపు సంపాదించుకొని, రాజకీయంగా ఎదగాలని తాపత్రయపడుతుండటం ఇంకా శోచనీయం.ఇక జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా అమీర్‌పేట్ చౌరస్తాలో ఎన్టీఆర్ విగ్రహం పెడుతామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. రోశయ్య, ఎన్టీఆర్, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ముగ్గురు ఆంధ్రా ప్రాంతానికే వ్యక్తులే కావడం.. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఆంధ్ర ప్రాంతం వాళ్ల విగ్రహాలు ఏర్పాటు చేయడమేంటన్న ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. అయితే రాజకీయాలకు సంబంధం లేని వ్యక్తులు..తెలంగాణ వాదులుగా పలు అంశాలపై స్పందిస్తున్న వారు..ఎస్పీబీ విగ్రహ ఏర్పాటుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. విగ్రహాల అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారుతున్నా.. ప్రధాన రాజకీయ పార్టీలు మాత్రం పెద్దగా స్పందించడం లేదు.ఒకప్పుడు తెలంగాణ అంశంపై పూర్తి పేటెంట్‌గా ఉండే బీఆర్ఎస్ పార్టీ ఎస్పీబీ విగ్రహ ఏర్పాటుపై పెద్దగా స్పందించడం లేదు. ఇక తెలంగాణలో మరో కీలక పార్టీ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కూడా ఈ ఇష్యూ తమకు సంబంధం లేదన్నట్లుగా ఉంటుం.ఇక కమ్యూనిస్టులు కానీ ఇతర ఏ రాజకీయ పార్టీ కూడా పెద్దగా రియాక్ట్ కావడం లేదు.

అయితే ప్రధాన రాజకీయ పార్టీలు సైలెంట్‌గా ఉండటానికి మెయిన్ రీజన్ క్యాస్ట్ ఈక్వేషనే అన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆ మూడు విగ్రహాలు మూడు కీలక సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తులవి కావడంతో ఆ వర్గాల నుంచ్వితిరేకత వస్తుందేమోనన్నదే పార్టీలను టెన్షన్ పెడుతోందట. ఓటు పాలిటిక్స్‌లో భాగంగా తెలంగాణకు సంబంధం లేని వ్యక్తుల విగ్రహాల ఏర్పాటుపై.. ప్రధాన రాజకీయ పార్టీలు సైలెంట్‌గా ఉంటున్నాయట.

అయితే రాజకీయాలకు సంబంధం లేని కామన్ మ్యాన్ మాత్రం తమ తమ అభిప్రాయాలను సోషల్ మీడియా వేదికగా చర్చకు పెడుతున్నారు. ఏకంగా రవీంద్రభారతి ఆవరణలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహ పనులు జరుగుతుండగా అడ్డుకునే ప్రయత్నం చేశారు తెలంగాణ వాది పృథ్వీరాజ్.

ప్రపంచదేశాలను మెప్పించి, భారత్ కీర్తిని, తెలుగుభాష, తెలుగువారి కీర్తిని దశదిశలా వ్యాపింపజేసిన ఘనుడు బాలసుబ్రహ్మణ్యం. ఆయన విగ్రహాన్ని రవీంద్ర భారతిలో ఏర్పాటు చేస్తే అది ఆ వేదికకి, తెలంగాణ రాష్ట్రానికి కూడా గర్వకారణమవుతుంది తప్ప తెలంగాణ కవులు, కళాకారులను తక్కువ చేసి చూపినట్లు కాదు.బాలు అభిమానులు ఆయన సంగీతం సార్వకాలికమని దక్షిణ భారతదేశం మొత్తానికి చెందినదని వాదిస్తున్నారు. తెలంగాణలోనూ లక్షలాది మంది అభిమానులు ఉన్నారని గుర్తు చేస్తున్నారు. కానీ తెలంగాణవాదులు రాష్ట్ర పాట పాడకపోవడం రాష్ట్ర గౌరవానికి భంగకరమని భావిస్తున్నారు. ఈ విషయం రాజకీయ రంగులు పులుముకుంటోంది. పలువురు సాంస్కృతిక వేత్తలు ఈ వివాదం అనవసరమని అభిప్రాయపడుతున్నారు. ఈ వివాదం త్వరలోనే మరింత విస్తృత చర్చకు దారి తీస్తుందని అంచనా వేస్తున్నారు. సాంస్కృతిక సంస్థలు ప్రాంతీయ భావోద్వేగాలను దృష్టిలో ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. గొప్ప కళాకారుల విషయంలోను ప్రాంతీయ బేధాలా? అని చాలా మంది ప్రశ్నిస్తున్నారు.ఎస్పీ బాలు భారతీయ సంగీతానికి చేసిన సేవలు అపారం.అటువంటి వ్యక్తి విగ్రహాన్ని ప్రతిష్టిస్తుంటే ఇన్ని అడ్డంకులు కలిగించడం సమంజసం కాదు.కళకు,కళాకారుడికి రాష్ట్రాలు, సరిహద్దులు అంటూ ఏమి ఉండవు.తెలంగాణ కళాకారులను గౌరవించాలని డిమాండ్ చేయడంలో తప్పు లేదు .అయితే బాలు విగ్రహప్రతిష్టను అడ్డుకోవడమనేది ప్రతి భారతీయుడి హృదయం బాధ పడుతుంది.

ఒకవేళ బాలసుబ్రహ్మణ్యం వద్దనుకుంటే రవీంద్ర భారతి పేరు కూడా మార్చుకోవాలి. ఎందుకంటే పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ప్రముఖ కవి రవీంద్ర నాథ్ ఠాగూర్ పేరిట రవీంద్ర భారతిని ఏర్పాటు చేశారు కనుక! అయినా మహనీయులను కూడా సంకుచిత భావంతో చూసే చోట వారి విగ్రహాలు ఏర్పాటు చేయకపోవడమే మంచిది.

# వందేమాతరం పై ఇంత రాద్ధాంతం అవసరమా !




ఈరోజు పార్లమెంటులో ప్రజోపయోగంలేని వందేమాతరం పై పదిగంటలకీ పైగా చర్చ నడుస్తుంది. పార్లమెంటుసమావేశాలకు గంటకు లక్షలలో ప్రజాధనం ఖర్చుఅవుతుంది.మరి ఇంతదనం ఖర్చుఅయేటపుడు దానివలన ప్రజలకు ఏద్దైనాప్రయోజనం ఉండాలి.

ఈరోజుజరిగే ఈచర్చవలన ఏమిటిప్రయోజనం ?

ఎవరికి ప్రయోజనం ?

150 సంవత్సరాలక్రితం తెల్లవారిని ఈదేశంనుండి తరిమి కొట్టేందుకు , దేశప్రజలలో ఉత్తేజం కలిగించేందుకు , ప్రజలలో ఐక్యతా స్ఫూర్తిని ఇచ్చేందుకు శక్తివంతమైన గీతం 1870 ప్రాంతంలో బకించంద్ర ఛటర్జీ గారు రచించారు . వందేమాతరం సుజలాం సుఫలాం మలయజ శీతలామ్ , సస్యశ్యామలాం మాతరం వందే మాతరం , సుహాసిని సుమధురభాషిని , సుఖదాం వరదాం మాతరం ఈచరణాలపై ఎలాంటి వ్యతిరేకతలేదు .తరువాత ఉన్నచరణాలు దుర్గాదేవిని కీర్తిస్తూ ఉంటాయి. అరోజుల్లో హిందు ముస్లింవర్గాలమధ్య విద్వేషాలనుకూడా రేపింది.

గాంధీ నెహ్రూలమీద చాలా వత్తిడి జరిగింది .దుర్గాదేవి పదాలనుతొలగించి , జాతీయగీతంగాప్రకటించి , 1896 లో ఈగేయాన్ని భారత జాతీయ కాంగ్రెసు మహాసభలో రవీంద్రనాథ్ ఠాగూర్ మొదటిసారి పాడారు.1950 జనవరి 24 న జాతీయగీతంగా ప్రభుత్వం ప్రకటించింది. దీనివ్యవధి 52 సెకండ్లు .మనది సెక్యులర్ దేశం . కనుక దేవుళ్లు దేవతల ప్రస్తావన లేకుండా జాతీయగీతం ఉండాలి.అయితే ఈరోజు కేంద్రం దీన్ని ఒక వివాద అంశంగా మర్చాలని చూస్తుంది.భిన్నమతాలు , భిన్న సంస్కృతులూ , భిన్న ఆచారాలుకలిగిన మనదేశంలో జాతీయగీతంకూడా అందుకు తగినవిధంగానే ఉండాలి.ఈరోజుదీనిమీద ఇంతగా పార్లమెంటులో లక్షలాది రూపాయల ఖర్చుతో చర్చ అవసరంలేదు .ప్రజలకు పనికివచ్చే చాలాసమస్యలమీద చర్చలు జరగాలి.విదేశాలలో ఉన్న నల్లడబ్బు తీసుకొచ్చి , దేశంలోని ప్రతిఒక్కరికి 15 లక్షల రూపాయలు వాళ్ళ అకౌంట్ లోవేస్తానని పదేళ్లక్రితం మోడీ చెప్పినమాటలు నిలిపుకునేవిధంగా చర్చలు జరిగితే బాగుంటుంది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## ఓలివ్ ఎంబసీ హైటెక్ సిటీ లో కొత్త హోటల్ ప్రారంభం

హైదరాబాద్‌లోని మాధాపూర్‌లో 73 గదులతో ప్రారంభమైన ఓలివ్ బై ఎంబసీ హోటల్, నగరంలోని వేగంగా పెరుగుతున్న హైటెక్ సిటీ–గచ్చిబౌలి వ్యాపార మండలానికి అనుగుణంగా వ్యాపార ప్రయాణికులు, దీర్ఘకాలిక అతిథులు, టెక్ నిపుణుల కోసం స్మార్ట్, సులభమైన, ఏఐ ఆధారిత సేవలను అందిస్తుంది. సాంప్రదాయ ఫ్రంట్‌డెస్క్ లేకుండా ఏఐ చెక్‌ఇన్, వీడియో రిసెప్షన్, క్లౌడ్ ఆధారిత సేవలు, స్మార్ట్ రూమ్ నియంత్రణ వంటి సాంకేతిక సౌకర్యాలతో వేగవంతమైన అనుభవాన్ని కల్పించే ఈ హోటల్, దక్షిణ భారత విస్తరణలో కీలక కేంద్రంగా నిలుస్తోంది. రాబోయే 12–18 నెలల్లో తెలంగాణలో 10 హోటళ్లను, దేశవ్యాప్తంగా 2026లో 100 కొత్త ప్రదేశాలను జోడించే లక్ష్యంతో బ్రాండ్ ముందుకు సాగుతోంది. బంగళూరు, మైసూరు, చిక్కమగళూరు, విజయవాడ, పూణెలో ఇప్పటికే నెట్‌వర్క్ విస్తరిస్తున్న ఈ సంస్థ, ఓపెన్ హోటల్స్ అనే వీడియో రిసెప్షన్, వాయిస్ ఏఐ ఆధారిత కొత్త నమూనాను ప్రవేశపెట్టడంతో పాటు, స్పార్క్ బై హిల్టన్ హోటళ్లను భారతదేశానికి తీసుకురావడానికి వ్యూహాత్మక ఒప్పందం కూడా కుదుర్చుకుంది.

## ఐబీపీఎల్‌లో ముంబై స్మాషర్స్ అద్భుత టైటిల్ విజయం




ఇండియన్ పికిల్‌బాల్ లీగ్ గ్రాండ్ ఫైనల్‌లో ముంబై స్మాషర్స్ అద్భుతంగా రాణిస్తూ హైదరాబాద్ రాయల్స్‌పై 5–1 తేడాతో ఘనవిజయం సాధించింది. లీగ్ దశలో ఆరో స్థానంలో నిలిచి ఒక్క విజయం లేకుండానే నాకౌట్‌కు చేరిన ముంబై, వరుస విజయాలతో ఫైనల్‌కు దూసుకెళ్లి టైటిల్‌ను కైవసం చేసుకోవడం విశేషం. కేడీ జాదవ్ ఇండోర్ హాల్‌లో జరిగిన ఈ పోరులో ముంబై ఆరంభం నుంచే ఆధిపత్యాన్ని చూపించింది. క్వాంగ్ డుయోంగ్ సింగిల్స్, డబుల్స్‌లో విజయం సాధించగా, మహిళల డబుల్స్‌లో అల్లిసన్ హారిస్%–%పెర్ల్ అమల్సాడివాలా జంట గెలిచి జట్టుకు కీలక ఆధిక్యం తీసుకువచ్చారు. మహిళల సింగిల్స్‌లో మేగన్ ఫడ్జ్ హైదరాబాద్‌కు ఆశ నింపినా, గ్రాండ్ ర్యాలీలో 21–14తో ముంబై గెలిచి ట్రోఫీని సాధించింది. లీగ్‌కు ప్రజాదరణ పెరుగుతోందని టైమ్స్ గ్రూప్ ఎండీ వినీత్ జైన్ అభిప్రాయపడ్డారు. క్వాంగ్ డుయోంగ్ పురుషుల విభాగంలో ఎంవీపీ, మేగన్ ఫడ్జ్ మహిళల విభాగంలో ఎంవీపీ అవార్డులు అందుకున్నారు.

## వైస్ ట్రావెల్ కార్డ్ భారత మార్కెట్‌లో సంచలన ప్రవేశం




భారతదేశంలో అవుట్‌బౌండ్ ప్రయాణాలు చరిత్రలోనే అత్యధికంగా 3.89 కోట్లు నమోదైన నేపథ్యంలో, వైస్ భారత్‌లో తన మల్టీ-కరెన్సీ ట్రావెల్ కార్డును ఆవిష్కరించింది. విదేశీ పర్యటనలు విపరీతంగా పెరగడంతో పాటు, సంప్రదాయ ఫారెక్స్ కార్డులు వాడే భారతీయులు బ్యాంకులు విధించే 2%-4% గూఢ మార్జిన్ వలన భారీ మొత్తాన్ని కోల్పోతున్న పరిస్థితుల్లో, మధ్య మార్కెట్ రేటును పారదర్శకంగా అందించే వైస్ కార్డు ప్రయాణికులకు కొత్త ప్రత్యామ్నాయంగా మారింది. ఒక నెలలోనే 75,000 మంది వెయిట్‌లిస్ట్‌లో చేరడం ఈ డిమాండ్‌ను ప్రతిబింబించింది. 40కి పైగా కరెన్సీలు, డిజిలాకర్-వీడియో కెవైసితో పూర్తిస్థాయి డిజిటల్ ఆన్‌బోర్డింగ్, తక్షణ డిజిటల్ కార్డ్, ఐ.ఎం.పి.ఎస్. టాప్-అప్స్, స్మార్ట్ కన్వర్షన్, 160కిపైగా దేశాలలో వినియోగం, నెలకు 200 డాలర్ల వరకు ఉచిత ఏటీఎం విత్‌డ్రాల్స్ వంటి సౌకర్యాలతో కార్డు ప్రత్యేకతను పొందింది. అంతర్జాతీయ ప్రయాణాల్లో దాగి ఉన్న ఛార్జీల వల్ల ప్రజలు విసుగుచెందారని, వారికి పారదర్శకత మరియు సౌలభ్యం కావాలని వైస్ ప్రతినిధి రష్మి భరద్వాజ్ పేర్కొన్నారు. ఫిబ్రవరి 10, 2026 వరకు నమోదు చేసుకున్న వారికి 460 రూపాయల జారీ ఫీజును వైస్ మాఫీ చేసింది.

## వైజాగ్ లో కార్తిక్ సంగీత వేడుక సందడి




వైజాగ్‌లో కార్తిక్ లైవ్ టూర్ భాగంగా జరిగిన హౌస్ ఆఫ్ మెకడోవెల్స్ సోడా యారి జామ్ వేడుకలో సంగీతాభిమానులకు మరపురాని అనుభూతిని అందించింది. ట్రైబ్‌వైబ్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్వహించి ప్రమోట్ చేసిన ఈ కన్సర్ట్‌లో కార్తిక్ హృదయాన్ని హత్తుకునే మెలోడీలు, ఉత్సాహభరిత గీతాలు, అభిమానులను ఉర్రూతలూగించే ప్రదర్శనతో వేదికను కళకళలాడించారు. 'మహాగణపతిం', 'కన్నుల బాసలు', 'ముత్యాల ధారణి', 'నా హృదయంలో', 'అరేరే అరెరే' వంటి హిట్ పాటలతో ప్రేక్షకుల్లో వెలుగుల హారాలు, భావోద్వేగ క్షణాలు అలుముకున్నాయి. వేలాది మంది ప్రేమ, ఉత్సాహంతో తన సంగీతంతో కలిసిపోవడమే తనకు గొప్ప ఆనందమని కార్తిక్ పేర్కొన్నారు. మెకడోవెల్స్ సోడా ప్రతినిధులు యారి జామ్ ద్వారా సంగీతం, స్నేహం దేశవ్యాప్తంగా మరింత మంది వరకూ చేరుతున్నట్లు తెలియజేయగా, ట్రైబ్‌వైబ్ సీఈవో కౌషన్ షా కార్తిక్ సంగీత ప్రభావం తరతరాలను కలిపే శక్తిగా నిలుస్తుందని అన్నారు. వైజాగ్ తర్వాత కార్తిక్ సౌత్ ఇండియా అంతటా సంగీత యాత్రను కొనసాగిస్తూ స్నేహం, భావోద్వేగం, చిరస్థాయి మెలోడీలను అభిమానులతో పంచుకోనున్నారు.

## సీడీకేకు ఇండియా టాప్ 100 ఐటీ-ఐటీఈఎస్ గౌరవం

సీడీకే 2025కు గ్రేట్ ప్లేస్ టు వర్క్ సంస్థ ప్రకటించిన ఇండియా టాప్ 100 ఐటీ & ఐటీఈఎస్ వర్క్‌ప్లేసెస్‌లో స్థానం సంపాదించింది. వర్క్‌ప్లేస్ కల్చర్, ఉద్యోగి అనుభవం, నాయకత్వ ప్రమాణాలను ప్రతిబింబించే ఈ గుర్తింపు సీడీకే రూపొందించిన స్వతంత్ర, పారదర్శక, నైతిక ఆధారిత పని వాతావరణానికి అద్దం పట్టింది. గ్రేట్ ప్లేస్ టు వర్క్ ట్రస్ట్ ఇండెక్స్ సర్వే (75%) మరియు కల్చర్ ఆడిట్ (25%) ఆధారంగా ఇచ్చే ఈ గౌరవం, ఉద్యోగులు సంస్థపై కలిగిన విశ్వాసం, నాయకత్వ బలం, ఉద్యోగి అభివృద్ధికి అనువైన విధానాలను అంచనా వేస్తుంది. సీడీకేలో 92% మంది ఉద్యోగులు అవసరమైతే సెలవు తీసుకోవచ్చని, 93% మంది చేరిన రోజు నుంచే ఆతిథ్యపూర్వక వాతావరణం లభించిందని, 87% మంది స్నేహపూర్వక, సహాయక సంస్కృతి అనుభవిస్తున్నారని సర్వే వెల్లడించింది. ఉద్యోగులే సంస్థకు ప్రధాన బలం, వారికి ఎదగడానికి పారదర్శక, ఆప్యాయ వాతావరణం అందించడం తమ నిబద్ధత అని హ్యూమన్ రిసోర్సెస్ అధ్యక్షుడు ఆశిష్ సక్సేనా పేర్కొన్నారు.

## ఒక్క రోజులో 7 లక్షల కోట్ల విలువ సడలింపు.. నష్టానికి కారణాలు ఏమిటి?



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. విదేశీ మదుపర్ల అమ్మకాలు, రూపాయి బలహీనత కారణంగా ప్రధాన షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. స్మాల్, మిడ్‌క్యాప్ సూచీలు భారీగా (దాదాపు 2 శాతం) పతనమయ్యాయి. దీనికితోడు యూఎస్ ఫెడ్ వడ్డీ రేట్ల ప్రకటన నేపథ్యంలో మదుపర్లలో అప్రమత్తత కనిపించింది. దీంతో ఓ దశలో సెన్సెక్స్ 800 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ మళ్లీ 26వేల మార్కు దిగువకు చేరింది. బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.7 లక్షల కోట్లమేర ఆవిరై రూ.463 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 85,624.84 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 85,712.37) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 84,875.59 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 609.68 పాయింట్ల నష్టంతో 85,102.69 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 225.90 పాయింట్ల నష్టంతో 25,960.55 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.09గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ మినహా మిగిలిన షేర్లు నష్టాల్లో ముగిశాయి. బీఈఎల్, ఎటెర్నెల్, ట్రెంట్, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్ ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 63 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 4208 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

కారణాలు ఇవీ..

అమెరికా ఫెడరల్ రిజర్వ్ డిసెంబర్ 10న వడ్డీ రేట్లపై తన నిర్ణయాన్ని ప్రకటించనుంది. ఈసారి 25 బేసిస్ పాయింట్ల మేర కోత ఉండొచ్చని అనలిస్టులు అంచనా వేస్తున్నారు. అందుకు విరుద్ధంగా నిర్ణయం వెలువడితే స్టాక్ మార్కెట్లపై ఒత్తిడి పడుతుందన్న కారణంతో రిటైల్ ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగినట్లు తెలుస్తోంది.

భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఒక్క డిసెంబర్ 5నే రూ.439 కోట్లను ఉపసంహరించుకోగా.. డిసెంబర్‌లో ఇప్పటి వరకు రూ.6,584 కోట్ల విలువైన స్టాక్స్‌ను విక్రయించారు.

రూపాయి విలువ పతనం కూడా మన మార్కెట్లపై ప్రభావం చూపింది. పెరుగుతున్న క్రూడాయిల్ ధరలు, విదేశీ నిధులు తరలిపోవడం వంటి కారణాలతో డాలరుతో పోలిస్తే రూ.90 పైనే ట్రేడవుతోంది. సుదీర్ఘకాలంపాటు ఇదే పతనం కొనసాగితే మన ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

భారత్– అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి లేకపోవడమూ మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది.

మరోవైపు జపాన్ ప్రభుత్వ బాండ్లపై రాబడి సరికొత్త గరిష్ఠాలకు చేరింది. దీంతో యెన్ క్యారీట్రేడ్ తిరోగమన బాట పడుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. జపాన్‌లో బాండ్లపై రాబడి పెరుగుదల వల్ల భారత్ వంటి వర్ధమాన దేశాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని అనలిస్టులు పేర్కొంటున్నారు. టెక్, బ్యాంక్, ఆవిరి, ఫార్మా, స్టీల్ వంటి రంగాల షేర్లపై ఒత్తిడి ఉంది. ముఖ్యంగా ఎక్స్‌పోర్ట్ ఆధారిత కంపెనీలు డాలర్ పతనం వల్ల లాభనష్టాలు ఎదుర్కొంటాయి.

విస్తృత మార్కెట్ సెంటిమెంట్:

పరిస్థితి బలహీనంగా ఉండటం, రూపాయి 90 పైగా ట్రేడవడం, అంతర్జాతీయ పెట్టుబడుల తరలింపు, వడ్డీ రేట్ల అంచనాలు, సరిగా నిబంధనల అమలు లేకపోవడం ఇవన్నీ ప్రతికూల భావోద్వేగాలకు దోహదం చేస్తాయి.

భవిష్యత్తు ఆలోచనలు:మార్కెట్ విశ్లేషకులు సూచిస్తున్నారు, దీర్ఘకాలపాటు రూపాయి బలహీనత, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ కొనసాగితే, స్టాక్ మార్కెట్‌లో మిగతా నెలల్లో మరింత ఒత్తిడి ఏర్పడే అవకాశముంది. ఈ నేపథ్యంలో రిటైల్ మదుపర్లు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు.

## భారత ప్రధాన నగరాల్లో బంగారం ధరలు పెరుగాయి



8 డిసెంబర్ 2025న భారతదేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు మరోసారి పెరుగాయి. అంతర్జాతీయ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు పెరుగుదలతో ప్రారంభమయ్యాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ ప్రకారం 10 గ్రాముల బంగారం ధర ₹1,30,730కి చేరింది, ఇది మునుపటి ముగింపుతో పోలిస్తే 0.21 శాతం ఎక్కువ. సిల్వర్ ధరలు తక్కువగా ట్రేడవుతూ, 1 కిలోకు ₹1,82,821 వద్ద ఉండగా, దాదాపు 0.32 శాతం తగ్గుదల కనిపించింది.అహ్మదాబాద్‌లో 24 క్యారట్ బంగారం ధర 10 గ్రాములు ₹1,30,730గా ఉంది, ఇది మునుపటి రోజులతో పోలిస్తే ₹190 పెరుగుదల. 22 క్యారట్ బంగారం ధర ₹1,19,836, 18 క్యారట్ ధర ₹98,048గా నమోదైంది. నగరంలో బంగారం ధరల పెరుగుదల దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్ ప్రభావంతో సమన్వయంగా ఉంది.బెంగళూరులో 24 క్యారట్ బంగారం ధర ₹1,30,660కి చేరింది, 22 క్యారట్ ₹1,19,772, 18 క్యారట్ ₹97,995. చెన్నైలో 24 క్యారట్ ₹1,30,960, 22 క్యారట్ ₹1,20,047, 18 క్యారట్ ₹98,220. ఢిల్లీ నగరంలో 24 క్యారట్ ₹1,30,350, 22 క్యారట్ ₹1,19,488, 18 క్యారట్ ₹97,763. అన్ని నగరాల్లో బంగారం ధరలు గణనీయంగా పెరగడం గమనించబడింది.హైదరాబాద్‌లో 24 క్యారట్ బంగారం ధర ₹1,30,810కి పెరిగింది, 22 క్యారట్ ₹1,19,909, 18 క్యారట్ ₹98,108. కోల్‌కతా నగరంలో 24 క్యారట్ ₹1,30,430, 22 క్యారట్ ₹1,19,561, 18 క్యారట్ ₹97,823. స్థానిక మార్కెట్ డిమాండ్, అంతర్జాతీయ బులియన్ ధరల ప్రభావంతో ఈ పెరుగుదల జరిగింది.ముంబైలో 24 క్యారట్ బంగారం ధర ₹1,30,610, 22 క్యారట్ ₹1,19,726, 18 క్యారట్ ₹97,958గా ఉంది. మొత్తం దేశవ్యాప్తంగా బంగారం ధరల పెరుగుదల కారణాలు అంతర్జాతీయ మార్కెట్ ఒత్తిళ్లు, డాలర్ మారకం విలువ, మరియు క్రూడ్ ఆయిల్ ధరల ప్రభావం. ఇలాంటి మార్పులు మునుముందు మినహాయింపు, బంగారం కొనుగోళ్ల వ్యూహాలపై కూడా ప్రభావం చూపుతాయి.

మార్చి వెండి కాంట్రాక్టు ₹1,80,001 కంటే దిగువన ట్రేడ్ కాకుంటే సానుకూల ధోరణి కొనసాగుతుంది. ఈ స్థాయికి ఎగువన షార్ట్ సెల్ పొజిషన్లను దూరంగా ఉంచడం మంచిది. బహుశా వెండి ధరలు పైకి పెరగడానికి అవకాశం ఉంది.గి డిసెంబర్ కాంట్రాక్టు ₹1,076 కంటే దిగువన కాకుంటే కొనుగోళ్లకు అవకాశం ఉంటుంది! ₹1,114.05 వద్ద నిరోధం ఎదురవుతుంది. సీసం ₹183.80 కంటే ఎగువన ట్రేడ్ అయితే ₹184.55, ₹185.75 వరకు ధరలు పెరుగుతాయి. జింక్, అల్యూమినియం కాంట్రాక్టుల్లో కూడా నిర్దిష్ట స్థాయిల వద్ద వ్యూహాత్మక కొనుగోలు, అమ్మకం సూచనలు ఉన్నాయి.ముడి చమురు డిసెంబరు కాంట్రాక్టు ₹5,307 కంటే దిగువకు వస్తే ₹5,187, ₹5,116 వరకు తగ్గవచ్చు. పైకి వెళ్తే ₹5,569, ₹5,689 వరకు పెరుగుతుందన్న అంచనా. సహజ వాయువు ₹444.70 కంటే దిగువకు వస్తే ₹401.40, ₹376.30 వరకు తగ్గనివచ్చే పైకి వెళ్తే ₹538.20, ₹581.30 వరకు పెరుగుతుంది.పసుపు డిసెంబరు కాంట్రాక్టు ₹13,842 వరకు దిద్దుబాటు కావచ్చు! ₹14,823 కంటే పైకి వెళితే ₹15,234, ₹15,521 వరకు పెరుగుతుంది. జీలకర్ర కాంట్రాక్టులో ₹22,146 వద్ద స్టాప్‌లాస్ పరిగణిస్తూ ₹21,076 లక్ష్యంతో షార్ట్ సెల్ వ్యూహాలు ఉపయోగకరంగా ఉంటాయి. మొత్తం కమోడిటీ మార్కెట్‌లో ధరల పరిధుల నిర్దిష్ట స్థాయిలపై ఆధారపడి ఉంటాయి.

## నిట్కో నాటురా: ప్రకృతి ప్రేరణతో ఆధునిక టైల్ సేకరణ



హైదరాబాద్‌లో 2025 డిసెంబర్ 8న నిట్కో నాటురా సేకరణను అధికారికంగా ప్రారంభించింది. ఈ సేకరణలో ప్రకృతిని ప్రతిబింబించే మూడు ఎడిషన్లు – క్లాసిక్, ఎర్త్ మరియు ఎక్స్‌టిక్ ఉన్నాయి. పది విభిన్న ఫినిష్‌లతో, ఇది ఇంటీరియర్ డిజైనర్లకు, ఆర్కిటెక్ట్‌లకు మరియు హోంఓనర్లకు సృజనాత్మక స్వేచ్ఛను అందిస్తుంది. క్లాసిక్ ఎడిషన్ (స్టోన్‌ఆ వైట్ సిరీస్‌తో ప్రసిద్ధ మార్బుల్ అందాన్ని ప్రతిబింబిస్తుంది. సరికొత్త డెకార్ రూపకల్పనల ద్వారా ప్రతి స్థలంలో కళాత్మకతను చేర్చడం సులభం. ఈ ఎడిషన్ ఆధునిక జీవనశైలికి తగ్గట్టు మార్బుల్ ఆకృతులను పునర్వ్యాఖ్యానిస్తుంది.

ఎర్త్ ఎడిషన్ ఖనిజాలు, మట్టి మరియు సహజ గుణాలను ప్రేరణగా తీసుకొని ఎంకోర్ సిరీస్‌లో నాలుగు రంగులు మరియు ప్రత్యేక డెకార్‌లను కలిగి ఉంటుంది. ఎక్స్‌టిక్ ఎడిషన్ అరుదైన రాళ్ల నాట్యం ద్వారా వైవిధ్యభరితమైన, భిన్నమైన సర్ఫేసులు అందిస్తుంది. ఇవి హాస్పిటాలిటీ, ఫీచర్ వాల్స్ మరియు ప్రీమియం రెసిడెన్స్‌లకు అనువైనవి. నాటురా సేకరణలో విస్తృతమైన ఫినిష్‌లు అందుబాటులో ఉంటాయి, ఇది తక్కువ మార్పు లేదా విపరీత కాంట్రాస్ట్‌లను సులభంగా అందిస్తుంది. ప్రతి డెకార్ నమూనా, ప్యాటర్న్ మరియు టెక్చర్ ద్వారా దృశ్యరంగాన్ని మరియు వైవిధ్యాన్ని చేర్చుతుంది.

నాటురా సేకరణ పర్యావరణ అనుకూలతను ప్రతిబింబిస్తుంది. గృహ-ప్రామాణిక పదార్థాలు, ఎస్.ఎస్.ఎఫ్. సహకారంతో అభివృద్ధి చేసిన నీరు రీసైక్లింగ్ సాంకేతికత మరియు తిరిగి ఉపయోగించే పదార్థాలను చక్రాకార ఉత్పత్తిలో అనుసరించడం దీని ముఖ్య లక్ష్యాలు. ఇది అందంగా మాత్రమే కాక, వినియోగానికి కూడా అనుకూలంగా రూపొందించబడింది.

## భారీగా విలువ కోల్పోయిన ఇండిగో షేర్లు




వైమానిక సేవల సంస్థ ఇండిగో మాతృసంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ లిమిటెడ్ షేర్లు స్టాక్ మార్కెట్లలో భారీగా పతనం అవుతున్నాయి. ఇప్పటికే గత ఐదు సెషన్లలో 9 శాతానికి పైగా విలువ కోల్పోయాయి. సోమవారం ట్రేడింగ్ ప్రారంభంలో ఒక్కసారిగా 7శాతం పతనమైంది. ఆ తర్వాత కొద్దిగా కోలుకొంది. ఉదయం 10 గంటల సమయంలో 3.92 శాతం (రూ.210.50) నష్టంతో రూ.5,160 వద్ద ట్రేడవుతున్నాయి.

900 మంది పైలట్లు సమకూరుతారా!

డీజీసీఏ నూతన ఎఫ్‌డీటీఎల్ నిబంధనలకు అనుగుణంగా సిద్ధం కావడంలో ఇండిగో వైఫల్యం చెందింది. దీంతో గత కొన్ని రోజులుగా ఆ కంపెనీకి చెందిన వందల విమానాలు రద్దయ్యాయి. ఎట్టకేలకు సోమవారం నుంచి సంస్థ కార్యకలాపాలు మెల్లగా సాధారణ స్థితికి చేరుకోవడం మొదలుపెట్టాయి. సోమవారం ఆ కంపెనీ 1,650 విమానాలను నడిపింది. రద్దైన, తీవ్రంగా ఆలస్యమైన విమానాలకు సంబంధించి ఇప్పటివరకు రిఫండ్ల రూపంలో ఇండిగో.. రూ.610 కోట్లు విడుదల చేసిందని ప్రభుత్వం ఆదివారం వెల్లడించింది. మూడు వేల బ్యాగేజీలను కూడా ప్రయాణికులకు అప్పగించిందని తెలిపింది.

ఇండిగో షేర్లలో ఒక్కరోజు భారీ పతనం మార్కెట్‌లో ఆర్థిక సున్నితతను సూచిస్తోంది. విశ్లేషకుల ప్రకారం, ఎఫ్‌డీఎల్ నిబంధనలకు అనుగుణంగా శీఘ్రంగా మార్పులు చేయలేకపోవడం, విమాన రద్దులు మరియు రిఫండ్ల బరువుతో కంపెనీపై ఒత్తిడి పెరిగింది. ఇలాంటి పరిస్థితులు చిన్న పెట్టుబడిదారుల విశ్వాసాన్ని కూడా దెబ్బతీస్తాయి.

వినియోగదారుల సమస్యలు

వందల విమానాల రద్దులు మరియు ఆలస్యాల కారణంగా ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి లోనయ్యారు. ముఖ్యంగా హాలిడే సీజన్‌లో ఇది భారీ ప్రభావం చూపింది. ఇండిగో ఇప్పటికే 3,000 బాగేజీలను అందించడం, రూ.610 కోట్ల రిఫండ్ విడుదల చేయడం వంటి చర్యలు తీసుకున్నప్పటికీ, వినియోగదారుల నమ్మకం పునరుద్ధరించేందుకు ఇంకా మరిన్ని చర్యలు అవసరం.

పైలట్ల సమస్యలు

900 పైలట్ల నియామకాలను సరిగా అమలు చేయడంలో విఫలమైన ఇండిగో, ఫ్లైట్ ఆపరేషన్స్‌లో గట్టి ప్రభావాన్ని చూపింది. పైలట్ల కొరత కంపెనీకి మరిన్ని రద్దులు, ఆలస్యాలు కలిగించాయి. డీజీసీఏ ఈ సమస్యను పర్యవేక్షిస్తూ, అన్ని సిబ్బంది నియమాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో తనిఖీ చేయడంలో ఉంది.

భవిష్యత్తు చర్యలు

కంపెనీ అధికారులు ముందస్తు నియమాల ప్రకారం ఫ్లైట్ షెడ్యూల్, సిబ్బంది నియామకంలో సవరణలు చేస్తుండటం, అలాగే ఎఫ్‌డీఎల్‌ఏ నిబంధనలకు పూర్తిగా అనుగుణంగా ఏర్పాట్లు చేస్తుండటం వలన భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తగ్గే అవకాశం ఉంది. అలాగే, స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడిదారుల విశ్వాసం పునరుద్ధరించడానికి ఆర్థికంగా పటిష్టమైన ప్రణాళికలు రూపొందించనున్నారు.

## ఒడిశాలో గ్రీన్ హైడ్రోజన్ పరిశోధన కేంద్రం ప్రారంభం




అవాడా గ్రూప్ గ్రీన్కో మరియు ఐఐటీ – భువనేశ్వర్ తో భాగస్వామ్యం చేయు ఒడిశాలో గ్రీన్ హైడ్రోజన్ రంగంలో పరిశోధన, ఆవిష్కరణ మరియు సాంకేతిక అభివృద్ధి కోసం ఒక ఆధునిక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయనుంది. ఈ కేంద్రం గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, నిల్వ, పరిశ్రమల అన్వయాలు మరియు మొబిలిటీ అంశాలపై ఆధునిక అధ్యయనాలను చేపడుతుంది. కేంద్రం ద్వారా ఇండియాను శుభ్రమైన హైడ్రోజన్ పరిష్కారాల్లో గ్లోబల్ లీడర్‌గా మలిచే లక్ష్యంతో పరిశోధన మరియు విద్యా-పరిశ్రమల భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తారు.

## రిలయన్స్ కార్ట్-స్ట్రేంజర్ థింగ్స్ కలయికలో కొత్త పాప్ కల్చర్ ఐవేర్ సంచలనం




లెన్స్‌కార్ట్ ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన స్ట్రేంజర్ థింగ్స్ చివరి సీజన్ కోసం నెట్‌ఫ్లిక్స్‌తో కలిసి ఓ ప్రత్యేకమైన, లిమిటెడ్ ఎడిషన్ ఐవేర్ కలెక్షన్‌ను విడుదల చేసి యువత ఫ్యాషన్ ప్రపంచంలో కొత్త ట్రెండ్‌ను మొదలుపెట్టింది. అప్‌సైడ్ డౌన్ స్ఫూర్తితో రూపొందిన పదకొండు ప్రత్యేక ఫ్రేమ్ డిజైన్లు 80s రెట్రో ఫ్లెయిర్, భవిష్యత్‌గామి అంశాలు, రహస్యాత్మక వైబ్‌ను సమ్మిళితం చేస్తూ, సాధారణ కళ్లజోళ్లను పాప్ కల్చర్‌లో భాగమైన ఫ్యాషన్ స్టేట్‌మెంట్‌గా మార్చాయి. యువత భావప్రదర్శనకు కళ్లజోళ్లు శక్తివంతమైన సాధనమని, వాటిని "బోరింగ్" నుంచి "కూల్" వర్గంలోకి తీసుకురావడం లక్ష్యమని లెన్స్‌కార్ట్ సీఈఓ పేయుష్ బన్సల్ తెలిపారు. గనిమెటల్, ఆసిటేట్‌తో చేసిన ఫ్రేమ్‌లు, '11' మోనోగ్రామ్ చెక్కిన టెంపుల్స్, సిరీస్‌కి చెందిన సూక్ష్మ ప్రతీకలు వంటి ప్రత్యేకతలతో హాకిన్స్ ప్రపంచాన్ని ప్రతిబింబించే ఈ కలెక్షన్ డిజిటల్ తరం అభిరుచులకు దగ్గరైంది. ఐవేర్‌ను ప్రాథమిక అవసరం కాకుండా వ్యక్తిత్వానికి ప్రతిరూపంగా చేసే దిశగా లెన్స్‌కార్ట్ సాగుతున్న ఈ నూతన ప్రయోగం యువతలో పాప్ కల్చర్ అనుబంధాన్ని మరింత బలపరుస్తోంది. ఈ ప్రత్యేక కలెక్షన్ లెన్స్‌కార్ట్ స్టోర్లలో మరియు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంది.

## శ్రేయా ఘోషాల్ సంగీత యాత్రలో లతాదీదీకి చారిత్రక నివాళి




2026 మార్చి 7న ముంబై జియో వరల్డ్ గార్డెన్‌లో భారత రత్న లతా మంగేష్కర్‌కు అంకితంగా 'లెటర్స్ టు లతా దీదీ' పేరుతో శ్రేయా ఘోషాల్ ఒక అపూర్వమైన సంగీత సమర్పణను అందించనున్నారు. హృదయాన్ని హత్తుకునే ప్రదర్శనలు, విశాలమైన లైవ్ అరేంజ్‌మెంట్లు, లతాజీ చిరస్మరణీయ గీతాలపై ఆధారిత ప్రత్యేక సెట్లిస్ట్‌తో ఈ వేడుక సంగీత ప్రియులకు మరపురాని అనుభూతిని అందించనుంది. కోట్లాది మందికి సంగీతంలో జీవితాంతం తోడుగా నిలిచిన లతాజీ తనకు ప్రేరణ, మార్గదర్శి, సంగీత పరిపూర్ణతకు ప్రతిరూపమని శ్రేయా ఘోషాల్ భావోద్వేగంగా చెప్పారు. కోటక్ మహీంద్రా బ్యాంక్ స్పాన్సర్‌గా ఉన్న ఈ కార్యక్రమంలో కోటక్ క్రెడిట్ కార్డు కస్టమర్లకు ముందస్తు టికెట్ కొనుగోలు అవకాశం, సోలిటైర్ కార్డు వినియోగదారులకు 10% డిస్కౌంట్, అదనంగా 10 మంది అదృష్టవంతులకు శ్రేయాతో మీట్ %ు% గ్రీట్ అవకాశం అందించబడుతోంది. కార్యక్రమం ప్రత్యేక ఏంటెంట్రప్రజలు, కళాకారులు, సంగీత మేధావులు లతాదీదీకి తమ ప్రేమను, కృతజ్ఞతను వ్యక్తపరచే వీడియో లేఖలను దేశవ్యాప్తంగా ఆహ్వానించడం. అంతర్జాతీయ మహిళా దినోత్సవ ముందు రాత్రి జరగబోయే ఈ సంగీత యాత్ర, లతా మంగేష్కర్ స్వరం ముద్రించిన భావోద్వేగ ప్రపంచాన్ని ప్రేక్షకులకు మరోసారి అందిస్తూ, ఒక యుగాన్ని, ఒక వారసత్వాన్ని, దేశ ఆత్మను నిర్వచించిన గొంతుకను సంబరంగా స్మరించనుంది. ఇండియాలో లోకా లోకా ప్రవేశం

## ప్రీమియం టెకీలా మార్కెట్‌కి కొత్త రుచులు



ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందిన టెకీలా బ్రాండ్ లోకా లోకా, వ్యవస్థాపకులు శ్రీ హర్ష వడ్లమూడి, రానా దగ్గుబాటి, అనిరుధ్ రవిచందర్‌తో కలిసి ఇండియా ప్రీమియం స్పిరిట్స్ మార్కెట్లో అడుగుపెట్టి కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. 2024లో అమెరికా, దక్షిణ ఆసియాలో అంతర్జాతీయ ప్రవేశంతోనే పలు పురస్కారాలు గెలుచుకున్న ఈ బ్రాండ్, ఇప్పుడు భారత్, రెపోసాడో వేరియంట్లను భారత మార్కెట్‌కు పరిచయం చేసింది. భారతీయ భావప్రపంచంతో మెక్సికో జలిస్కో డిస్టిలేషన్ వారసత్వాన్ని మిళితం చేస్తూ "లోకా"-"లోకా" పేరుకు తగిన స్వభావాన్ని ప్రతిబింబించింది. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్‌తో పాటు ఎయిర్‌పోర్ట్ డ్యూటీ-ఫ్రీల్లో కూడా అందుబాటులోకి వస్తున్న ఈ టెకీలా, దేశంలో వేగంగా పెరుగుతున్న 76 మిలియన్ డాలర్ల టెకీలా మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకుంది. ప్రత్యేక ఆహ్వానితులతో జరిగిన లాంచ్ ఈవెంట్‌లో వ్యవస్థాపకులు బ్లాంకోలోని తాజా అగావే నోట్స్, రెపోసాడోలోని వుడ్ కంప్లెక్సిటీని పరిచయం చేస్తూ, భారత బార్ కల్చర్‌కు తగ్గ సిగ్నేచర్ కాక్టెయిల్ అనుభవాలను అందించారు. జలిస్కో మూడో తరపు డిస్టిలర్ విల్లీ బానుయోస్ రమిరెజ్ నైపుణ్యంతో తయారైన లోకా లోకా, రెండు ప్రపంచాల సంస్కృతులను ఒకే గ్లాసులో కలిపి కొత్త సంభాషణను ప్రారంభిస్తున్నదని నిర్వాహకులు తెలిపారు. 2024లో భారత టెకీలా, అగావే స్పిరిట్స్ రెండూ భారీ వృద్ధిని నమోదు చేయడంతో, 2026 వరకు ప్రత్యేక బ్రేక్‌గ్రౌండ్స్, సిటీ యాక్టివేషన్లతో లోకా లోకా తన ప్రీమియం పొజిషనింగ్‌ను బలోపేతం చేయనుంది.

## పొగాకు నియంత్రణపై డబ్ల్యూహెచ్ఓ విధానాలపై తీవ్ర చర్చ



2025లో జెనీవాలో జరిగిన ఎఫ్‌సీటీసీ 11వ పార్టీస్ కాన్ఫరెన్స్ (సీఓపీ 11)లో డబ్ల్యూహెచ్ఓ పొగాకు హాని తగ్గింపు విధానాలపై తీవ్ర చర్చ జరిగింది. వైద్యనిపుణులు, శాస్త్రవేత్తలు, టాక్సికాలజీ, ప్రజారోగ్య నిపుణులు 50కుపైగా డబ్ల్యూహెచ్ఓ సోక్రెస్ ఉత్పత్తులను సిగరెట్‌తో సమాన హానికరంగా చూడటంపై ఆందోళన వ్యక్తం చేశారు. కోర్టెన్ సమీక్ష ప్రకారం, స్మోక్‌లెస్ ఉత్పత్తులు నికోటిన్ ప్యాచ్ లేదా గమ్ కంటే అధికంగా వాడేవారికి సహాయపడతాయి. అయితే డబ్ల్యూహెచ్ఓ దీన్ని పొగాకు పరిశ్రమ ఆలోచనగా మాత్రమే చూస్తోంది. ప్రస్తుత బడ్జెట్ సుమారు 1 బిలియన్ డాలర్లు, కానీ అన్ని నికోటిన్ ఉత్పత్తులను నిర్మూలించడానికి %%9 బిలియన్ కావాలని కోరుతోంది, ఇది ఆర్థిక, ఆరోగ్య సంక్షోభ సమయంలో భారంగా ఉంటుంది. సీఓపీ 11లో 9 ఇయు దేశాలు అదనపుమైన నియంత్రణలు, శాస్త్రీయ ఆధారాల లేమి వల్ల అక్రమ వాణిజ్యం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశాయి. నిపుణులు సూచించినట్లు, ప్రజారోగ్యాన్ని రక్షించడానికి, భవిష్యత్తులో గ్లోబల్ హెల్త్ సంక్షోభాలకు సమర్థవంతంగా స్పందించడానికి శాస్త్రీయ ఆధారాలతో సమతుల్య వ్యూహం అవసరం. టొబాకో అత్యంత కీలకమైన దశకు చేరుకుంటుండటంతో, ఇది తక్షణ ఉపాంగంతోంది.

AU SMALL FINANCE BANK
Registered Office:19-A Dhuleshwar Garden, Jaipur, Rajasthan, India, 302001.
www.aubank.in

LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS

The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from AU Small Finance Bank Limited ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on 8 January 2026 between 11:00 AM – 3:00 PM (Time) at below mentioned branches according to the mode specified therein. In the case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the above auction, the bank reserves its right to conduct another auction without prior intimation.

E-Auction Branch Details (E-auction will be conducted by using Weblink - https://gold.samil.in)

MAHABUBABAD -25660000230723 25660000296647|KOTHAGUDEM -25660000243108 25660000280307|PARKAL -25660000246033 25660000263120|VEMULAWADA - 25660000269739 25660000285148 25660000293133 25660000300852|JAGTIAL - 25660000274869 25660000275407|MANTHANI -25660000278282|KODAD -25660000287345 25660000297625|JANGAON -25660000278495|MIRIYALGUDA -25660000293513|SIDDIPET - 25660000293573|HUZURABAD -25660000299682|KARIMNAGAR -25660000303116

Note: The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.

Sd/-
Manager
AU Small Finance Bank Limited




# దేశ ఐక్యతకు చిహ్నం 'వందేమాతరం

● వందేమాతరం 150 ఏళ్ల ఉత్సవాలపై లోక్‌సభలో చర్చ ● లోక్‌సభలో చర్చను ప్రారంభించిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ : వందేమాతరం కేవలం రాజకీయ స్వేచ్ఛ కోసం జరిపిన మంత్రం కాదని, భరత మాతను వలసవాద అవశేషాల నుంచి విముక్తి చేయడానికి రూపొందించిన పవిత్ర యుద్ధ నినాదమని ప్రధాని మోదీ అన్నారు. వందేమాతరం 150 ఏళ్ల ఉత్సవాలపై లోక్‌సభలో మోదీ చర్చ ప్రారంభించిన ఆయన, ఏదాది పొడవునా వందేమాతరం వేడుకలు జరుపుకొంటున్నట్లు వివరించారు. ఇవాళ్టి చర్చలు భవిష్యత్ తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయన్న ప్రధాని, స్వాతంత్ర్య ఉద్యమానికి శక్తి, ప్రేరణను ఇచ్చిన వందేమాతరం 150 ఏళ్ల వేడుకల్లో మనం భాగం కావడం గర్వకారణమన్నారు.

“జాతీయ గేయం వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఏదాది పొడవునా వేడుకలు జరుపుకొంటున్నాం. వందేమాతరం స్వాతంత్ర్య పోరాటంలో భారతీయుల గళం. ఈ చర్చలో పాల్గొనడం నాకు గర్వకారణం. వందేమాతరం స్వాతంత్ర్య పోరాటంలో ప్రేరణ కలిగించింది. వందేమాతరానికి విశిష్ట భారతీక సంకల్పంగా తీసుకున్నాం. 1857 తర్వాత స్వాతంత్ర్య సమరయోధులపై ఒత్తిడి పెంచారు. ఒత్తిడి పెరిగినా వెనక్కి తగ్గకుండా వందేమాతరం రచించారు. స్వాతంత్ర్య ఉద్యమ ప్రతి సమయంలో వందేమాతరం వినిపించింది. దేశ ఐక్యతకు చిహ్నంగా వందేమాతరం నిలిచింది. దేశాన్ని అనేక ముక్కలు చేసేందుకు ఆంగ్లేయులు శతవిధాలా ప్రయత్నించారు. భారత్ అనేక ముక్కలు కాకుండా వందేమాతరం నినాదం సాయం చేసింది. వందేమాతరం నినాదం బ్రిటిష్‌వారికి సింహస్వప్నంగా మారింది. భారత్ నలువైపులా వందేమాతరం నినాదం మారుమోగింది. మాతృభూమి దాస్య శృంఖలాలు తెంచేందుకు కీలకంగా మారింది. వందేమాతరం ఆజాద్ భారత్‌కు విజన్‌గా మారింది. పాలనలో భారతీయుల శక్తి సామర్థ్యాలపై సందేహం వెలిబుచ్చారు. కష్టసమయంలో ప్రజలకు దారిదీపంగా వందేమాతరం నిలిచింది. మనదేశం జ్ఞానం, సమృద్ధికి మారుపేరు. వందేమాతరం గేయం శత్రువుల చెవుల్లో మారుమోగింది.” అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అన్నారు. వందేమాతరం రచించిన సమయంలో భారతదేశంలోని ప్రతి ఇంట్లో బ్రిటిష్ జాతీయ గీతమైన గాడ్ సేవ్ ద క్వీన్‌ను ఆలపించేలా చేయాలని యత్నించారని మోదీ గుర్తుచేశారు. వందేమాతరానికి 50 ఏళ్లప్పుడు దేశం బ్రిటిష్ పాలనలో ఉందని, అది వందేళ్లు పూర్తిచేసుకున్నప్పుడు దేశం ఎమర్జెన్సీలో ఉందని వివరించారు. ఆ విధంగా బెంగాల్ మేథో సంపత్తి దేశానికి ప్రేరణనిచ్చిందన్న మోదీ, బ్రిటిష్ దాన్ని విచ్ఛిన్నం చేయాలనే కుట్రతో విభజించు పాలించు విధానాన్ని తీసుకువచ్చారని తెలిపారు. 1905లో వారు బెంగాల్‌నైతే విభజించారు, కానీ వందేమాతరం ఒక దృఢమైన రాయిలా నిలిచి దేశ ఐక్యతకు స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు. “బంగాల్ ఐక్యతకు వందేమాతర గేయం పాత్ర ఎనలేనిది. వందేమాతరం నినాదం ఉచ్చరించకూడదని నిషేధం విధించారు. నిషేధం, ఆజ్ఞలు పట్టించుకోకుండా ప్రజలు పోరాటం చేశారు. బంగాల్ వీధుల్లో ప్రారంభమైన దేశప్రజల నినాదంగా మారింది. ఆఖరికి చిన్నారులు కూడా వందేమాతర నినాదాలు చేశారు. వందేమాతరం నినాదాలు చేసినందుకు ఆంగ్లేయులు దారుణాలకు ఒడిగట్టారు. దేశంలో అనేకచోట్ల ఉద్యమకారులను కఠినంగా అణచివేశారు. వందేమాతరం



నినాదాలు చేస్తూ ఎందరో ప్రాణాలు అర్పించారు. ఉరిశిక్ష అమలుచేసే ముందు వందేమాతరం నినాదాలు చేశారు.” అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ క్రమంలోనే వందేమాతరం గేయంపై కవితలు చదివి వినిపించారు. వందేమాతర జాతీయ గీతంపైనా కాంగ్రెస్, జవహర్ లాల్ నెహ్రూ దాడి చేశారని మోదీ ఆరోపించారు. వందేమాతరం ముస్లింలను రెచ్చగొట్టేలా ఉందని జవహర్ లాల్ నెహ్రూ భావించారని ప్రధాని అన్నారు.

# థాయ్ లాండ్, కాంబోడియా మధ్య మళ్లీ ఘర్షణలు

## కంబోడియా సరిహద్దులపై థాయ్ లాండ్ వైమానిక దాడులు

న్యూఢిల్లీ : థాయ్‌లాండ్– కాంబోడియా మధ్య మళ్లీ ఘర్షణలు చెలరేగాయి. సోమవారం కంబోడియా దళాలు చేసిన దాడిలో ఒక థాయ్ సైనికుడు మృతిచెందగా అనేకమంది గాయపడ్డారు. ఆగ్రహించిన థాయ్‌లాండ్ సైన్యం కాంబోడియాపై భారీగా వైమానికి దాడులు చేపట్టింది. మిలిటరీ మౌలిక సదుపాయాలు, ఆయుధ డిపోలు, కమాండ్ సెంటర్లు లక్ష్యంగా వైమానిక దాడులు నిర్వహించింది. ముందు దాడి చేసింది మీరంటే మీరని రెండుదేశాలు ఆరోపించుకుంటున్నాయి. సరిహద్దు గ్రామాల ప్రజలను రెండు దేశాల సైన్యాలు ఖాళీ చేయిస్తున్నాయి. మొదట కంబోడియా దళాలు కాల్పులు జరిపినట్లు థాయ్‌లాండ్ సైనిక ప్రతినిధి మేజర్ జనరల్ వింథాయ్ సువారే తెలిపారు. సోమవారం తెల్లవారుజామున ఈ ఘర్షణ మొదలైనట్లు పేర్కొన్నారు. తమ దళాలకు చెందిన ఒక సైనికుడు ప్రాణాలు కోల్పోగా, మరో నలుగురు గాయపడినట్లు చెప్పారు. అలాగే ప్రభావిత ప్రాంతాల నుంచి ప్రజలను తరలిస్తున్నారమని అన్నారు. కంబోడియా కాల్పులు జరిపినందుకే, పోస్టులు, ఆయుధ డిపోలే లక్ష్యంగా థాయ్ సైన్యం వైమానిక దాడులకు దిగిందని పేర్కొన్నారు. మరోవైపు ఈ వాదనను కంబోడియా రక్షణ మంత్రిత్వశాఖ తోసిపుచ్చింది. థాయ్ సైన్యమే మొదట కంబోడియా దళాలపై దాడి చేసిందని తెలిపింది. తొలుత ప్రేహ్ విహియార్ ప్రావిన్స్‌లో కాల్పులు జరిపినట్లు పేర్కొంది. శాంతి, స్థిరత్వానికి ముప్పు కలిగించే అన్ని కార్యకలాపాలను థాయ్లాండ్ వెంటనే ఆపాలని కోరింది. వెంటనే కవ్వింపు చర్యలు ఆపివేసి సరిహద్దుల్లో శాంతిస్థిరత్వానికి కట్టుబడి ఉందామని పిలుపునిచ్చింది. జూలైలో థాయ్‌లాండ్–కాంబోడియా మధ్య జరిగిన ఐదు రోజుల మినీ వార్‌లో డజన్ల సంఖ్యలో సైనికులు, పౌరులు మృతిచెందారు. పరిస్థితి చేయి దాటుతుండటంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జోక్యం చేసుకుని రెండు దేశాల ప్రభుత్వాలను సంధికి ఒప్పించారు. అక్టోబర్‌లో సంధి ఒప్పందం అమల్లోకి వచ్చింది. కొద్ది నెలలకే మళ్లీ ఘర్షణలు జరగడం గమనార్హం. ట్రంప్ ఆపినట్లు చెప్పుకొనే 8 యుద్ధాల్లో థాయ్–కంబోడియా ఘర్షణ కూడా ఒకటి.

**ఏమిటీ థాయ్–కంబోడియా వివాదం**

వాస్తవానికి ఈ ఘర్షణలకు సరిహద్దు వివాదాలే కారణమని చెబుతున్నారు. కానీ సరిహద్దుల్లోని హిందూ దేవాలయాల కోసం ఇరుదేశాలు ఎన్నో ఏళ్లుగా కొట్టుకుంటున్నాయి. ప్రధానంగా ప్రముఖ ఆలయాలు ఉన్న ప్రీహ్ విహార్, ట మోన్ థోమ్, ట మ్యూన్ థోమ్ ఉన్న పర్వతాలు, అరణ్యాలు కలగలిసిన ప్రాంతాల కోసం దశాబ్దలుగా ఇరుదేశాల మధ్య తీవ్ర పోరాటం జరుగుతోంది. ఈ ఆలయాల్లో శివలింగం, సంస్కృత లిపిలో శాసనాలు, హిందూ దేవతల చిత్రాలు ఉన్నాయి. థాయిలాండ్, కంబోడియా మధ్య 508 మైళ్ల సరిహద్దు ఉంది. దీనిలో అత్యధిక భాగాన్ని ఫ్రాన్స్ పాలన కింద ఉన్నప్పుడే గుర్తించారు. రెండు దేశాలు శాంతియుతంగా కలిసి ఉంటున్నప్పటికీ, సరిహద్దుల్లో మాత్రం తరచూ ఘర్షణలతో జరుగుతూనే ఉన్నాయి. వీటిల్లో 9వ శతాబ్దానికి చెందిన ప్రీహ్ విహర్ కీలకమైంది. ఈ శివాలయాన్ని ఖెమర్ పాలకులు నిర్మించారు. డాంగ్రెక్ పర్వతాల శిఖరం థాయ్‌లాండ్‌కు అత్యంత సమీపంలో ఉంటుంది. ఈ ఆలయం కంబోడియాకు చెందుతుందని 1962లో అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. దానిని థాయ్‌లాండ్ అంగీకరించింది. కానీ, ఆ దేవాలయం కేంద్రంగా స్థానిక సెంటిమెంట్లు వల్ల తరచూవివాదాలకు కారణమవుతున్నాయి. కంబోడియా విజ్ఞప్తి మేరకు 2008లో ఈ ఆలయాన్ని



యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించింది. దీనిని థాయ్‌లాండ్ తీవ్రంగా వ్యతిరేకించింది. కంబోడియా నాడు చూపిన మ్యాప్‌లో 4.6 చదరపు మైళ్లను ఆక్రమించుకొన్నట్లు పేర్కొంది. అటు థాయ్‌లాండ్ దేశ పరిధిలోని సురిన్ ప్రావిన్స్‌లోని ట మోన్ థోమ్, ట మ్యూన్ థోమ్ ప్రాంతాలు కూడా ఇరుదేశాల మధ్య వివాదాస్పద ప్రదేశాలుగా ఉన్నాయి. థాయ్‌లాండ్ సురిన్ ప్రావిన్సులోని ప్రసాత్ ట మోన్ థోమ్ అనే మరో శివాలయం కోసం కూడా రెండు దేశాలు గొడవ పడుతున్నాయి. చారిత్రక ఆధారాల ప్రకారం ఈ శివాలయం తమకే చెందుతుందని కంబోడియా వాదిస్తోంది. అందుకు థాయ్‌లాండ్ అంగీకరించట్లేదు. శిథిలావస్థకు చేరిన ఈ ఆలయాలు రెండు దేశాల మధ్య వివాదంతో మరోసారి తెరపైకి వచ్చాయి.




# అంతర్గత ప్రణాళికల వల్లే ఇండిగో సంక్షోభం

● ప్రయాణికుల భద్రతపై ఎలాంటి రాజీపడబోమని స్పష్టం ● రాజ్యసభలో రామ్మోహన్ నాయుడు

న్యూఢిల్లీ : సిబ్బంది రోస్టింగ్, అంతర్గత ప్రణాళికల్లో లోపాల వల్లే ఇండిగో సంక్షోభం తలెత్తినట్టు పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ప్రయాణికులపై భద్రతపై ఎలాంటి రాజీపడబోమని స్పష్టం చేశారు. ఇండిగో సంక్షోభంపై రాజ్యసభ సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు కేంద్రమంత్రి ఈ మేరకు సమాధానం ఇచ్చారు. విమానయాన సిబ్బంది పని గంటలపై పరిమితులకు సంబంధించిన నిబంధనలను ఇండిగో సరిగా అమలుచేయకపోవడమే సర్వీసుల రద్దుకు దారితీసిందని వెల్లడించారు. ఏవియేషన్ మేనేజ్మెంట్ సిస్టమ్ సాఫ్ట్వేర్ ఈ అంతరాయాలకు కారణం కాదని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఎయిర్లైన్తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. ప్రయాణికులు ఎదుర్కొంటున్న తీవ్ర అంతరాయానికి చింతిస్తున్నట్టు చెప్పారు. భవిష్యత్తులో ఏ ఇతర ఎయిర్లైన్స్ నుంచి ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టనున్నట్లు రామ్మోహన్నాయుడు పేర్కొన్నారు.

ఎఫ్డీటీఎల్ నిబంధనల వల్ల ఈ పరిస్థితి వచ్చిందన్న ఆరోపణలపై కూడా రామ్మోహన్ నాయుడు స్పందించారు. ఇండిగోతో పాటు ఇత విమానయాన సంస్థలను సంప్రదించిన తర్వాతే ఎఫ్డీటీఎల్ నిబంధనలపై నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. భారతదేశంలో కొత్త విమానయాన సంస్థ ప్రారంభం కావడానికి ఇదే మంచి తరుణమని, పోటీ సంస్థలు ఏర్పాటయ్యేలా చర్చలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ రోజు పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాగానే ఇండిగో సంక్షోభంపై చర్చ జరపాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే రాజ్యసభలో మంత్రి స్పందన వచ్చింది. ”ఇండిగో సంక్షోభం ఏ.ఎం.ఎస్.ఎస్కు సంబంధించినది కాదు. ఇండిగో అంతర్గత ప్రణాళికలు, సిబ్బంది రోస్టరింగ్ వ్యవస్థలో లోపాల వల్లే ఈ వ్యవహారం జరిగింది. 2025 నవంబర్ ఒకటో తేదీన కొత్త ఎఫ్డీఎల్ నిబంధనలు తీసుకువచ్చాం. ఇండిగోతో మాత్రమే కాకుండా ఈ రంగంలో ఇతర ఎయిర్లైన్స్ను కూడా సంప్రదించి నిర్ణయం తీసుకున్నాం. ఎఫ్డీఎల్ గురించి వారితో సంప్రదించినప్పుడు భద్రత అనేది అత్యంత ముఖ్యమని అందులో ఎటువంటి నిర్లక్ష్యంపై సహించబోమని చెప్పాం. సిబ్బంది గురించి జాగ్రత్త తీసుకుంటాం. పైలెట్ల గురించి జాగ్రత్త తీసుకుంటాం, పూర్తి వ్యవస్థ గురించి జగ్రత్త తీసుకుంటాం, అలాగే ప్రయాణికుల జాగ్రత్తగా చూసుకుంటాం. ఎఫ్డీటీఎల్ ప్రవేశ పెట్టిన తర్వాత ఒక నెల ఆపరేషన్స్ జరిగాయి. ప్రస్తుత పరిస్థితి ఎఫ్డీటీ ఎల్ వల్ల వచ్చిందన్న ఆరోపణల నేపథ్యంలో ఇది చెబుతున్నా. సిబ్బందిని, రోస్టర్ రోజువారి కార్యక్రమాలకు ఇండిగో పాటించాల్సి ఉంది. నవంర్ ఒటిన ఇండిగోతో సమావేశమయ్యాం. ఆ సమయంలో వారికి అనుమాలు ఉన్న అంశాలపై స్పష్టతనిచ్చాం. అయితే వారు ఈ సమస్య గురించి లేవనెత్తలేదు. అంతా సాధారణంగా నడుస్తున్న వేళ ఆకస్మికంగా 3 వ తేదీన ఈ సమస్య తలెత్తింది. ఈ సంక్షోభాన్ని మేం సాధారణంగా తీసుకోవడంలేదు. దీనిపై విచారిస్తున్నాం. భవిష్యత్తులో ఇతర ఎయిర్లైన్స్ నుంచి ఇలాంటివి పునరావృతం కాకుండా మా చర్యలు ఉండనున్నాయి.”

**రామ్మోహన్ నాయుడు, పౌర విమానయాన శాఖ మంత్రి**

అంతకుముందే ఇండిగో వ్యవహారంపై కేంద్రం ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. సేవల్లో అంతరాయానికి గల కారణాలను విచారణ చేపట్టింది. బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. మొత్తం నలుగురు సభ్యులతో కూడిన కమిటీని పౌర విమానయాన శాఖ ఏర్పాటుచేసింది.

ఈ కమిటీలో డీజీసీఏ జాయింట్ డైరెక్టర్ సంజయ్ కె.బ్రహ్మనే, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అమిత్ గుప్తా, సీనియర్ ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్స్పెక్టర్ కెప్టెన్ కపిల్ మాన్లిక్, ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్స్పెక్టర్ లోకేష్ రాంపాల్ సభ్యులుగా ఉన్నారు. వీరు భవిష్యత్తులో ఎలాంటి అంతరాయాలు చోటుచేసుకోకుండా కొన్ని సిఫార్సులు కూడా చేయనున్నారు.

# సామాన్యుల ఎయిర్ లైన్ 'ఇండిగో'కు గడ్డుకాలం

● రెండు కంపెనీల గుత్తాధిపత్యమే ప్రధాన సవాల్? ● భారత విమానయాన మార్కెట్‌పై రెండు కంపెనీల గుత్తాధిపత్యం

●ఎక్కువ విమానయాన సంస్థలుంటే ఈ పరిస్థితి రాదంటున్న నిపుణులు

న్యూఢిల్లీ : భారత్లోని అతిపెద్ద విమానయాన సంస్థ 'ఇండిగో' ఇప్పుడు కష్టకాలాన్ని చూస్తోంది. గత వారం రోజుల వ్యవధిలోనే దాదాపు 2వేలకుపైగా విమాన సర్వీసులను రద్దు చేసింది. గతవారం వ్యవధిలో (ఆదివారం నాటికి) రూ.613 కోట్లు విలువైన ఫ్లైట్ టికెట్ ఛార్జీలను కస్టమర్లకు ఇండిగో రీఫండ్ చేయాల్సి వచ్చింది. దీంతో అది ఏళ్ల తరబడి శ్రమించి పెంచుకున్న బ్రాండ్ ఇమేజీ మసకబారింది. అనతి కాలంలోనే వాయు వేగంతో ఎదిగిన ఇండిగోలో ఈ సంక్షోభం ఎందుకు ఏర్పడింది? దీని ప్రభావం భారత విమానయాన పరిశ్రమపై ఎంతమేరకు ఉంటుంది? మన దేశ విమానయాన మార్కెట్లో 92శాతం వాటా కేవలం రెండు కంపెనీల (ఇండిగో, ఎయిర్ ఇండియా) చేతిలో ఉండటం ప్రతికూల అంశమా? ఈ కథనంలో చూద్దాం.

ఇండిగో : ఇంతింతై వటుడింతై : భారతీయ వ్యాపారవేత్తలు రాకేశ్ గంగ్వాల్, రాహుల్ భాటియా 2006 ఆగస్టు 4న ఇండిగో విమాన సర్వీసులను ప్రారంభించారు. ఇది సామాన్యుల విమానయాన కంపెనీగా పేరును సంపాదించుకుంది. తక్కువ ఛార్జీలతో, సకాలంలో రాకపోకలు సాగించే విమాన సర్వీసులను అందిస్తుందనే ఖ్యాతిని ఇండిగో గడించింది. “స్లిప్పర్స్ ధరించిన వాళ్లనూ విమానాల్లో చూసే రోజులు రావాలి” అని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గతంలో చాలాసార్లు చెప్పారు. ఆయన విజన్కు అనుగుణంగా నడిచిన భారతీయ విమానయాన సంస్థగా ఇండిగో నిలిచింది.'ఇంతింతై వటుడింతై' అన్నట్లుగా శరవేగంగా ఎదుగుతూ 2012 డిసెంబరు నాటికి భారత విమానయాన మార్కెట్లో మెజారిటీ వాటాను ఇది హస్తగతం చేసుకుంది. ఇప్పటికీ మన దేశ విమానయాన మార్కెట్లో 65 శాతం వాటా ఇండిగో చేతిలోనే ఉంది. ఇండిగో వద్ద ఇప్పుడు 400కుపైగా విమానాలు ఉన్నాయి. వీటిలో ఎక్కువ భాగం ఎయిర్బస్ ఏ320, పీఏ ఏఏ320 విమానాలే. ప్రతిరోజూ దాదాపు 2వేలకుపైగా విమాన సర్వీసుల ద్వారా ఇంచుమించు 3.80 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందిస్తోంది. 2024లో దాదాపు 17.4 కోట్ల మంది ప్రయాణికులు ఇండిగో విమానాల ద్వారా దేశంలోని నగరాలకు, విదేశాలకు ప్రయాణించారు. 2023తో పోలిస్తే 2024లో ఇండిగోకు ప్యాసింజర్ల తాకిడి 10 శాతం మేర పెరిగింది.

పైలట్ల పనిగంటల వ్యవహారం వల్లే సంక్షోభం : 'సమయపాలన'కు ఇండిగో టాప్ ప్రయారిటీ ఇస్తుంది. 2011లో ఇండిగో ఇచ్చిన ఒక వీడియో యాడ్లో పైలట్లు, ఇతర సిబ్బంది కలిసి ఒక విషయాన్ని చెబుతారు. “మాతో కలిసి ప్రయాణించిన ప్రతిసారీ, మీరు సకాలంలో గమ్యస్థానంలో ల్యాండ్ అవుతారని మేం నిర్ధారిస్తున్నాం” అని అందులో వారు చెప్పుకొచ్చారు. 2025 జూలై నాటికి కూడా భారత్లోని 6 ప్రధాన విమానాశ్రయాల్లో ఇండిగో రాకపోకల వేళలు సగటున 91.4 శాతం మేర సకాలంలోనే జరగడం విశేషం. అయితే, గత శుక్రవారం రోజు(డిసెంబరు 5న) ఇండిగో రాకపోకల వేళలు సగటున 3.7 శాతానికి పడిపోవడం గమనార్హం. పైలట్ల కొరత కారణంగా గత వారం రోజుల వ్యవధిలో దాదాపు 2వేల విమాన సర్వీసులను అది రద్దు చేసింది. విమానయాన సంస్థల పైలట్ల పని గంటలపై నిర్దిష్ట పరిమితులు విధిస్తూ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) జారీ చేసిన నూతన మార్గదర్శకాలను సకాలంలో అమల్లోకి తేవడంలో ఇండిగో తడబడుతోంది. దీనివల్లే గత వారం రోజులుగా విమాన సర్వీసులను పెద్దసంఖ్యలో రద్దు చేసింది. ఇండిగో విమాన సర్వీసుల రద్దు పర్వాన్ని ఆపేందుకు కేంద్ర విమానయాన శాఖ రంగంలోకి దిగి, పైలట్ల పని గంటల నిబంధన అమలులో తాత్కాలిక సడలింపును ఇచ్చింది. దీని ఫలితంగా శనివారం(డిసెంబరు 6) నుంచి ఇండిగో విమాన సర్వీసుల సంఖ్య క్రమంగా పెరగడం ఆరంభమైంది. ఇక నుంచి ప్రతిరోజు 1,650కిపైగా విమాన సర్వీసులను నడపడానికి సిద్ధంగా ఉన్నామని ఆదివారం ఇండిగో ప్రకటించింది. బుధవారం నాటికి తమ కార్యకలాపాలు పూర్వస్థితికి చేరుకుంటాయనే విశ్వాసాన్ని వ్యక్తం చేసింది.

ఇండిగో ఆదాయం, లాభంపై ఎఫెక్ట్?

ఇండిగో చరిత్రలో ఇది అత్యంత అత్యల్ప స్థాయిగా కనిపిస్తోందని స్వయంగా ఆ కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఒకరు ఓ వార్తాసంస్థతో చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఇండిగో ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని 2022లో అమెరికాలోని 'సౌత్వెస్ట్ ఎయిర్లైన్స్' ఎదుర్కొన్న సంక్షోభంతో మార్కెట్ పరిశీలకులు పోల్చి చూస్తున్నారు. ఆ ఏడాది 'సౌత్వెస్ట్ ఎయిర్లైన్స్'కు చెందిన 16,900 విమాన సర్వీసులు రద్దవడంతో, దాదాపు 20 లక్షల మందికిపైగా ప్రయాణికులు అసౌకర్యానికి గురయ్యారు. దీంతో 'సౌత్వెస్ట్ ఎయిర్లైన్స్'కు దాదాపు రూ.3,600 కోట్ల నష్టం జరిగింది. ఇప్పుడు తమ వల్ల ప్రయాణికులకు కలుగుతున్న అసౌకర్యానికి ఇండిగో పదేపదే క్షమాపణలు చెబుతోంది. కానీ కంపెనీకి జరుగుతున్న ఆర్థిక నష్టం వివరాలను వెల్లడించడం లేదు. 2024 ఆర్థిక సంవత్సరంలో ఇండిగోకు దాదాపు




రూ.81వేల కోట్ల ఆదాయం, రూ.7వేల కోట్ల లాభాలు వచ్చాయి. ఈసారి విమాన సర్వీసుల రద్దు సంక్షోభం వల్ల ఇండిగో ఆదాయం, లాభం తగ్గిపోయే అవకాశాలు ఉన్నాయని పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

రెండు కంపెనీలదే గుత్తాధిపత్యం – ప్రధాన సవాల్ అదేనా?

భారత్లో గత కొన్నేళ్లలో విమానాశ్రయాల సంఖ్య పెరిగింది. విమాన సర్వీసుల సంఖ్య కూడా బాగానే పెరిగింది. కానీ విమానయాన సంస్థల సంఖ్య అంతగా పెరగలేదు. ప్రస్తుతం భారత విమానయాన మార్కెట్లోని 92శాతం వాటా కేవలం ఇండిగో, ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ల చేతిలో ఉంది. అంటే 2 పెద్ద కంపెనీలే ఈ రంగాన్ని ఏలుతున్నాయి. ప్రత్యేకించి భారత్లోని చిన్న పట్టణాలను అనుసంధానించే విమానయాన సర్వీసుల విభాగంలో ఇండిగో రారాజుగా వెలుగొందుతోంది. ప్రస్తుతం విమాన సర్వీసులు, విమానయాన సంస్థలు, విమానాల ఇంధనంపై భారీగా పన్నులు ఉన్నాయి. ఈ పన్నులను తగ్గించి, విమానయాన రంగంలో సరళీకృత విధానాలను తీసుకొస్తేనే కొత్త విమానయాన సర్వీసులు మొదలయ్యే అవకాశం ఉంటుందని పరిశ్రమ నిపుణులు అంటున్నారు. వీలైనన్ని ఎక్కువ విమానయాన సంస్థలు అందుబాటులో ఉంటే, ఏదైనా ఒక కంపెనీకి చెందిన విమాన సర్వీసులు అకస్మాత్తుగా రద్దయినా విమానయాన రంగంపై పెద్దగా ప్రతికూల ప్రభావం పడదని చెబుతున్నారు. ఏదైనా ఒక కంపెనీకి చెందిన సైతం ప్రయాణికులకు అందుబాటులోకి వస్తుందని పేర్కొంటున్నారు.



# బంగాల్ ఎన్నికల కోసమే వందేమాతరంపై చర్చ

బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం బలవంతంగా వందే మాతరంపై చర్చను తీసుకొచ్చిందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఆరోపించారు. వందేమాతరం గేయంపై చర్చలో పాల్గొన్న ఆమె జాతీయ గేయంపై చర్చించాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన, దేశం కోసం త్యాగాలు చేసిన సమరయోధులపై కొత్త ఆరోపణలు చేసేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆమె అన్నారు. జాతీయ గేయంపైనా రాజకీయాలు చేయటం సరికాదని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం నెహ్రూ ఎన్నోసార్లు జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. వర్తమానం, భవిష్యత్తు గురించి చెప్పుకునేందుకు ఏమీ లేక నరేంద్ర మోదీ గతాన్ని తవ్వుతున్నారని దుయ్యబట్టారు. ఉపాధి, ఉద్యోగాలు లేక యువత నిరాశలో ఉన్నారని ప్రియాంక తెలిపారు.”వందే మాతరం జాతీయ గేయం, దానిపై చర్చ ఎందుకు? రెండు కారణాల వల్ల ఈ చర్చ జరుగుతోంది. మొదటి కారణం త్వరలో బంగాల్లో అసెంబ్లీ ఎన్నికలు రానున్నాయి. అందులో తన పాత్ర గురించి ప్రధాని మోదీ చెప్పాలనుకుంటున్నారు. రెండో కారణం స్వాతంత్ర్యం కోసం పోరాడిన, దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన వారిపై కొత్త ఆరోపణలను చేయాలని ప్రయత్నిస్తున్నారు. తద్వారా ప్రజలకు సంబంధించిన ముఖ్యమైన సమస్యల నుంచి దేశ దృష్టిని మరల్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. నిజం ఏంటంటే? గతంలో ఉన్నట్లు ప్రధాని మోదీ ఇప్పుడు లేరు. ఆయన(మోదీ) ఆత్మవిశ్వాసం సన్నగిల్లుతోంది. ఆయన విధానాలు దేశాన్ని బలహీనపరుస్తున్నాయి. దేశ ప్రజలు సంతోషంగా లేరు. అనేక సమస్యలతో ఆందోళన చెందుతున్నారు. వారి సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపడం లేదు.”

**ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి**

సుభాష్ చంద్ర బోస్కు రాసిన లేఖలో ఏముందంటే ఇంతకు ముందు “వందేమాతరాన్ని జాతీయ గేయంగా ప్రకటిస్తే, అది ముస్లింలను రెచ్చగొట్టవచ్చని సుభాష్ చంద్ర బోస్కు జవహర్లాల్ నెహ్రూ లేఖ రాశారు.

# గ్లోబల్ సౌత్లో భారత్, రష్యా, చైనా దేశాలే కీలకం

● రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్ పర్యటనపై సానుకూలంగా స్పందించిన చైనా ● మూడు దేశాల సంబంధాలు ప్రపంచ శాంతి, స్థిరత్వానికి దోహదపడతాయి ● భారత్, రష్యాతో సంబంధాలు బలోపేతం చేసేందుకు సిద్ధమన్న చైనా



న్యూఢిల్లీ :రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్ పర్యటనపై చైనా సానుకూలంగా స్పందించింది. భారత్, రష్యా, చైనాలు గ్లోబల్ సౌత్లో ముఖ్యమైన భాగమని పేర్కొంది. ఈ మూడు దేశాల మధ్య ఉన్న సంబంధాలు ప్రాంతీయ, ప్రపంచ శాంతి, సుస్థిరత కోసం దోహదపడతాయని వ్యాఖ్యానించింది.'భారత్, రష్యా, చైనాలు అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు. ఇవి గ్లోబల్ సౌత్లో ముఖ్యమైన సభ్యులు' అని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి గువో జియాకున్ సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో అన్నారు. అంతేకాదు గత వారం రష్యా అధ్యక్షుడు పుతిన్, భారత్ పర్యటనకు వచ్చి, ప్రధాని నరేంద్ర మోదీతో సంభాషించడంపై మొదటిసారి సానుకూలంగా స్పందించారు. బీజింగ్తో మాస్కో మధ్య సన్నిహితమైన, బలమైన సంబంధాలు ఉన్నాయి. వీటిని పరిగణనలోకి తీసుకుని పుతిన్ భారత్ పర్యటనను నిశితంగా పరిశీలించామని గువో జియాకున్ అన్నారు. అంతేకాదు రష్యా, భారత్లతో కలిసి పనిచేయడానికి చైనా సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

త్రైపాక్షిక సంబంధాలు?

పుతిన్ భారత్ పర్యటనకు ముందు ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశారు. 'భారత్, చైనాలు తమకు అత్యంత సన్నిహిత మిత్రదేశాలు. మేము ఆ బంధాన్ని ఎంతో విలువైనదిగా భావిస్తాం' అని అన్నారు. అంతేకాదు ఓ భారతీయ ఛానల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో భారత్, చైనా నాయకులు తమ సమస్యలకు పరిష్కారాలను కనుగొనడానికి కట్టుబడి ఉన్నాయని అన్నారు. అయితే ఈ ఇరుదేశాల ద్వైపాక్షిక వ్యవహారాల్లో జోక్యం చేసుకునే హక్కు రష్యాకు లేదని పేర్కొన్నారు. మరోవైపు భారత్, చైనా మధ్య 2020లో 'తూర్పు లద్ధాఖ్ ఘర్షణ' జరిగింది. దీనితో ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతిన్నాయి. కానీ ఇటీవలి కాలంలో ఈ ఘర్షణలు కాస్త తగ్గుముఖం పట్టాయి. ఈ నేపథ్యంలో భారత్తో స్థిరమైన, బలమైన సంబంధాన్ని ఏర్పరుచుకునేందుకు చైనా సిద్ధంగా ఉందని గువో జియాకున్ తెలిపారు.”భారత్, చైనా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను వ్యూహాత్మకంగా, దీర్ఘకాలిక దృక్పథంతో నిర్వహించడానికి చైనా సిద్ధంగా ఉంది. అలాగే ఇరుదేశాలకు, వారి ప్రజలకు ప్రయోజనం చేకూర్చే స్థిరమైన, బలమైన అభివృద్ధిని ప్రోత్సహించడానికి కూడా మేము సిద్ధంగా ఉన్నాం. ఆసియాకు, అంతకు మించి ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం తగిన సహకారం అందించడానికి, భారత్తో కలిసి పనిచేయడానికి చైనా సిద్ధంగా ఉంది” అని గువో జియాకున్ అన్నారు.

ట్రంప్నకు స్ట్రాంగ్ కౌంటర్ :రష్యా నుంచి పెద్ద మొత్తంలో చమురు, గ్యాస్ కొనుగోలు చేసే దేశాల జాబితాలో చైనా అగ్రస్థానంలో ఉందని, దాని వల్ల ఉక్రెయిన్తో యుద్ధం కొనసాగించేందుకు రష్యాకు వీలు అవుతోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోపిస్తూ వస్తున్నారు. దీనిపై చైనా ఘాటుగా స్పందించింది. మాస్కోను శిక్షించడానికి దిగుమతులు నిలిపివేయాలని ట్రంప్ ఇచ్చిన పిలుపును తిరస్కరించింది. కాగా, వ్లాదిమిర్ పుతిన్ డిసెంబర్ 4–5 తేదీల్లో భారతదేశాన్ని సందర్శించారు. 2021 తర్వాత ఆయన భారత్లో చేసిన మొదటి పర్యటన ఇదే కావడం గమనార్హం. ఈ పర్యటన సందర్భంగా రెండు దేశాల మధ్య వాణిజ్య, ఆర్థిక, రక్షణ పరమైన అనేక ఒప్పందాలు కుదిరాయి. ఇరుదేశాలు 2030 నాటికి 100 బిలియన్ డాలర్ల మేర వాణిజ్య పరిమాణాన్ని పెంచుకోవాలని నిర్ణయించాయి.

# నటుడు దిలీప్ నిర్దోషి

## లైంగికదాడి కేసులో కోర్టు సంచలన తీర్పు



తిరువనంతపురం: కేరళలో సంచలనం సృష్టించి, మలయాళ చిత్ర పరిశ్రమను కుదిపేసిన లైంగిక దాడి కేసులో ఎర్నాకులం కోర్టు సోమవారం నాడు సంచలన తీర్పు ఇచ్చింది. నటి అహహరణ, కిడ్నాప్ ఆరోపణలను ఎదుర్కొంటున్న ప్రముఖ మలయాళ నటుడు దిలీప్ ను నిర్దోషిగా ప్రకటించింది. దాదాపు తొమ్మిదేళ్ల పాటు నడిచిన ఈ కేసులో దిలీప్పై ఉన్న ఆరోపణల నుంచి ఆయనకు కోర్టు విముక్తి కల్పించింది. అయితే ఈ కేసులో ఆరుగురిని దోషులుగా కోర్టు నిర్ధారించింది. కోర్టు తీర్పుపై దిలీప్ సంతోషం వ్యక్తం చేశారు. తనపై వచ్చిన ఆరోపణలన్నీ కేవలం తన ఇమేజ్ను, కెరీర్ను దెబ్బ తీసేందుకు జరిగిన కుట్రలో భాగమేనని అన్నారు.

కేరళను కుదిపేసిన కేసు : ఒక ప్రముఖ నటి 2017 ఫిబ్రవరి 17న అపహరణకు గురికావడం, కేరళలోని కొచ్చి సమీపంలో కదులుతున్న కారులో ఆమెపై లైంగిక దాడి జరిగినట్టు ఆరోపణలు రావడం మలయాళ పరిశ్రమను కుదిపేసింది. అప్పట్లో ఆ నటి వయస్సు 20 ఏళ్లు. ఆమె తన ఫిర్యాదులో త్రిసూరు నుంచి కొచ్చి వస్తుండగా వెనుక నుంచి ఒక కారు తమ కారును ఢీకొందని, దీనిపై వాగ్వాదం జరగడంతో ఇద్దరు వ్యక్తులు తన కారులోకి చొరబడి డ్రైవర్ను బెదిరించి, కారును ఆపకుండా నడపాలని ఆదేశాలిచ్చినట్టు చెప్పారు. రెండు గంటల సేపు తనను బందీని చేసి లైంగిక దాడి జరిపినట్టు ఆరోపించారు. ఆ వ్యక్తులు తనను బ్లాక్మెయిల్ చేసేందుకు ఫోటోలు కూడా తీశారని, ఆ తర్వాత కారు దిగి పారిపోయారని తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు జరిపి సునీల్ కుమార్ అలియాస్ పల్సర్ సునిని ప్రధాన నిందితుడిగా గుర్తించారు. ఈ క్రైమ్ వెనుక దిలీప్ ప్రధాన సూత్రధారి అనే ఆరోపణలు వచ్చాయి. దీంతో 2017 జూలై 10న దిలీప్ను అరెస్టు చేశారు. సుమారు మూడు నెలలు కస్టడీలో ఉన్న ఆయన ఆ తర్వాత బెయిల్ పై విడుదలయ్యారు. ఆ తర్వాత ఏడాదికి విచారణ మొదలైంది. కొవిడ్ సహా పలు కారణాలతో కేసు విచారణలో జాప్యం జరిగింది. 261 మంది సాక్ష్యులను విచారించారు. ఎట్టకేలకు సోమవారం నాడు సెషన్స్ జడ్జి హనీ ఎం.వర్గెసే తీర్పునిచ్చారు. కేసులోని 10 మంది నిందితుల్లో ఆరుగురిని దోషులుగా తేల్చారు. దిలీప్ను, మరో ముగ్గురిని నిర్దోషులుగా ప్రకటించారు. దోషులకు పడే శిక్షను వచ్చే శుక్రవారం నాడు కోర్టు ప్రకటించనుంది.

# చైనా వీసా విధానంలో కీలక మార్పులు

● డిసెంబర్ 22న ఆన్లైన్ దరఖాస్తు వ్యవస్థ ప్రారంభం

● ఆన్లైన్ వీసా దరఖాస్తు వ్యవస్థను ప్రారంభించనున్న భారత్లోని చైనా రాయబార కార్యాలయం

బీజింగ్ : వీసా విధానంలో చైనా కీలక మార్పులను తీసుకొచ్చింది. వీసా దరఖాస్తు విధానాన్ని సరళీకృతం చేసింది. ఇందుకోసం ఈనెల 22న ఆన్లైన్ వీసా దరఖాస్తు వ్యవస్థను అధికారికంగా ప్రారంభించనున్నట్లు భారత్లోని చైనా రాయబారి క్సూ ఫైహాంగ్ సోమవారం ప్రకటించారు. ఈ కొత్త వ్యవస్థ ద్వారా చైనా వీసా కోసం దరఖాస్తు చేసుకునేవారు ఇకపై ఆన్లైన్ సదుపాయాన్ని వినియోగించవచ్చు. అవసరమైన దరఖాస్తు పత్రాలను అప్లోడ్ చేయవచ్చు. ఈ మేరకు భారత్లోని చైనా రాయబారి ఫైహాంగ్ ఎక్స్లో ఓ పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు దారులు పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్సైట్ సంప్రదించవచ్చునని భారత్లోని చైనా రాయబారి ఫైహాంగ్ పేర్కొన్నారు. ఇందులో వీసా దరఖాస్తుకు సంబంధించిన.




# దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణది ప్రత్యేకం

● రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని సుముఖంగా ఉన్నారు ● హైదరాబాద్ దేశంలోనే గుర్తింపు ఉన్న ప్రాంతం
● పెట్టుబడులు పెట్టడానికి విదేశీ ప్రముఖులు సైతం సిద్ధం ● కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి





తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్ నగరం అంటేనే సాంకేతికతతో సంప్రదాయం, శాస్త్ర పరిజ్ఞానంతో ఆధ్యాత్మికత, వారసత్వ సంపదతో సృజనాత్మకత కలగలిసి ఉంటాయనీ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మె పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన 2014లోనే మార్పు, పారదర్శకత నినాదంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరించింది. పేదరిక నిర్మూలన, డిజిటల్ సాధికారత, వడివడిగా మౌలికవసతుల కల్పన, రైతుల సంక్షేమం, స్టార్టప్స్ కు ప్రోత్సాహం ఇలా అన్ని రంగాల్లో ముమ్మందుకు సాగిపోతోంది. హైదరాబాద్ కేవలం ఓ రాష్ట్రానికి రాజధాని నగరం కాదు. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిది. ఐటీ హబ్‌గా, ఇన్నొవేషన్ కారిడార్‌గా, ఫార్మాసూటికల్ క్యాపిటల్‌గా, ఏరోస్పేస్ టెక్నాలజీ సెంటర్‌గా వర్ధిల్లుతోంది. ఈ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని మరింత పెంచేందుకు అందరమూ కలిసి కట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. 2047 నాటికి మన దేశం వికసిత భారత్‌గా వెలుగొందాలని తరచూ ప్రధాని మోదీ గారు పిలుపునిస్తూ ఉంటారు. అయితే రాష్ట్రాల కీలక సహకారంతోనే ఈ కల సాకారమవుతుందన్నారు. పరిశ్రమలను, స్టార్టప్స్ ను, టాలెంట్ ను, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే విషయంలో రాష్ట్రాలు పోటీ పడాలి. రాష్ట్రాల మధ్య సుహృద్భావ పోటీతోనే ప్రమాణాలు పెరగడంతో పాటు సంస్కరణలకు వీలు కలుగుతుంది. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందన్నారు. 2014 నుంచి 25 వరకు 748.78 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి. అంతకుముందు దశాబ్దంతో పోలిస్తే ఏకంగా 143 శాతం వృద్ధి నమోదు కావడం విశేషం. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, అవినీతి రహిత పాలన పెరిగింది. దీంతో పెట్టబడిదారుల్లో నమ్మకం పెరిగింది. భారత్‌ను పెట్టుబడులకు సురక్షితమైన దేశంగా అంతర్జాతీయ పెట్టుబడిదారులు భావిస్తున్నారన్నారు. 'ఆత్మ నిర్భర్ భారత్', 'మేకిన్ ఇండియా' ద్వారా భారత్ మొబైల్ ఫోన్ల తయారీ రంగంలో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశంగా అవతరించింది. 2014లో రెండు యూనిట్లు ఉండగా, ఇప్పుడు ఆ సంఖ్య ఏకంగా 300 యూనిట్లకు పెరిగింది. రక్షణ రంగం ఎగుమతులు 2013–14లో రూ.686 కోట్లు ఉండగా, ఇప్పుడు 34 రెట్లు పెరిగి ఏకంగా రూ.23,622 కోట్లకు ఎగబాకాయన్నారు. ఆపరేషనల్ ఎయిర్ పోర్టులు 2014లో 74 ఉండగా, ఇప్పుడు అది రెట్టింపై 160కి పెరిగాయి. రైల్వే క్యాపిటల్ పెట్టుబడులు, మెట్రో నెట్ వర్క్ భారీగా పెరిగాయి. గత పదేళ్లలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉంది. గ్లోబల్ నార్త్, గ్లోబల్ సౌత్ కు మధ్య వారధిగా, పెద్దన్న పాత్ర పోషిస్తోందన్నారు. 2014 నుంచి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పన్నుల, గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిక పథకాలు, కేంద్ర ప్రభుత్వ పథకాల రూపంలో రూ.10 లక్షల కోట్లకు పైగా నిధులను అందించింది. తెలంగాణలో జాతీయ రహదారుల అభివృద్ధికి రూ.1.5 లక్షల కోట్లు కేటాయించి, కారిడార్లు, రహదారుల విస్తరణ, నూతన జాతీయ రహదారులు, ఎకనామిక్ కారిడార్లను కేంద్ర ప్రభుత్వం నిర్మించిందన్నారు. రైల్వే కొత్త లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్ పనులు, ఎలక్ట్రిఫికేషన్, సిగ్నలింగ్ వంటి పనుల కోసం రూ.32 వేల కోట్లు కేటాయించింది. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద తెలంగాణలో రూ.2,500 కోట్లతో 42 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోం ది. రూ.521 కోట్లతో కాజీపేటలో రైల్వే మానుఫ్యాక్చరింగ్ యూనిట్ తొలి దశ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి అని అన్నారు. రామగుండంలో రూ.11 వేల కోట్లతో ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల కొత్త థర్మల్ పవర్ ప్లాంటు నిర్మించాం. మరో 2400 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్లు నిర్మించేందుకు ఎన్టీపీసీ సిద్ధంగా ఉందన్నారు. వరంగల్ లో పీఎం మిత్ర టెక్స్ టైల్ పార్కు ద్వారా లక్ష మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి. రూ.2300 కోట్లతో జహీరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ ను అభివృద్ధి చేస్తున్నాం. ఎయిమ్స్ బీబీనగర్, ఐఐటీ హైదరాబాద్, డీఆర్ డీవో, హెచ్ఏఎల్, బీడీఎల్, మిదాని వంటి ప్రతిష్టాత్మకమైన సంస్థలు హైదరాబాద్ లో ఉన్నాయి. ఇవన్నీ కూడా తెలంగాణను దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు.
ప్రస్తుతం దేశంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఉంది. త్వరలోనే మూడో స్థానానికి ఎగబాకుతుందనడంలో సందేహం లేదు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది. ఈ సదస్సు ద్వారా తెలంగాణకు ముఖ్యంగా హైదరాబాద్ కు మరిన్ని పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు.

## రాజేశ్వర రావు రచనలు
# యువ జర్నలిస్టులకు ఆదర్శం

● మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్ ఆచార్యులు
● కష్టాలు తెలిస్తేనే జీవితంలో సక్సెస్ అవుతాం
● తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కష్టాలు ఉంటేనే నిలదొక్కుకొని, నిచ్చెన మెట్లు ఎక్కగలుగుతామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస రెడ్డి అన్నారు. హైదరాబాద్, బషీర్ దేశోద్ధారక భవన్ వయోధిక పాత్రికేయ సంఘం ఉపాధ్యాక్షుడు ములుగు రాజేశ్వర్ రావు రచించిన 'నేను –బహువచనం', (ఆత్మకథ), 'అధినాయక జయహే' (కవితాసంకలనం) పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి, ప్రత్యేక అతిథిగా (ఉమ్మడి ఎపి) రిటైర్డ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోహన్ కందా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రావు రచించిన పుస్తకాలను మోహన్ కందా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వయోధిక పాత్రికేయ సంఘం అధ్యక్షులు దాసు కేశవరావు అధ్యతక్ష వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జర్నలిజంపై ఆత్మకథలు రాస్తున్నారని,చదువుతున్నారని అన్నారు. వినయ్ కుమార్, రాజేశ్వర్ రావులు తనకు 40 ఏళ్లుగా తెలుసని, వారు కష్టాలు ఎదుర్కొని నిలదొక్కుకున్నారని తెలిపారు. ప్రస్తుత జర్నలిజంలో కొంత పరిస్థితి మెరుగైందని, గతంలో కంటే భిన్నంగా ఉందని అన్నారు. రాజేశ్వర్ రావు ఇన్ని కష్టాలు ఎదుర్కున్నారని తెలియదన్నారు. రాజేశ్వర్ రావు రాసిన ఆత్మకథ నవల మాదిరిగానే ఉందన్నారు. పుస్తకంలో 74వ పేజీ తనకు బాగా నచ్చిందని శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఉన్నత కుటుంబం నుంచే వచ్చిన రాజేశ్వర్ రావు కష్టాల పాలయ్యారన్నారు. రాజేశ్వర్ రావు ఆత్మకథ చదివితే నూతన తరం తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందని సూచించారుయ ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు జి.వల్లీశ్వర్, ఎమ్మెస్కో సంపాదకులు డి.చంద్రశేఖర్ రెడ్డి, సంఘం కార్యదర్శి కె.లక్ష్మణ రావు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనే మా లక్ష్యం

● టీడబ్ల్యూజేఎఫ్ ఏ రాజకీయ పార్టీకి, పత్రికకు అనుబంధం కాదు
● గత రాష్ట్ర, జిల్లా కమిటీలన్నీ రద్దు
● త్వరలో నూతన రాష్ట్ర, జిల్లా కమిటీల ఏర్పాటు
● వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు సాధించేవరకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నిరంతరం పోరాడుతుందని ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య స్పష్టం చేశారు. సోమవారం ఖమ్మంలోని కోణార్క్ హొటల్‌లో సంతోష్ చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సంఘం పనిచేస్తుందని తెలిపారు. టీడబ్ల్యూజేఎఫ్ పట్ల కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మామిడి సోమయ్య తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులను అయోమయానికి గురి చేసేందుకు, సంఘం తమదే అన్నట్లుగా కొందరు మాజీ నాయకులు చేస్తున్న ప్రచారాలను జర్నలిస్టులు నమ్మవద్దని ఆయన పిలుపునిచ్చారు. ఫెడరేషన్‌లోని వ్యవస్థాపక సభ్యులు అన్ని జిల్లాలు తిరుగుతూ సంఘం బలోపేతానికి ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో కూడా సంఘాన్ని బలోపేతం చేయడానికి త్వరలో జిల్లా మహాసభ నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న ప్పటికీ జర్నలిస్టుల ప్రధాన సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. . ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో–కన్వీనర్లు వల్లాల జగన్, జి. వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పి. గోపాల్, పాల్వాయి జానయ్య, రఘురాం, సాదిక్ పాషా, న్యాయ సలహాదారులు పసుపులేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైజింగ్ సమ్మిట్‌లో నెట్ జీరో స్టాల్‌కు భారీ స్పందన

స్వదేశీ విదేశీ సందర్శకుల తాకిడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రైజింగ్ 2047 సమ్మిట్ లో భాగంగా ఎక్స్పోలో ఏర్పాటుచేసిన నెట్ జీరో స్టాల్ కు విశేష ఆదరణ లభిస్తుంది. ఈ స్టాల్ లో ఎలక్ట్రిసిటీ వెహికల్, వేస్ట్ టు ఎనర్జీ, విండ్ పవర్, పంప్డ్ స్టోరేజ్ పవర్ జనరేషన్, బి ఈ ఎస్ ఎస్, సోలార్ ప్యానల్స్ విధానంలో విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ల నమూనాలను ఏర్పాటు చేశారు. వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు, విదేశీ ప్రతినిధులు, పలువురు పారిశ్రామికవేత్తలు స్టాల్ ను సందర్శించి అక్కడ ప్రదర్శిస్తున్న నమూనాలను నిశితంగా పరిశీలించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ల నమూనాలను ప్రదర్శించడం వలన ఈ స్టాల్ అత్యధిక సందర్శకులను ఆకర్షించింది. పంపుడ్ స్టోరేజ్ ప్లాంట్ పనితీరుకు సంబంధించి రియల్ టైం లో ప్రదర్శించడాన్ని పలువురు అభినందించారు. విధిగా దీని గురించి అడిగి తెలుసుకున్నారు. పర్యావరణం పై మరియు గ్రీన్ ఎనర్జీ పై అవగాహన కల్పించడం గురించి నెట్ జీరో క్విజ్ సాఫ్ట్వేర్ కూడా రూపొందించారు. పలువురు సందర్శకులు ఎంతో ఉత్సాహంగా ఈ క్విజ్ లో పాల్గొని నెట్ జీరో సర్టిఫికెట్ ను పొందారు. టీజీ ఎస్‌పీడీసీఎల్ సీఎండి ముషారఫ్ ఫరూఖి ఐఏఎస్, డైరెక్టర్ లు డాక్టర్ నరసింహులు, శివాజీ పలువురు ఇతర అధికారులు సందర్శకులకు ఈ నమూనాల గురించి వివరించారు.

## ఓటు అమ్మేది కాదు
# అధికారం తెచ్చేది

● తెలంగాణలో సర్పంచ్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులనే గెలిపించండి
● ఇది ఓ ఎన్నిక కాదు, ఇది మన స్వాభిమాన పోరాటం ● బీసీ ఇంటలెక్షన్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు పూర్తయిన కాకాగడుస్తున్నా గ్రామాల స్థాయిలో బీసీలు ఎక్కువ జనాభా ఉన్నప్పటికీ బీసీలకు రాజకీయపరంగా న్యాయం జరగకపోవడం దుర దృష్టకరమన్నారు. నాయకత్వం మాత్రం ఇతర వర్గాల చేతుల్లోనే ఉందని ఇప్పుడు బీసీ సమాజం బలంగా గ్రహించాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈసారి జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలు సాధారణ ఎన్నికలు కావన్నారు. ఇవి బీసీలకు నాయకత్వం రావాలా? లేక బీసీలు ఓటుగా మాత్రమే మిగలాలా? అని నిర్ణయించే ఎన్నికలు అని గుర్తు చేశారు ఎందుకు బీసీ సర్పంచ్? గ్రామ పంచాయతీ బడ్జెట్లు ఎవరి చేతుల్లో ఉంటాయో అభివృద్ధి పనుల కాంట్రాక్టులు ఎవరి వద్దకు వెళ్తాయో,గ్రామంలో ఉద్యోగాలు, పథకాలు ఎవరికీ చేరుతాయో సమాజంలో గౌరవం, నిర్ణయం, శక్తి ఎక్కడుంటుందో అది సర్పంచ్ ఎవరు అన్నదే నిర్ణయిస్తుంది.బీసీలు మెజారిటీగా ఉన్న గ్రామాల్లో అధిపత్య కులాలకు నాయకత్వం లభించడం చాలా ఏళ్లగ జరుగుతున్న అన్యాయం. ఇప్పుడు ఆ పరిస్థితి మార్చే సమయం వచ్చింది. అధికారం ఉన్న చోటే గౌరవం ఉంటుంది. అధిపత్య కులాలు ఓటు అడుగుతారు. చేతులు కలుపుతారు. మాటలు చెబుతారు.కానీ ఓటు పొంది కుర్చీ ఎక్కిన తర్వాత బీసీలను /బహుజనులను పట్టించుకునే లేదన్నారు. అందుకే ఈసారి ఓటు డబ్బుకు,సారాకు అమ్ముకునే వస్తువు కాదు, భవిష్యత్తును నిర్ణయించే ఆయుధం అని స్పష్టం చేశారు. ఆధిపత్య కులాలకు వేసే ప్రతి ఓటు మన బానిసత్వము పటిష్టత కు వేసే ఓటే గ్రామాలు బీసీలతో నిండివున్నప్పుడు%ా% సర్పంచ్ కుర్చీలు కూడా బీసీల దే కావాలి
“మన గ్రామంలో మనమే మెజారిటీ కానీ అధికారం మాత్రం మన చేతుల్లో లేదు – ఇది మన తప్పు మనము చేస్తున్న పొరపాటు. అందుకే ఈసారి తెలంగాణా లో సర్పంచ్ అభ్యర్థులుగా బీసీ అభ్యర్థులనే గెలిపించండి. ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ ల సహకారం తో సర్పంచ్ సీట్లు గెలవండి ,బహుజన వాదాన్ని గెలిపించండి .పరస్పరం సహకరించుకోవాలని సూచించారు.గౌరవం – హక్కు హుకుమత్ మన చేతికి తీసుకురండి. బీసీ ఓటు బీసీ అభ్యర్థికే. ఇది ఒక అభ్యర్థిని గెలిపించడం కాదు ం బీసీల రాజకీయ భవిష్యత్తును నిర్మించడం. మన హక్కులు కొరకు ఆధిపత్య కులాలను యాచించ కుండా ఉండాలంటే మన హక్కులు మన చేతుల్లో ఉండాలంటే గ్రామ స్థాయిలోనే నాయకత్వం బీసీలకు / బహుజనులకు రావాలన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ కుంభకోణంపై దర్యాప్తు చేయండి

● హిల్ట్ పాలసీపై విచారణ జరపాలి ● రూ.5 లక్షల కోట్ల కాంగ్రెస్ భూ కుంభకోణం ● ప్రజల ఆస్తిని కాంగ్రెస్ ఏటీఎంగా మారుస్తామంటే ఒప్పుకోము ● సమాధానం ఇవ్వాలని, తెలంగాణ ప్రజల ఆస్తులను కాపాడాలని డిమాండ్ ● పీఎం నరేంద్ర మోడికి ఆర్.కృష్ణయ్య లేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య , ప్రధానమంత్రి నరేంద్ర మోడికి లేఖను రాశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇటీ వల ప్రవేశపెట్టిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్ఫర్మేషన్ పాలసీ (హిల్ట్) ను ఆయన స్వతంత్ర భారతదేశంలో అతిపెద్ద భూ కుంభకోణా లలో ఒకటిగా పేర్కొన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కుడా ఇంట దోపిడీ చేయలేదు. అత్యంత అవినీతితో కూడురున్న అవినీతి పాలసీ పై రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు, అనుమానాలు ఉన్నాయని, రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాల గురించి తెలంగాణ ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. ఈ అవినీతి విధానం కారణంగా అత్యంత విలువైన ప్రభుత్వ భూములను ప్రైవేట్ సంస్థల వాటి అసలు మార్కెట్ విలువలో నామమాత్రపు ధరకే పూర్తిగా సొంతం చేసుకోవడాని వీలు కల్పి స్తుంది. దీనివల్ల తెలంగాణ ప్రజలకు రూ.5 లక్షల కోట్ల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని లేఖలో తెలిపారు. ఒక వైపు ప్రభుత్వ ఆఫీస్ లకు హాస్టళ్లకు, గురుకుల పతశాలలకు కాలేజీలకు స్థలాలు లేక అద్దె భవనాలలో కొనసాగుతున్నాయి. విద్యార్ధుల ఇబ్బందులకు గురువుతున్నారు. ప్రభుత్వ అవకాశాలకు ఉపయోగించాలి తప్ప – అవినీతి అక్రమాలకు పాల్పడరాదని కోరారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని సమగ్ర దర్యాప్తు జరపాలని విజ్ఞప్తి చేశారు.

**నామమాత్ర ధరకే విలువైన భూములు**

హైదరాబాద్ నగరంలోని బాలానగర్, జీడి మెట్ల, సనత్నగర్, ఉప్పల్, మల్లాపూర్, రామచంద్రా పురం, హయత్నగర్ వంటి కీలక క్లస్టర్లలో మునుపటి ప్రభుత్వాలు సుమారు 9,300 ఎకరాల పారిశ్రామిక భూమిని కేటాయించాయని ఆర్. కృష్ణయ్య తన లేఖలో వివరించారు. ఈ భూములను మొదట పారిశ్రామిక వృద్ధి, ఉపాధి కల్పన, దీర్ఘకాలిక ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి అతితకు ధరలకు రాయితీ ఇచ్చారని పేర్కొన్నారు. అయితే, కొత్త హిల్ట్ పాలసీ కింద, పారిశ్రామిక భూములను కలిగి ఉన్నవారు ఇప్పుడు ఆ భూములను వాణిజ్య లేదా నివాస జోన్ లుగా మార్చుకోవడానికి ఎస్ఆర్వో (సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం) విలువలో కేవలం 30 శాతం మాత్రమే చెల్లిస్తే చాలు అని ఆయన ఆరోపించారు. ప్రస్తుత మార్కెట్ ధరలు చాలా రెట్లు ఎక్కువగా ఉన్న ప్పటికీ, తక్కువ ఖర్చుతో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిం చేందుకు చూస్తున్నారని ఆర్. కృష్ణయ్య ఆరోపించారు. వేల కోట్ల విలువైన ఆస్తుల మార్పిడికి 45 రోజుల్లో ఫాస్ట్ ట్రాక్ ఆమోదాలు ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయం పై ఆర్. కృష్ణయ్య సందేహాలు వ్యక్తం చేశారు. ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) వెలుపలికి కాలుష్య పరిశ్రమలను తరలించడం పేరుతో తప్పుడు దారిలో లక్షల కోట్ల తెలంగాణ సంపదను దోచుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా ప్లాన్ వేసిందన్నారు. పరిశ్రమల తరలింపు ప్రధాన లక్ష్యమైతే, ఇది ఒక పాలసీ నిర్ణ యంగా ఉండాలి. కానీ పూర్తి స్వచ్ఛందంగా నచ్చిన వారు మాత్రమే దరఖాస్తు చేయాలనడం, ఒక్కొక్క దరఖాస్తు వారీగా ప్రత్యేకంగా ప్రభుత్వం భూముల ట్రాన్స్ఫర్ కి ఆమోదం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణ యించడం, ప్రస్తుతం ఉన్న పరిశ్రమల తరలింపుకు ఎలాంటి గడవు నిర్ధారించకపోవడం, అసలు పరిశ్ర మలు తరలి వెళ్తాయా లేదా అన్న అంశాన్ని ప్రకటిం చకపోవడం వంటి లోపభూహిష్టమైన అంశాలు ఈ పాలసీలో ఉన్నాయన్నారు. తరలించాలనుకునే పరి శ్రమలకు ప్రత్యామ్నాయ స్థలాలను ఈ విధానం పరి గణనలోకి తీసుకోకపోవడం వంటి లోపాలు పాలసీలో ఉన్నాయని ఆర్. కృష్ణయ్య లేఖలో ప్రస్తావిం చారు.

**అధికార పార్టీ నేతలకు, సన్నిహితులకు మాత్రమే లాభం**

ఈ విధానం “కొద్దిమంది అధికార నాయ కులు, పలుకుబడి గల రియల్ ఎస్టేట్ గ్రూపులు, సీఎంకు చ–సన్నిహితంగా ఉన్న రియల్ ఎస్టేట్ వ్యాపా రవేత్తలకు, కుటుంబంలోని వ్యక్తులకు ప్రయోజనం చేకూర్చే విధంగా నామమాత్రపు ధరకు రాజధాని నగరంలోని అత్యంత విలువైన భూములను పొంద డానికి రూపొందించిన పాలసీ అన్నారు. ఇదొక బహిరంగ దోపిడీ తమ ప్రభుత్వం భూ వినియోగ మార్పిడికి పారిశ్రామిక యూనిట్లు ఎస్ఆర్ వో విలువలో 100 నుంచి 200 శాతం చెల్లించాలని కఠినమైన నిబంధ నలను అమలు చేసిందని ఆర్. కృష్ణయ్య పేర్కొన్నారు. రాష్ట్ర ఖజానాకు సరైన పరిహారం అందేలా చూసు కుందని వివరించారు. కానీ, సీఎం రేవంత్ రెడ్డి ఈ నిబంధనలు తొలగించి, తెలంగాణను కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీ నేతల అనుచరులకు ఏటీఎం గా మార్చేశారన్నారు. అతిపెద్ద 5 లక్షల కోట్ల భూ కుంబ కోణంపై విచారణ జరిపి దీనిని అరికట్టాలని కోరారు. ప్రధానమంత్రికి రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు.

## రిజర్వేషన్ల తగ్గింపుపై
# యూనివర్సిటీల్లో ర్యాలీ

పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి వేముల రామకృష్ణ డిమాండ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలోని కదం తొక్కిన యూనివర్సిటీలలో రిజర్వేషన్లు తగ్గించడాన్ని ఖండిస్తూ, విద్యార్థులు ఉద్యోగులు నల్ల కండువాలతో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ, హార్టికల్చర్, వెటర్నరీ యూనివర్సిటీల విద్యార్థులు, టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది తెలంగాణ విద్యార్థి జేఏసీ నేతృత్వంలో ర్యాలీ నిర్వహించారు.
ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్, తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ మాట్లాడుతూ, “పార్లమెంటులో తక్షణమే బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి. రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలి. 42 శాతం రిజర్వేషన్ల కోసం ఆత్మబలిదానం చేసిన సాయి ఈశ్వర చారి స్ఫూర్తిగా ఈ పోరాటం కొనసాగుతుంది” అని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని 12,735 గ్రామపంచాయతీల్లో కేవలం 2,176 బీసీ రిజర్వేషన్లు మాత్రమే కల్పించడం అన్యాయం అని విమర్శించారు. “79 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో బీసీలకు సర్పంచి, వార్డు మెంబర్ పదవులు రావద్దా? పన్నులు చెల్లించే సామాజిక వర్గాలపై ఇలాంటి వివక్ష ఎందుకు?” అని ప్రశ్నించారు. జీవో 46ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి దశరథ్, కృష్ణ, సంతోష్, జనార్ధన్, నాగరాణి, రజినీకాంత్, విద్యార్థి నాయకులు లోకేష్, శివరాం, కవి రాజు, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ హాస్పిటల్స్‌దే హవా

● తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ● వందపడకల ఆస్పత్రి ఒక్కటి కూడా లేదెందుకు?
● కీసర లోనూ అదే పరిస్థితి కనిపిస్తుందని మాజీ మంత్రి మల్లారెడ్డిపై విమర్శ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి టార్గెట్‌గా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 32 లక్షల మంది ఉన్న మల్కాజిగిరిలో ఒక్క వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి లేదని , ఇక్కడి ఎంఎల్ఏ, మాజీ మంత్రి ఎక్కడున్నారని ఆమె వ్యాఖ్యానించారు. హైదరాబాద్ పక్కనే ఉన్న మల్కాజ్ గిరి జిల్లాలో 32 లక్షల మంది ఉన్నారని కానీ ఒక్క ఆస్పత్రి కూడా లేకపోవడంతో ప్రైవేటు మెడికల్ కాలేజీలు, ఆస్పత్రులు రాజ్యం ఏలుతున్నాయని అన్నారు. మేడ్చల్ జిల్లా పర్యటనలో భాగంగా కూకట్ పల్లి వై జంక్షన్ లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసిన అనంతరం కవిత మాట్లాడారు. ఏడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని, కొన్ని సబ్ సెంటర్లు ఉన్నాయని అన్నారు. కానీ వందపడకల ఆస్పత్రి ఒక్కటి కూడా లేదని అన్నారు. దీంతో ప్రజలంతా ప్రైవేటుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. సర్జరీలు అయితే గాంధీ ఆస్పత్రికి పంపిస్తున్నారని చెప్పారు. జవహర్ నగర్, కేబీహెచ్ బీ ప్రాంతాల నుండి గాంధీకి రిఫర్ చేస్తున్నారని మండిపడ్డారు. కీసర లోనూ అదే పరిస్థితి కనిపిస్తుందని విమర్శించారు. గర్భిణీలు చాలా దూరం నుండి వచ్చేవారు గంట, రెండు గంటలు ప్రయాణం చేయాలంటే ప్రాణం పోయే పరిస్థితిలో ఉన్నారని చెప్పారు. మేడ్చల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ ప్రజలు ఎక్కువగా ఉన్నారని కానీ ఆస్పత్రి లేదన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఓ ఆస్పత్రిని నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్ కు కూకట్ పల్లి కామధేనువుగా మారిందన్నారు. ఇక్కడ 2 వేల కోట్ల రూపాయల విలువైన భూములను ప్రభుత్వం అమ్మిందన్నారు. కానీ కూకట్ పల్లి నియోజకవర్గం కోసం కనీసం రూపాయి కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. గ్లోబల్ రైజింగ్ సమ్మిట్ అని ఇప్పుడు గొప్పగా ఖర్చు పెడుతున్నారు. కానీ కూకట్ పల్లిలో కనీస వసతులు లేవు. ఇక్కడ ఒక్క స్టేడియం కూడా లేదు. అసలు హైదరాబాద్ ను గ్లోబల్ సిటి అని ఎలా చెబుతున్నారు? జేఎన్టీయూ మెట్రో స్టేషన్ వద్ద విపరీతమైన ట్రాఫిక్ సమస్య ఉంది. కూకట్ పల్లి అంటే ఒక మిని ఇండియా మాదిరిగా ఉంది. కానీ ఇక్కడ పేదవాళ్లు రెంట్ కు ఇళ్లు తీసుకునే పరిస్థితి కూడా లేదు. కనీసం ప్రభుత్వాన్ని అడిగే వాళ్లు లేకుండా పోయారు. ఓట్లు ఉన్నప్పుడు మాత్రమే వచ్చి ఓట్లు అడుగుతున్నారు. ఓట్లు లేనప్పుడు వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకోవటం లేదు. పాలక పక్షం పట్టించుకోవటం లేదు. ప్రతిపక్షం అడగటం లేదు. అందుకే జాగృతి బాధ్యతను భుజాన వేసుకొని ప్రశ్నిస్తోంది. కూకట్ పల్లి లో భూములు అమ్ముడే కాదు. ఇక్కడ అభివృద్ధిపై కాంగ్రెస్ శ్రద్ధ పెట్టాలి. ప్రజా సమస్యల పై యుద్ధ భేరియే మా జాగృతి చేస్తోందని కవిత అన్నారు.కూకట్ పల్లి సమీపంలోని లక్ష్మాపూర్ ను ఇద్దరు ముఖ్యమంత్రులు వాడుకున్నారని కేసీఆర్, రేవంత్ రెడ్డిని విమర్శించారు. కానీ వారి సమస్యలు తీరలేదన్నారు. మేడ్చల్ కూకట్ పల్లి , ఉప్పల్, మల్కాజ్ గిరి, కుత్బుల్లాపూర్ లో మొత్తం బీటీ బ్యాచ్ గెలిచిందన్నారు. వారు చెరువులు, కబ్జాలు, పవర్ కోసమే బీఆర్ఎస్ లోకి వచ్చారు అని మండిపడ్డారు. కుత్బుల్లాపూర్ ను కబ్జాల పూర్ అని పిలుస్తున్నారు. కబ్జాలను పక్కన పెట్టి ప్రజల్లోకి వెళ్తే వారి సమస్యలు తెలుస్తాయి. ఆరడగుల బుల్లెట్ మేడ్చల్ జిల్లాలో కనీసం ఒక హాస్పిటల్ కట్టించలేదు. డిఫాక్టో సీఎం కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా మొత్తం అభివృద్ధి చేశానని చెప్పారు. మేడ్చల్ కు వెళ్లి చూస్తే ఎంత అభివృద్ధి జరిగిందో తెలుస్తుంది . మేడ్చల్ లో 32 లక్షల మంది ఉంటే కనీసం 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్ లేదు. ఎడ్యుకేషన్, హెల్త్ ను ఇక్కడ పూర్తిగా ప్రైవేట్ పరం చేశారు గతంలో మల్కాజ్ గిరి ఎంపీగా ఉన్న సీఎం ఇక్కడి ప్రజల సమస్యలు తీర్చాలన్నారు. లేదంటే ఆయనను చరిత్ర క్షమించదన్నారు. 15 మండలాలతో మేడ్చల్ ను జిల్లా చేశారు. ఇక్కడ దాదాపుగా 32 లక్షల మంది ఉంటున్నారు. హైదరాబాద్ సమీపంలో ఉండటంలో చాలా ప్రాంతాల ప్రజలు ఇక్కడ వచ్చి ఉంటున్నారు. మేడ్చల్ జిల్లా కాకముందు రంగారెడ్డిలో ఈ ప్రాంతం ఉండేది. అప్పుడు కలెక్టరేట్ లో పని కావాలంటే లక్డీకాపూల్ కు వచ్చే వారు. కానీ ఇప్పుడు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ను శామిర్ పేట్ వద్ద ఏర్పాటు చేశారు. దీంతో ఉప్పల్, రామాంతాపూర్ లాంటి ప్రాంతాల నుంచి కలెక్టరేట్ కు వెళ్లాలంటే ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. ఈ పరిస్థితిని మార్చేందుకు కలెక్టర్ ప్రయత్నించాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.

## గ్లోబల్ సమ్మిట్ కాదు..
# అది గోబెల్స్ సమ్మిట్..

● ఈ రెండేళ్లు మొండిచేయి చూపెట్టింది
● కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు మండిపాటు
● ఈ పాలన నిస్సారం నిరర్థకం లాగా ఉందని వెల్లడి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గ్లోబల్ సమ్మిట్ కాదు.. అది గోబెల్స్ సమ్మిట్.. అని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పరిపాలనకు నిన్నటికి రెండేళ్లు పూర్తయింది.. ఒక్క మాట చెప్పాలంటే కాంగ్రెస్ రెండేళ్ల మొండిచేయి చూపెట్టిందన్నారు. ఈ పాలన ఆగమాగం ఉందన్నారు. మొదటి రెండేళ్లు పాలన గీటురాయిలా ఉంటుంది.. కానీ ఈ రెండేళ్లు ఏమీ చేయలేదన్నారు. ఈ పాలన నిస్సారం నిరర్ధకం లాగా ఉంది.. మా ప్రభుత్వం రాగానే ఎన్నో కొత్త పథకాలు తెచ్చామని చెప్పారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ లాంటి నూతన పథకాలు తీసుకు వచ్చారు.. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన మొదటి రోజు ఇచ్చిన ప్రజా దర్బార్ కూడా అమలు అవడం లేదని విమర్శించారు. రెండేళ్ల లో ఆత్మస్తుతి పరనింద తప్ప ఏమీ లేదు.. మెట్రో రైలు, ఫార్మా సిటీ లను రద్దు చేశారన్నారు. కేసీఆర్ తెచ్చిన పథకాలను రద్దు చేయడం తప్ప ఏమి చేయలేదన్నారు. ఆదాయం కూడా పూర్తిగా తగ్గిందని ఆరోపించారు. విజయోత్సవాలు కాదు అపజయోత్సవాలు జరుపుకోవాలన్నారు. బిల్లులు అడిగితే విజిలెన్స్ విచారణ, ఏసీబీ దాడులు చేయిస్తున్నారన్నారు. మొత్తం రుణమాఫీ అయ్యింది అంటే నేను రాజీనామాకి సిద్ధం! మీరు సిద్ధమా..? అని మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ విసిరారు. “50 రోజులు అయిన మక్కాలు కొన్న పైసలు వేయలేదు.. రైతులకు బేడీలు వేసిన ప్రభుత్వం కాంగ్రెస్ రైతు సంక్షోభ ప్రభుత్వం.. జాబ్ నోటిఫికేషన్ ఇవ్వలేదు కానీ మద్యం దుకాణాలను నోటిఫికేషన్ ఇచ్చారు.. తాగుబోతుల తెలంగాణ వైపు రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారు.. ఏ రాష్ట్రంలో ఎన్నికలు వచ్చిన రాష్ట్రంలో పెద్ద కాంట్రాక్టర్ల బిల్స్ క్లియర్ అవుతున్నవి. 18 వేల కోట్ల బిల్స్ ఇచ్చారు.. నేను ఛాలెంజ్ చేస్తున్న.. నేను చర్చకి అయిన సిద్ధం.. గ్లోబల్ సమ్మిట్ కాదు.. అది గోబెల్స్ సమ్మిట్.. థావోస్ లో ఏం జరిగిందో.. మళ్ళీ అదే జరగబోతుంది.. థావోస్ వెళ్ళి డొల్ల కంపెనీలతో ఒప్పందాలు చేసుకుని రేవంత్ నవ్వులపాలయ్యాడు.. గ్లోబల్ సమ్మిట్ జరుగుతున్న భూమిని కేసీఆర్ ప్రభుత్వం సమీకరించింది.. ఫార్మా సిటీ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం 13ఎకరాల సమీకరించిన దానిలో రేవంత్ రెడ్డి చెమట చుక్క లేదు.. ఆయన ఆలోచన లేదు.. యువతకు ఉద్యోగాల కోసం కేసీఆర్ ఆలోచన చేస్తే.. ఆ భూములను తన అనుయాయులకు రేవంత్ రెడ్డి పప్పు బెల్లం మాదిరి పంచిపెడుతున్నాడు.. మొదటి ఏడాది పాలనతో చూస్తే.. రెండో ఏడాది రేవంత్ పాలన పెనంలోంచి పొయ్యిలో పడినట్లు అయింది.. మూడో ఏడాది పాలన ఏమవుతుందో చూడాలి..” అని హరీష్‌రావు వ్యాఖ్యానించారు.



# సమ్మిట్ తొలి రోజే అదిరింది




## తెలంగాణ అభివృద్ధి కోసం క్యూర్, ప్యూర్, రేర్ మోడల్స్

**తెలంగాణ రైజింగ్' పేరిట తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్లోబల్ సమిట్ 2025 ప్రారంభమైంది. సదస్సును గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. ఈ సమిట్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులతో పాటు ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున, రామోజీ గ్రూప్ సీఎండీ కిరణ్, వివిధ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లా కందుకూరులోని ఫ్యూచర్ సిటీలో వంద ఎకరాల విస్తీర్ణంలో ఈ సదస్సు జరుగుతోంది. సోమ, మంగళవారాల్లో ఇది కొనసాగనుంది.**

**44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు.**

**మరిన్ని వివరాలలోకి వెళితే**









తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజులపాటు నిర్వహించే తలపెట్టిన రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మేట్ ఘనంగా ప్రారంభమైంది. వేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించిన సీఎం, సదస్సు ప్రాంగణంలో తెలంగాణ తల్లి డిజిటల్ విగ్రహం ఆవిష్కరించారు. కొత్త రాష్ట్రమైన తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 2047కు సరికొత్త లక్ష్యాలు నిర్దేశించుకుని ముందుకు సాగుతున్నామని అన్నారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలనేది తమ ఆశయమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని లక్ష్యంగా పెట్టుకున్నదని గుర్తు చేశారు. జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతం ఉండాలనేది తమ ఆశయమని చెప్పారు. పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల నుంచి ఆలోచనలు ఆహ్వానిస్తున్నామని, లక్ష్యం పెద్దది అయినప్పటికీ కష్టపడి సాధిస్తామనే నమ్మకం తమకుందని, అందరి సహకారంతో తాము లక్ష్యాన్ని అందుకుంటామని వివరించారు.

సోనియా, మన్మోహన్ నేతృత్వంలో తెలంగాణ కల సాకారమైందని, తెలంగాణ దేశంలోనే కొత్త రాష్ట్రమని అన్నారు. అన్ని రంగాల నిపుణులు వచ్చినందుకు చాలా సంతోషమని తెలిపారు. దేశజనాభాలో 2.9 శాతమే ఉన్నా 5 శాతం ఆదాయం ఇస్తున్నామని, ఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించామని, 3 జోన్లను సేవ, తయారీ, వ్యవసాయ రంగాలకు కేటాయించామని, క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా పిలుచుకుంటున్నామని తెలిపారు. చైనాలోని గ్వాంగ్డాంగ్ ప్రావిన్స్ స్ఫూర్తిగా ముందుకెళు న్నామని, గ్వాంగ్డాంగ్ ప్రావిన్స్ 20 ఏళ్లలోనే అత్యధిక పెట్టుబడులు సాధించిందని అన్నారు. తెలంగాణలో గ్వాంగ్డాంగ్ నమూనా అమలు చేయదలిచామని, చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ తమకు ఆదర్శమని వివరించారు.

దేశ స్వాతంత్ర్యం అనంతరం మన నాయకులు కొత్త రాజ్యాంగాన్ని రూపొందించి భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ వేశారు. మేం కూడా తెలంగాణ భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ రూపొందించాలనుకున్నాం. ఇందుకు మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, రాజ్యాంగ నిర్మాతల నుంచి ఎంతో స్ఫూర్తిని పొందాం. తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారు. దేశజనాభాలో 2.9 శాతమే ఉన్నా 5 శాతం ఆదాయం ఇస్తున్నాం. ఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించాం. 3 జోన్లను సేవ, తయారీ, వ్యవసాయ రంగాలకు కేటాయించాం. క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా పిలుచుకుంటున్నాం."– రేవంత్ రెడ్డి, సీఎం

**వికసిత్ భారత్ దిశగా తెలంగాణ** 2047లోగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది లక్ష్యం : వికసిత్ భారత్ దిశగా తెలంగాణ వేగంగా అడుగులు వేస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. నిర్ణీత లక్ష్యాలు నిర్దేశించుకుని తెలంగాణ ముందుకెళ్తోందని అన్నారు. 2047లోగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది లక్ష్యమన్న గవర్నర్, మహిళా రైతులను పలు విధాలుగా ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు.

వికసిత్ భారత్ దిశగా తెలంగాణ వేగంగా అడుగులు వేస్తోంది. 2047లోగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది మా లక్ష్యం. బస్సుల నిర్వహణ కూడా మహిళా సంఘాలకు ఇచ్చాం. విమానాశ్రయాలు, రైల్వేలు, రోడ్ల విస్తరణ దిశగా చర్యలు చేపట్టాం అని తెలిపారు.

**పరిశ్రమలకు హబ్ :** పరిశ్రమల హబ్గా తెలంగాణ మారుతోంది : తెలంగాణ గ్లోబల్ సమిట్ విజయవంతమైందని, ఈ రాష్ట్రం ప్రత్యేక విజన్తో ముందుకెళ్తోందని కైలాస్ సత్యార్థి అన్నారు. 20 లక్షల మంది రైతుల రుణాలు మాఫీ చేశారని, మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే అవకాశం కల్పించారని గుర్తు చేశారు. వికసిత్ భారత్ లక్ష్యం దిశగా ఈ రాష్ట్రం వేగంగా అడుగులు పడుతన్నాయని, 2047లోగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారుతుందని, గాంధీ, నెహ్రూ చూపిన దారిలో రేవంత్రెడ్డి పాలన నడుస్తోందని తెలిపారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన అసాధ్యం. సమస్యలకు ప్రతి భారతీయుడూ ఒక పరిష్కారం చూపిస్తాడు. ఐకమత్యం, శాంతియుత పరిస్థితులతోనే అభివృద్ధి సాధ్యం. మొత్తం ప్రపంచాన్ని ఒకే కుటుంబంగా చూస్తాం. ప్రపంచం ఎదుర్కొనే అనేక సమస్యలకు భారత్ వద్ద పరిష్కారం. అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వాల నినాదం కావాలి."– కైలాస్ సత్యార్థి

**ఫ్యూచర్ ఆఫ్ ఇండియా :** కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనకు రెండేళ్లు పూర్తయిందని మంత్రి శ్రీధర్బాబు తెలిపారు. ఉత్పత్తి, నిర్మాణ రంగాల్లో అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచామని అన్నారు. దేశంలోనే తొలిసారి ఏఐ విలేజ్ నిర్మిస్తున్నామని, స్పష్టమైన లక్ష్యంతో.. ధైర్యంగా, వేగంగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఏఐ, స్కిల్స్ యూనివర్సిటీలు వస్తున్నాయని, తమకు విజన్ ఉందని, తగిన ప్రణాళిక ఉందని, ఇది ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ మాత్రమే కాదని, ఫ్యూచర్ ఆఫ్ ఇండియా అని వివరించారు.

పదేళ్లలో లక్ష కోట్ల పెట్టుబడులు : తెలంగాణలో ట్రంప్ మీడియా టెక్నాలజీస్ సంస్థ భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఫ్యూచర్సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ గ్లోబల్ రైజింగ్ సమిట్ వేదికగా సంస్థ డైరెక్టర్ ఎరిక్ ఈ మేరకు ప్రకటించారు. వచ్చే పది సంవత్సరాలల్లో రూ.లక్ష కోట్లు పెట్టుబడులు పెట్టనున్నట్లు వెల్లడించారు. వచ్చే పదేళ్లలో ఈ రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్లో ఘన స్వాగతం లభించిందని, మంచి ఆతిథ్యం ఇచ్చారని తెలిపారు. స్వల్పకాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలు నిర్దేశించుకుని ముందుకెళ్లాలని అన్నారు. స్పష్టమైన ఆలోచనలతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని కొనియాడారు.

కేంద్రం మరింత సహకారం అందిస్తుందని ఆశిస్తున్నాం : బెంగళూరుతో హైదరాబాద్ పోటీ పడుతోందని కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అన్నారు. తర్వాత తరానికి ఏం కావాలో ఈ ప్రభుత్వం ఆలోచించిందని తెలిపారు. చిన్న రాష్ట్రమైనప్పటికీ తెలంగాణ కూడా గొప్ప వాటా కలిగి ఉందని కొనియాడారు. కాలిఫోర్నియా వంటి నగరాల్లో 13 లక్షల మంది భారత ఇంజినీర్లు పనిచేస్తున్నారని గుర్తు చేశారు. ఐటీ కంపెనీలకు బెంగళూరు, హైదరాబాద్ గమ్యస్థానంగా ఉన్నాయని అన్నారు. తెలంగాణ, బెంగళూరుకు కేంద్రం మరింత సహకారం అందిస్తుందని ఆశిస్తున్నామని తెలిపారు.

వేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించిన సీఎం, సదస్సు ప్రాంగణంలో తెలంగాణ తల్లి డిజిటల్ విగ్రహం ఆవిష్కరించారు.

**విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో**
**9391618181**

### తొలి రోజు 1.88 లక్షల కోట్ల ఎంవోయూలు

గ్లోబల్ సమిట్‌లో తెలంగాణ ప్రభుత్వం తొలి రోజు భారీగా వివిధ కంపెనీలతో ఎంవోయూలు కుదుర్చుకుంది. తొలి రోజే సుమారు 1.88 లక్షల కోట్ల ఎంవోయూలను రాష్ట్ర ప్రభుత్వం చేసుకుంది. డీప్ టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్ రంగాల్లో పెద్ద ఎత్తున ఒప్పందాలు జరిగాయి.

**వివిధ కంపెనీలతో ఒప్పందాలు..**

డీప్ టెక్నాలజీ రంగంలో రూ. 75 వేల కోట్ల ఒప్పందాలు
సాంప్రదాయేతర ఎనర్జీలో రూ. 39 వేల 700 కోట్లు
గ్రీన్ ఎనర్జీ రంగంలో రూ. 27 వేల కోట్లు
ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో రూ. 19 వేల 350 కోట్లు
ఏవియేషన్ రంగంలో ఎంఆర్ గ్రూప్ రూ. 15 వేల కోట్లు
తయారీ రంగంలో రూ. 13 వేల 500 కోట్లు
ఉక్కు రంగంలో రూ. 7 వేల కోట్లు
టెక్స్‌టైల్ రంగంలో రూ. 4 వేల కోట్లు
















# అమిత్ రికార్డు సెంచరీ



డిసెంబర్ 8, సోమవారం హైదరాబాద్లోని జింఖానా మైదానంలో సర్వీసెస్తో జరిగిన తన టీ20ఐ అరంగేట్రంలో బరోడా వికెట్ కీపర్-బ్యాటర్ అమిత్ పాసి సెంచరీ సాధించాడు. 26 ఏళ్ల అతను కేవలం 55 బంతుల్లో 10 బౌండరీలు మరియు తొమ్మిది సిక్సర్లతో 114 పరుగులు చేశాడు.తన అద్భుతమైన సెంచరీతో అతను టీ20ఐఅరంగేట్రంలో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ప్రపంచ రికార్డును కూడా సమం చేశాడు. 2015 మేలో ఫైసలాబాద్లో జరిగిన దేశీయ టీ20ఐ మ్యాచ్లో సియాల్కోట్ స్టాలియన్స్ తరపున 48 బంతుల్లో 114 పరుగులు చేసిన పాకిస్తాన్ ఆటగాడు బిలాల్ ఆసిఫ్ నెలకొల్పిన స్కోరును అతను సమం చేశాడు.అలాగే, పంజాబ్కు చెందిన శివమ్ భాంబ్రీ మరియు హైదరాబాద్కు చెందిన అక్షత్ రెడ్డి తర్వాత %ు%20 అరంగేట్రంలో సెంచరీ చేసిన మూడవ భారతీయ బ్యాట్స్మన్గా అతను ఇప్పుడు నిలిచాడు. ముఖ్యంగా, ఈ మూడు సెంచరీలు భారతదేశ దేశీయ ప్రీమియర్ పోటీ అయిన సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో వచ్చాయి.టీ20లో అరంగేట్రం చేసిన ఆటగాళ్ళు 10 మంది మాత్రమే. సెంచరీ చేసిన బ్యాట్స్మెన్ జాబితాలో అమిత్ పాసి (114), బిలాల్ ఆసిఫ్ (114), మోయిన్ ఖాన్ (112), ఎం స్పూర్స్ (108), ఎస్ భంబ్రి (106), పిఎ రెడ్డి (105), ఎల్ఎ డన్బార్ (104), అబ్దుల్లా షఫీక్ (102), రవీందర్పాల్ సింగ్ (101), మరియు ఆసిఫ్ అలీ (100) ఉన్నారు.పాసి ఒంటి చేత్తో తన జట్టును 20 ఓవర్లలో 220/5 లక్ష్యాన్ని చేరుకోవడానికి నడిపించాడు. అతను రెండు కీలకమైన భాగస్వామ్యాలలో భాగం - ఒకటి మిడిల్ ఆర్డర్ బ్యాటర్ శివాలిక్ శర్మ (60)తో మూడో వికెట్కు, మరొకటి కెప్టెన్ విష్ణు సోలంకి (75)తో.జితేష్ శర్మ జాతీయ విధి కారణంగా మ్యాచ్కు అందుబాటులో లేకపోవడంతో బరోడా జట్టు ప్లేయింగ్ ఎలెవన్లో పాసిని చేర్చారు. దక్షిణాఫ్రికాతో జరిగే టీ20ఐ సిరీస్కు జితేష్ మరియు హార్దిక్ పాండ్యా ఇద్దరూ పిలవబడినందున బరోడా ఇద్దరూ ఆడలేదు.ఈ సిరీస్ ప్రారంభ మ్యాచ్ మంగళవారం కటక్లో జరుగుతుంది మరియు టీ20ఐ సిరీస్ నుండి భారత్ తమ విజయాల జోరును కొనసాగించాలని చూస్తోంది.

# కివీలకు గాయాల దెబ్బ



స్వదేశంలో వెస్టిండీస్తో జరుగుతున్న మూడు మ్యాచ్ల టెస్ట్ సిరీస్లో న్యూజిలాండ్కు ట్రిపుల్ షాక్ తగిలింది. డిసెంబర్ 10 నుంచి వెల్లింగ్టన్ వేదికగా జరుగబోయే రెండో టెస్ట్కు ముందు ఏకంగా ముగ్గురు స్టార్ బౌలర్లు గాయపడ్డారు. మ్యాట్ హెన్రీ కాఫ్ ఇంజ్యూరితో, నాథన్ స్మిత్ సైడ్ స్ట్రెయిన్తో, మిచెల్ సాంట్నర్ గ్రోయిన్ ఇంజ్యూరితో మిగతా రెండు టెస్ట్లకు దూరమయ్యారు. వీరి స్థానాల్లో ఆల్రౌండర్ క్రిస్టియన్ క్లార్క్, ఫాస్ట్ బౌలర్ మైఖేల్ రే, గ్లెన్ ఫిలిప్ జట్టులోకి వచ్చారు. స్మిత్, హెన్రీ తొలి టెస్ట్ సందర్భంగా గాయపడగా.. సాంట్నర్ ఇదే గాయం కారణంగా తొలి టెస్ట్కు కూడా దూరంగా ఉన్నాడు. పై ముగ్గురితో పాటు కొత్తగా మరో ఎంపిక కూడా జరిగింది. తొలి టెస్ట్ సందర్భంగా గాయపడిన టామ్ బ్లండెల్కు కవర్గా మిచ్ హేను కూడా జట్టులోకి తీసుకున్నారు.కాగా, క్రైస్ట్చర్చ్ వేదికగా జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్ రసవత్తరంగా సాగింది. విండీస్ బ్యాటర్లు అసమాన పోరాటపటిమతో 531 పరుగుల అతి భారీ లక్ష్యాన్ని ఛేదిస్తూ మ్యాచ్ను డ్రా చేసుకున్నారు.షాయ్ హోప్ సూపర్ సెంచరీ (140).. జస్టిన్ గ్రీవ్స్ అజేయ డబుల్ సెంచరీ (202).. కీమర్ రోచ్ (233 బంతుల్లో 58 నాటౌట్) అద్భుత ఇన్నింగ్స్తో విండీస్ను గెలుపు వాకిటి వరకు తీసుకెళ్లారు.72 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన దశ నుంచి గెలుపు అంచులకు వెళ్లిందంటే, ఈ విండీస్ యోధుల పోరాటం ఎలా సాగిందో అర్దం చేసుకోవచ్చు. అంత భారీ లక్ష్య ఛేదనలో విండీస్ ఆటగాళ్లు ఒత్తిడికి లోనుకాకుండా ఏకంగా 163.3 ఓవర్లు ఎదుర్కోవడం అంటే సామాన్యమైన విషయం కాదు.చేతిలో 4 వికెట్లు ఉండి, గెలుపుకు 74 పరుగుల దూరంలో ఉన్న సమయంలో (457/6), ఫలితం తేలే అవకాశం లేకపోవడంతో ఈ మ్యాచ్ డ్రాగా ప్రకటించారు. ఈ మ్యాచ్ డ్రాగా ముగిసినా పరోక్షంగా విండీస్ గెలిచినట్లే. విండీస్ యోధుల పోరాటాన్ని యావత్ క్రికెట్ ప్రపంచం కీర్తించింది.

# హోప్ అంతర్జాతీయ రికార్డు

కొంతమంది బ్యాటర్లు నిర్దిష్ట ప్రత్యర్థిపై రాణిస్తారు, స్థిరంగా పరుగులు సాధిస్తారు. అలాగే, వారికి నిర్దిష్ట ప్రత్యర్థులపై అనేక రికార్డులు ఉన్నాయి, కానీ బ్యాటర్ వేర్వేరు ప్రత్యర్థులపై మైలురాయిని సాధించడం చాలా అరుదు. అయితే, షాయ్ హోప్ తన పేరు మీద ఒక ప్రత్యేక ఘనతను సాధించాడు. వెస్టిండీస్ బ్యాటర్ 11 పూర్తి సభ్య దేశాలపై అంతర్జాతీయ సెంచరీ సాధించాడు. కుడిచేతి వాటం కరేబియన్ బ్యాటర్ అంతర్జాతీయ క్రికెట్లో సెంచరీలు సాధించాడు.ఇటీవలి కాలంలో అన్ని ఫార్మాట్లలో వెస్టిండీస్ బ్యాటింగ్ యూనిట్కు హోప్ వెన్నెముకగా నిలిచాడు. కరేబియన్ బ్యాటర్ ఇప్పటివరకు వన్డేల్లో 6113 పరుగులు సాధించాడు, వాటిలో పందొమ్మిది సెంచరీలు ఉన్నాయి. కుడిచేతి వాటం బ్యాటర్ 2201 టెస్ట్ పరుగులు మరియు 1403 పరుగులు కూడా చేశాడు. 32 ఏళ్ల ఈ ఆటగాడు ఇతర 11 పూర్తి సభ్య దేశాలపై సెంచరీ సాధించడంలో ప్రత్యేక ఘనతను కలిగి ఉన్నాడు. అతను నెదర్లాండ్స్ మరియు నేపాల్లపై కూడా సెంచరీలు చేశాడు మరియు అంతర్జాతీయ క్రికెట్లో 13 వేర్వేరు జట్లపై అంతర్జాతీయ సెంచరీ సాధించిన ఏకైక ఆటగాడు. ఈ క్రింది జాబితాలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐదు బలమైన క్రికెట్ దేశాలపై అతని తొలి అంతర్జాతీయ సెంచరీ ఉంది.ఆస్ట్రేలియాపై తొలి సెంచరీ (2025) కుడిచేతి వాటం బ్యాట్స్మన్ ఈ సంవత్సరం జూలైలో ఆస్ట్రేలియాపై తన తొలి అంతర్జాతీయ సెంచరీని సాధించాడు, అతను 57 బంతుల్లో 102 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతని అద్భుతమైన ఆటతీరుతో, వెస్టిండీస్ మొదట బ్యాటింగ్ చేస్తున్నప్పుడు 214/4 పరుగులు చేసింది, కానీ ప్రత్యర్థి జట్టు ఇంకా 23 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది.ఇంగ్లాండ్పై తొలి సెంచరీ (2017) 32 ఏళ్ల అతను 2017లో లీడ్స్ టెస్ట్లో ఇంగ్లాండ్పై తన తొలి అంతర్జాతీయ సెంచరీని సాధించాడు. ముఖ్యంగా, అతను టెస్ట్ మ్యాచ్లోని రెండు ఇన్నింగ్స్లో 147 మరియు అజేయంగా 118 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్ జట్టు ఐదు వికెట్ల తేడాతో మ్యాచ్ను గెలవడానికి సహాయపడింది.భారత్పై తొలి సెంచరీ (2018)కుడిచేతి వాటం బ్యాట్స్మన్ అజేయంగా 123 పరుగులు చేసి భారత జట్టు స్కోరును సమం చేశాడు. ఉత్కంఠభరితంగా జరిగిన ఈ మ్యాచ్లో, భారత్ మొదట బ్యాటింగ్ చేస్తూ 321/6 పరుగులు చేసింది, ఆ తర్వాత ప్రత్యర్థి జట్టు స్కోరును సమం చేసింది. ఫలితంగా మ్యాచ్ టై అయింది.దక్షిణాఫ్రికాపై తొలి సెంచరీ (2023) మార్చి 18, 2023న ప్రోటీస్తో జరిగిన మ్యాచ్లో ఈ కుడిచేతి వాటం బ్యాట్స్మన్ తన తొలి అంతర్జాతీయ సెంచరీని సాధించాడు. షాయ్ హోప్ అజేయంగా 128 పరుగులు చేయడంతో మొదట బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 335/8 పరుగులు చేసింది. ఆ తర్వాత కరేబియన్ బౌలింగ్ బృందం దక్షిణాఫ్రికాను 287 పరుగులకే ఆలౌట్



చేసింది.న్యూజిలాండ్తో జరిగిన మ్యాచ్లో హోప్ అజేయంగా 109 పరుగులు చేశాడు. నవంబర్ 19న జరిగిన మ్యాచ్లో, వెస్టిండీస్ 247/9 పరుగులు చేసింది, ఈ మ్యాచ్ను 34 ఓవర్లకు కుదించారు, హోప్ కేవలం 69 బంతుల్లో 109 పరుగులతో అజేయంగా ఇన్నింగ్స్ ఆడాడు. అయితే, డెవాన్ కాన్వే 90 పరుగులు చేయడంతో న్యూజిలాండ్ 33.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది.




# గోవా పెనాల్టీ విజయం

తూర్పు బెంగాల్తో జరిగిన మ్యాచ్లో పెనాల్టీ షూటౌట్ ద్వారా ఎఫ్సి గోవా తన పట్టుదలతో సూపర్ కప్పు గెలుచుకుంది. ఈ టైటిల్ విజయం ఛాంపియన్స్ లీగ్ 2లో కూడా వారి స్థానాన్ని ఖాయం చేసుకుంది. ఈ విజయంతో, మనోలో మార్క్వెజ్ జట్టు సూపర్ కప్ టైటిల్ను కాపాడుకుని, రికార్డు స్థాయిలో మూడోసారి గెలిచిన మొదటి జట్టుగా నిలిచింది.జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన ఉత్కంఠభరితమైన పోటీలో, ఆ జట్టు షూటౌట్లో 6-5 తేడాతో విజయం సాధించి, ఇండియన్ సూపర్ లీగ్ మరియు ఐ-లీగ్లోని అగ్ర జట్ల మధ్య జరిగిన పోటీలో వరుసగా రెండవ టైటిల్ను కైవసం చేసుకుంది. నిర్ణీత సమయంలో మ్యాచ్ గోల్ లేకుండా డ్రాగా ముగిసిన తర్వాత మ్యాచ్ అదనపు సమయానికి చేరుకుంది. అదనపు 30 నిమిషాల్లో, వారిలో ఎవరూ గోల్ చేయలేదు, కాబట్టి మ్యాచ్ పెనాల్టీ షూటౌట్కు చేరుకుంది.షూటౌట్ 4-4తో ముగిసింది, ఫలితంగా సడన్ డెత్ ఆట ప్రారంభమైంది. గోవా ఎఫ్సి తరపున సాహిల్ తవోరా విజేతగా నిలవగా, తూర్పు బెంగాల్ తరపున పివి విష్ణు లక్ష్యాన్ని ఛేధించాడు.ఫైనల్లో రెండు జట్లు హోరా హోరా హోరాగా పోరాడాయి. గోవా కోసం సివేరియో చేసిన ప్రయత్నాన్ని 107వ నిమిషంలో ప్రత్యర్థి గోల్ కీపర్ గిల్ సేవ్ చేశాడు. తూర్పు బెంగాల్ గోల్ కీపర్ 114వ నిమిషంలో మరో సేవ్ చేయగలిగాడు.గోవా మూడోసారి సూపర్ కప్పు గెలుచుకుంది టోర్నమెంట్ చరిత్రలో అత్యంత విజయవంతమైన జట్టు గోవా, దానిని మూడుసార్లు గెలుచుకుంది. బెంగళూరు, ఒడిశా మరియు తూర్పు బెంగాల్ ఒకసారి గెలిచాయి. దానిని ఓడించిన మొదటి జట్టుగా కూడా వారు నిలిచారు.ఆతిథ్య జట్టు రెండు సెట్-పీస్ అవకాశాలతో ఆటను ప్రారంభించింది, కానీ తూర్పు బెంగాల్ రక్షణ ఆ దాడులను విజయవంతంగా నిర్వహించింది. 12వ నిమిషంలో మిగ్యుల్ ఫెర్రీరా ఒక షాట్ను వైడ్గా తీయడంతో తూర్పు బెంగాల్ ఒక అవకాశాన్ని సృష్టించింది. బిపిన్ సింగ్ బెదిరింపుగా కనిపించాడు, కానీ అతను ఏవైనా అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోయాడు. 49వ నిమిషంలో డెజాన్ డ్రాజిక్కు కూడా అవకాశం లభించింది, కానీ అతను ఆఫ్సైడ్గా గుర్తించబడ్డాడు. చివరికి, మ్యాచ్ నిర్ణీత సమయంలో గోల్ లేని డ్రాగా ముగిసింది, ఆపై అదనపు సమయం వచ్చింది. గోవా కోసం సివేరియో చేసిన ప్రయత్నాన్ని 107వ నిమిషంలో ప్రత్యర్థి గోల్ కీపర్ గిల్ సేవ్ చేశాడు. తూర్పు బెంగాల్ గోల్ కీపర్ 114వ నిమిషంలో మరో సేవ్ చేయగలిగాడు.గోవా మూడోసారి సూపర్ కప్పు గెలుచుకుంది టోర్నమెంట్ చరిత్రలో అత్యంత విజయవంతమైన జట్టు గోవా, దానిని మూడుసార్లు గెలుచుకుంది.జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన ఉత్కంఠభరితమైన పోటీలో, ఆ జట్టు షూటౌట్లో 6-5 తేడాతో విజయం సాధించి, ఇండియన్ సూపర్ లీగ్ మరియు ఐ-లీగ్లోని అగ్ర జట్ల మధ్య జరిగిన పోటీలో వరుసగా రెండవ టైటిల్ను కైవసం చేసుకుంది. నిర్ణీత సమయంలో మ్యాచ్ గోల్ లేకుండా డ్రాగా ముగిసిన తర్వాత మ్యాచ్ అదనపు సమయానికి చేరుకుంది. బెంగళూరు, ఒడిశా మరియు తూర్పు బెంగాల్ ఒకసారి గెలిచాయి. దానిని ఓడించిన మొదటి జట్టుగా కూడా వారు నిలిచారు.

# జర్మనీ చేతిలో భారత్ ఓటమి



చెన్నైలో జరిగిన పురుషుల జూనియర్ ప్రపంచ కప్ తమిళనాడు 2025 సెమీఫైనల్లో భారత జూనియర్ పురుషుల హాకీ జట్టు డిఫెండింగ్ ఛాంపియన్ జర్మనీ చేతిలో 1-5 తేడాతో ఓడిపోయింది. భారతదేశం తరపున అన్మోల్ ఎక్కా (51’) గోల్ చేయగా, లూకాస్ కోసెల్ (14’, 30’), టైటస్ వెక్స్ (15’), జోనాస్ వాన్ గెర్సమ్ (40’) మరియు బెన్ హస్బాచ్ (49’) జర్మనీ తరపున గోల్ స్కోరర్లుగా నిలిచారు.జర్మనీ మొదటి క్వార్టర్ను బలంగా ప్రారంభించింది, ఎందుకంటే వారు తమ ప్రెస్లో దూకుడుగా వ్యవహరించారు, భారతదేశం తమ సొంత హాఫ్లో ఆడవలసి వచ్చింది. భారతదేశం ప్రారంభంలో ఒత్తిడిని తట్టుకుని వెనుక నుండి నిర్మించడంలో బాగా చేసింది. అయితే, వారు గోల్పై స్పష్టమైన అవకాశాన్ని సృష్టించలేకపోయారు. మూడవ నిమిషంలోనే, జస్టస్ వార్వెగ్ ప్రమాదకరమైన ప్రాంతంలో బలమైన అడ్డగింపు చేయడంతో జర్మనీ గోల్ సాధించింది. అయితే, భారత గోల్ కీపర్ ప్రిన్స్దీప్ సింగ్ ప్రారంభంలోనే అద్భుతమైన సేవ్ చేయడంలో బాగా రాణించాడు.14వ నిమిషంలో, జర్మనీ తొలి పెనాల్టీ కార్నర్ను గెలుచుకుంది, క్విరిన్ నహర్ తీసిన షాట్ను అంకిత్ పాల్ శరీరం గోల్ ముందు ఆపింది, మరియు ఆ షాట్ను ప్రత్యర్థి జట్టుకు పెనాల్టీ స్ట్రోక్ లభించింది. ఆ షాట్ను లూకాస్ కోసెల్ (14’) విజయవంతంగా గోల్గా మార్చాడు, జర్మనీ కీలక ఆధిక్యాన్ని సాధించింది. ఒక నిమిషం తర్వాత, టైటస్ వెక్స్ (15’) సర్కిల్ లోపల పాస్ చేయడంతో భారతదేశం మరో దురదృష్టకర గోల్ను అంగీకరించింది, బంతి మొదటి క్వార్టర్ను ముగించడానికి గోల్లోకి దూసుకెళ్తుండగా సునీల్ పాలక్షప్ప బెన్నూర్ పాదంలో దురదృష్టకర మలుపు తిరిగింది.భారతదేశం రెండవ క్వార్టర్లో తిరిగి సమూహపరచడంలో మరియు వారి మొత్తం గేమ్నను మెరుగుపరచడంలో బాగా చేసింది. వారు బంతిని మరింత స్వాధీనం చేసుకున్నారు, మిడ్ఫీల్డ్ను చాలా మెరుగ్గా నియంత్రించారు మరియు కొన్ని కీలకమైన సర్కిల్ ఎంట్రీలను చేశారు, అయితే వారు జర్మన్ గోల్ కీపర్ను పరీక్షించలేకపోయారు. హాఫ్ టైమ్కు ముందు, జర్మనీ సాయంత్రం వారి రెండవ పెనాల్టీ కార్నర్ను గెలుచుకుంది, దీనిని లూకాస్ కోసెల్ (30’) మళ్ళీ విజయవంతంగా గోల్గా మార్చాడు, అతను బంతిని దిగువ ఎడమ మూలలోకి స్లాట్ చేశాడు, తద్వారా జర్మనీకి మరింత ప్రయోజనం చేకూరింది.34వ నిమిషంలో భారతదేశం గోల్ కోసం మొదటి మంచి ప్రయత్నం చేసింది. అజీత్ యాదవ్ తన నైపుణ్యంతో ఇద్దరు జర్మన్ డిఫెండర్లను ఓడించి గోల్ వైపు శక్తివంతమైన షాట్ కొట్టాడు. కానీ గోల్ కీపర్ జాస్పర్ డిట్జర్ బలమైన సేవ్ చేసి భారతదేశానికి గోల్ ఇవ్వకుండా నిరోధించాడు. రెండు నిమిషాల తర్వాత, జర్మనీ మరో పెనాల్టీ కార్నర్ను గెలుచుకుంది, కానీ ఈసారి, కెప్టెన్ పాల్ గ్లాండర్ ఫ్లిక్ లక్ష్యం నుండి బయటపడింది. 40వ నిమిషంలో, భారత అటాకర్ అర్ష్దీప్ సింగ్ ఎడమ పార్శ్వంలో బలమైన డ్రిబుల్ చేసి తన 3 నైపుణ్యాలతో బేస్లైన్ వెంట వెళ్ళాడు, కానీ దూసుకుపోతున్న జర్మన్ గోల్ కీపర్ను దాటలేకపోయాడు. కొన్ని సెకన్ల తర్వాత, జానిక్ ఎనాక్స్ మధ్యలో డ్రిబుల్ చేసి భారత రక్షణ ద్వారా అలెక్ వాన్ ష్వెరిన్కు పాస్ చేశాడు, అతను భారత గోల్ కీపర్ను దాటి గోల్ వైపు బంతిని చిప్ చేశాడు, మరియు జోనాస్ వాన్ గెర్సమ్ (40’) దానిని ఓపెన్ నెట్లోకి కొట్టి జర్మనీకి నాల్గవ గోల్ను అందించాడు.నాల్గవ క్వార్టర్ ప్రారంభమైన నాలుగు నిమిషాల్లో, జర్మనీ భారత డిఫెన్స్ మీదుగా బెన్ హస్బాచ్ (49’)కి లాంగ్ ఏరియల్ పాస్ అందించింది, అతను ప్రిన్స్దీప్ సింగ్ చుట్టూ డ్రిబుల్ చేసి గోల్ చేశాడు. కొన్ని క్షణాల తర్వాత, భారతదేశం తమ మొదటి పెనాల్టీ కార్నర్ను గెలుచుకుంది మరియు దానిని విజయవంతంగా తమ మొదటి గోల్గా మార్చింది. ఇంజెక్షన్ తర్వాత, కెప్టెన్ రోహిత్ అన్మోల్ ఎక్కా (51’)కి స్మార్ట్ పాస్ ఇచ్చి, జర్మన్ ఆటగాళ్లను అప్రమత్తంగా క్యాచ్ చేశాడు, అతను శక్తివంతమైన షాట్ తీసుకొని నెట్ను కనుగొన్నాడు. జర్మనీ ఆటలోని మిగిలిన సమయం అంతా వారి డిఫెన్స్పై పడింది, భారతదేశం మరో షాట్ను కనుగొనడానికి తమ వంతు ప్రయత్నం చేసింది, కానీ మళ్లీ పురోగతి సాధించలేకపోయింది.తర్వాత, డిసెంబర్ 10, 2025న 3వ/4వ ప్లేస్ మ్యాచ్లో భారతదేశం అర్జెంటీనాను ఎదుర్కొంటుంది. టోర్నమెంట్ ఫైనల్ డిసెంబర్ 10న జర్మనీ మరియు స్పెయిన్ మధ్య జరుగుతుంది.

# ఇండిగో సంక్షోభం: ప్రయాణికుల ఇబ్బందులు

కొనసాగుతున్న ఇండిగో సంక్షోభం ఫలితంగా అనేక విమానాలు రద్దు చేయబడ్డాయి మరియు చాలా మంది దీని బారిన పడ్డారు. జూనియర్ ప్రపంచ కప్లో పాల్గొనే హాకీ ఆటగాళ్ల కుటుంబాలు మరియు అభిమానులు కూడా ఈ దృగ్విషయం కారణంగా ప్రభావితమయ్యారు మరియు వారి ప్రయాణ ప్రణాళికలు అంతరాయం కలిగిస్తున్నాయి.ఆస్ట్రేలియన్ జట్టు తరపున తన కుమారుడు ఫాహి నోహ్ ఆడటం మరియు తాజ్ మహల్ను సందర్శించడం చూడటానికి బ్రిస్బేన్ నుండి వచ్చిన కేట్. కానీ భారతదేశంలోని అతిపెద్ద దేశీయ విమానయాన సంస్థ ఇండిగోలో కొనసాగుతున్న సంక్షోభం కారణంగా ఆమె ప్రణాళికలు దెబ్బతిన్నాయి.”నేను ఇక్కడకు మొదటిసారి వచ్చాను మరియు భారతదేశం చాలా దయతో మరియు స్వాగతించేది. మేము తాజ్ మహల్ను చూడాలని ఆశించాము, కానీ ఇండిగో సమస్యలతో, మేము ఇప్పుడు కొంచెం భయపడుతున్నాము.””ఒక కుటుంబం విశ్రాంతి దినానికి వెళ్లి రాత్రిపూట చిక్కుకుపోయింది. తాజ్ మహల్ను చూడటం చాలా కాలంగా నా బకెట్ లిస్ట్లో ఉన్నప్పటికీ, ఇప్పుడు మేము మా ప్రయాణ ప్రణాళికలన్నింటినీ రద్దు చేసుకోవలసి ఉంటుందని నేను భావిస్తున్నాను” అని బ్రిస్బేన్ నుండి వచ్చిన కేట్ వార్తా సంస్థ %ుూ×%కి చెప్పారు టోర్నమెంట్లో మొదటిసారి 24 జట్లు పాల్గొంటున్నాయి. నవంబర్ 28 నుండి డిసెంబర్ 10 వరకు వారు ఒకరితో ఒకరు పోటీ పడతారు. చాలా మంది విదేశీ ఆటగాళ్లకు మరియు వారి కుటుంబాలకు, ఇది వారి తొలి భారత పర్యటన. భారత జట్టుకు మద్దతు ఇవ్వడానికి చాలా మంది %చీ=×%లు కూడా దేశానికి వచ్చారు.అయితే, విమానాల ఆలస్యం మరియు రద్దు కారణంగా వారి ప్రణాళికలు మార్చబడ్డాయి లేదా అంతరాయం కలిగింది. పైలట్ల విమాన విధి మరియు నిబంధనల నిబంధనలలో నియంత్రణ మార్పులను ఈ నిర్ణయం వెనుక సాకుగా పేర్కొంటూ ఇండిగో గత వారం వేలాది విమానాలను రద్దు చేసింది. గందరగోళ పరిస్థితి ఫలితంగా చాలా మంది ప్రయాణీకులు దేశవ్యాప్తంగా వివిధ విమానాశ్రయాలలో చిక్కుకుపోయారు.తన కొడుకును పోషించడానికి బెల్జియం నుండి తన మొత్తం కుటుంబంతో వచ్చిన లారా, వారు ఇప్పుడు రోడ్డు మార్గంలో ప్రయాణిస్తున్నారని చెప్పారు.





“ఈ అందమైన దేశంలో ఉండటం మాకు సంతోషంగా ఉంది. మేము మున్నార్ మరియు మధురైకి వెళ్ళాము మరియు ఇప్పుడు మేము రోడ్డు మార్గంలో పుదుచ్చేరి మరియు మహాబలిపురానికి వెళ్లాలని ప్లాన్ చేస్తున్నాము.”నాలుగుసార్లు ఒలింపియన్ మరియు భారత హాకీకి జీవితకాల మద్దతుదారుడు అయిన 87 ఏళ్ల కెన్యా హాకీ లెజెండ్ అవతార్ సింగ్ సోహాల్కు, ఈ సంక్షోభం ముఖ్యంగా బాధాకరం.

# జ్యోతి సురేఖకు మరో కాంస్యం



తైపీ: అంతర్జాతీయ ఆర్చరీలో స్థిరంగా రాణిస్తున్న తెలుగమ్మాయి వెన్నం జ్యోతి సురేఖ.. మరోసారి సత్తా చాటింది. తైపీ ఆర్చరీ ఛాంపియన్షిప్లో మహిళల వ్యక్తిగత కాంపౌండ్ విభాగంలో జ్యోతి కాంస్యంతో మెరిసింది. కాంస్య పతక పోరులో ఆమె 149-143తో సో చావోన్ (కొరియా)ను ఓడించింది. ఇటీవల చైనాలో జరిగిన ప్రపంచకప్ ఫైనల్ టోర్నీలో జ్యోతి కాంస్యం నెగ్గింది. కాంపౌండ్లో ఈ ఘనత సాధించిన తొలి భారత మహిళా ఆర్చర్గా ఘనత సాధించింది. దోహా: ఐఎస్ఎస్ఎఫ్ షూటింగ్ ప్రపంచకప్ ఫైనల్స్లో భారత యువ క్రీడాకారిణి సిమ్రన్ప్రీత్ కౌర్ బ్రార్, స్టార్ ఆటగాడు ఐశ్వరీ ప్రతాప్సింగ్ తోమర్ మెరిశారు. ప్రతిష్టాత్మక పోటీల్లో సిమ్రన్ప్రీత్ స్వర్ణం, తోమర్ రజత పతకాలతో సత్తా చాటారు. ఆదివారం జరిగిన మహిళల 25 మీటర్ల పిస్టల్లో సిమ్రన్ప్రీత్ అద్భుత ప్రదర్శనతో అగ్రస్థానం కైవసం చేసుకుంది.

సూర్య
www.suryaa.com

# సినిమా



# 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'

మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'తో అలరించబోతున్నారు. SLV సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. జీ స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఇందులో రవితేజ సరసన ఆషికా రంగనాథ్, డింపుల్ హయతి కథానాయికలుగా నటిస్తున్నారు. బ్లాక్ బస్టర్ ఫస్ట్ సింగిల్ బెల్లాబెల్లాతో మ్యూజిక్ ప్రమోషన్లను స్టార్ చేసిన మేకర్స్ ఇప్పుడు సెకండ్ సింగిల్ అప్డేట్ ఇచారు. సెకండ్ సింగిల్ అద్దం ముందు డిసెంబర్ 10న రిలీజ్ కానుంది. రవితేజ, డింపుల్ హయతిపై చిత్రీకరించిన ఈ సాంగ్ అదిరిపోయే మెలోడీ డ్యూయెట్. మేకర్స్ రిలీజ్ చేసిన ప్రేమోలో రవితేజ, డింపుల్ హయతి కెమిస్ట్రీ చూడముచ్చటగా వుంది. ఫుల్ సాంగ్ పై అంచనాలు పెంచింది. ఈ సినిమాకి టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ ప్రసాద్ మురెళ్ల, జాతీయ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్, ప్రొడక్షన్ డిజైనర్ ఏఎస్ ప్రకాష్. భర్త మహాశయులకు విజ్ఞప్తి 2026 సంక్రాంతికి విడుదల కానుంది. టీజర్ లాంచ్ ఈవెంట్ లో తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ.. ఇది నాకు చాలా పాషనేట్ ప్రాజెక్టు. సినిమా మనకి మరో జీవితం జీవించే అవకాశాన్ని ఇస్తుంది. నాకు అలాంటి అవకాశం ఇచ్చిన నిర్మాత సృజన్, డైరెక్టర్ సజీవ్‌కి టీమ్ అందరికీ థాంక్యూ. ఈ సినిమాలో బ్రహ్మాజీగారికి చాలా మంచి పేరు వస్తుంది. ఆయన వచ్చినప్పుడు విజిల్ కొడతారు. చాలామందికి ఇది రీమేక్ కదా మళ్లీ ఎందుకు చూడాలనే అభిప్రాయం ఉంది. దానికి రీజన్ చెబుతా.. విజయ్ సుపెరుం పౌర్ణమియుం మలయాళం లో వంద రోజులు ఆడిన సినిమా. మలయాళం ప్రేక్షకులు సినిమాని చాలా ఆదరించారు. అది పెళ్లిచూపులు రీమేక్. గోదారి యాస, కల్చర్‌కి ఒక సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ ఇచ్చిన సినిమా రీసెంట్ టైంలో ఓం శాంతి అవుతుంది. అది గ్యారెంటీగా చెప్తున్నాను. ఓం శాంతిలో కూడా మీకు నిజాయితీ కనిపిస్తుంది. ఈ క్యారెక్టర్ చేయాలనే ప్యాషన్ తో చేశాను. చాలా ప్రేమతో చేసిన సినిమా ఇది. సినిమా చూసినప్పుడు అది మీకు అర్థమవుతుంది.

## భయపెట్టేలా హారర్ థ్రిల్లర్ 'ఈషా' ట్రైలర్..



ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి సూపర్‌హిట్ కల్ట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటి ద్వయం తాజాగా 'ఈషా' పేరుతో ఓహారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకరాబోతున్నారు. వంశీ నందిపాటి ఎంటర్ టైన్‌మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్‌గా ఈ చిత్రాన్నిడిసెంబరు 12న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఇటీవల రాజు వెడ్స్ రాంబాయి చిత్రంతో సూపర్‌హిట్ కొట్టిన అఖిల్‌రాజ్‌తో పాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బాపటేల్ కథానాయిక. సిరి హనుమంతు, బబ్లూ, పృథ్వీరాజ్ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని హెచ్‌వీఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదలైన గ్లింప్స్‌కు అనూహ్య స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్‌ను గమనిస్తే.. ఇప్పటి వరకు వచ్చిన రెగ్యులర్ హారర్ థ్రిల్లర్ జానర్‌లో ఇదొక ఆసక్తికరమైన పాయింట్‌తో అల్లుకున్న భయపెట్టే కథ అనిపిస్తుంది. రెగ్యులర్ హారర్ ఫార్ములాకు భిన్నంగా ఉండేలా కనిపిస్తుంది. మీరు ఊహించని చీకటి ప్రపంచం మరొకటి ఉంది అని ట్రైలర్ మొదలు ఆసక్తికరంగా మొదలవుతుంది. ఈ ట్రైలర్‌ను చూస్తుంటే ప్రేక్షకలు ఉలిక్కిపడే ట్విస్ట్‌లు పుష్క లంగా ఉన్నాయనిపిస్తుంది. దెయ్యాలు, ఆత్మలు లేవని బలంగా నమ్మే స్నేహితుల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను, దొంగ బాబాలను ఎక్స్ పోజ్ చేయడానికి బయలుదేరిన వీరికి, బాబ్లూ పృథ్వీ రాజ్ రూపంలో ఒక సవాలు ఎదురవుతుంది. "ఆత్మలు ఉన్నాయని నిరూపిస్తే.."అంటూ ఆయన విసిరే ఛాలెంజ్‌తో వీరు ఒక చీకటి ప్రపంచంలోకి అడుగుపెడతారు. సైన్స్‌కు, అతీంద్రియ శక్తులకు మధ్య జరిగే క్లాష్ దీన్ని ఆసక్తిక రంగా మలిచారు. ట్రైలర్ లోని విజువల్స్ చాలా వరకు బ్లూ అండ్ డార్క్ థీమ్‌లో సాగాయి. ముఖ్యంగా ఆ పాడు బడిన బంగ్లా, అక్కడ నేల మీద వేసి ఉన్న యంత్రాలు, క్షుద్ర పూజల సెటప్ సినిమాలోని మూడ్‌ని ఎలివేట్ చేశాయి.

## 'చాయ్ షాట్స్' కంటెంట్, క్రియేటర్స్ లానే పాపులర్ అవ్వాలని కోరుకుంటున్నాను

తెలుగు డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్‌కి పదేళ్లుగా కొత్త దారులు చూపిస్తున్నచాయ్ బిస్కెట్, దేశంలోని తొలి రీజినల్ షార్ట్ సిరీస్ ఓటీటీ ప్లాట్‌ఫారం 'చాయ్ షాట్స్' ను గ్రాండ్‌గా లాంచ్ చేసింది. స్మార్ట్‌ఫోన్ ప్రేక్షకుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన "థర్డ్ స్క్రీన్ ప్లాట్‌ఫార్మ్"లో 2 నిమిషాలకు లోపు ఉండే ప్రీమియం, వెర్టికల్, స్క్రిప్టెడ్ ఎపిసోడ్లు ఉంటాయి. Info Edge Ventures, General Catalyst మద్దతుతో రూపుదిద్దుకున్న చా షాట్స్ఎండ్లెస్



స్క్రోలింగ్ నుంచి స్ట్రక్చర్డ్, హై-క్వాలిటీ కథలు, ఎంటర్ టైన్మెంట్ వైపు ప్రేక్షకులను తీసుకువెళ్లడమే లక్ష్యం. 'చాయ్ షాట్స్' యాప్ లాంచ్ ఈవెంట్ లో హీరో, ప్రొడ్యూసర్ రానా దగ్గుపాటి మాట్లాడుతూ.. అందరికీ హాయ్. ఓటిటిలు లేనప్పుడు, అమితాబచ్చన్ తప్పితే మిగతా స్టార్స్ ఎవరూ కూడా టీవీలోకి రానప్పుడు, తెలుగు వాళ్లకి థియేటర్ తర్వాత జెమినీ టీవీ ఒక్కటే ఉన్నప్పుడు.. ఆ సమయంలో శరత్ అనురాగ్‌ని నేను కలిశాను. వీళ్లకున్న కల్చర్, ఆటిట్యూడ్, క్రియేటివ్ పర్స్పెక్టివ్ అద్భుతం. మేము కలిసి టీవీ షోలు, స్టేజి ఈవెంట్స్, మూవీ మార్కెటింగ్ ఎలా ఎన్నో చేశాం. నా ప్రతి జర్నీలో వాళ్ళు ఉన్నారు. చాయ్ షాట్స్.. కంటెంట్ క్రియేటర్స్ చేతిలో ఒక ఎక్స్ట్రీమ్ పవర్. ప్రస్తుతం 200 మంది క్రియేటర్స్ కి ఇది ఎంపార్ చేసింది. ఈరోజుల్లో ఆడియన్స్ ప్రతి దాన్ని బింజ్ వాచ్ చేస్తున్నారు. శరత్ అనురాగ్ ఆలోచనలు ఇన్నోవేటివ్‌గా క్రియేటివ్‌గా ఉంటాయి. వాళ్ళు తెలుగు యంగ్ ఆడియన్స్ ని అద్భుతంగా అర్థం చేసుకున్నారు. వాళ్ల జర్నీలో నేను ఒక చిన్న పార్ట్ కావడం చాలా ఆనందంగా ఉంది. ఈ జర్నీలో వాళ్ళకి ఏది కావాలన్నా నేను చేస్తాను. ఈ ఐడియాని సపోర్ట్ చేస్తూ ఇందులో ఇన్వెస్ట్ చేసిన ఇన్వెస్టర్స్ అందరికీ ఆల్ ది బెస్ట్. ఇందులో ఉన్న కంటెంట్ సినిమాలాగే పాపులర్ అవ్వాలని కోరుకుంటున్నాను. ఎందులో ఉన్న స్టార్స్, క్రియేటర్స్ అందరు కూడా మూవీ స్టార్స్ లాగే అవ్వాలని కోరుకుంటున్నాను. తప్పకుండా నేను అన్నీ షోస్ చూస్తాను. ఇంత అద్భుతమైన ఈవెంట్ చేసిన శరత్ అనురాగ్ కి కంగ్రాజులేషన్స్.

## అవతార్ ఒక ఎమోషనల్ జర్నీ!

'అవతార్: ఫైర్ అండ్ యాష్' కోసం దేశవ్యాప్తంగా అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. అయితే ఈ ఫ్రాంచైజీకి భారతీయులు ఇంతలా కనెక్ట్ అవ్వడానికి కారణం.. కేవలం అందులోని విజువల్స్, టెక్నాలజీ లేదా ఐమాక్స్ స్కేల్ మాత్రమే కాదుబీ ఆ కథలో అంతర్లీనంగా ఉన్న పక్కా భారతీయ భావోద్వేగాలే అసలు కారణం.



'అవతార్' సిరీస్‌లో హీరో జేక్ సల్లి పాత్ర అచ్చం మన భారతీయ కుటుంబ పెద్దల తరహాలోనే ఉంటుంది. కుటుం బానికి అండగా నిలబడటం, పిల్లల రక్షణే పరమావధిగా బతకడం, నైతిక విలువలు, త్యాగనిరతి... ఇవన్నీ ఆయన పాత్రలో స్పష్టంగా కనిపిస్తాయి. ఇక నేటిరి విషయానికి వస్తేఆమె ఒక తల్లిగా, యోధురాలిగా ఇంటికి దొరికిన బలం. కుటుంబం కోసం దేన్నైనా ఎదిరించే ఆమె పాత్ర, మన సంస్కృతిలోని శక్తివంతమైన స్త్రీ మూర్తికి నిలువుట ద్దంలా అనిపిస్తుంది. సల్లి కుటుంబంలోని అన్నదమ్ముల (నెటేయమ్‌లో'ఆక్) అనుబంధం కూడా మన 'దేశీ' కథలను గుర్తుచేస్తుంది. బాధ్యత, భావోద్వేగాల మధ్య నలిగిపోయే అన్నదమ్ములు, తల్లిదండ్రుల నీడలో పెరిగే పిల్లలు ఈ ట్రాక్ అంతా మన ఇక్కడి ఫ్యామిలీ డ్రామాలను తలపిస్తుంది. పాండోరా గ్రహం కోసం నావీ జాతి మొత్తం ఏకం కావడయమన కథల్లోని 'మన మట్టి, మన మనుషులు' అనే భావనకు భారీ రూపంలా అనిపిస్తుంది. ఇక పాండోరాను నడిపే ఆధ్యాత్మిక శక్తి 'ఐవా' మనం ప్రకృతిని దైవంగా ఆరాధించే విధానానికి ఎంతో దగ్గరగా ఉంటుంది.

## 1984 ప్రజాస్వామ్య పరిరక్షణోద్యమం సజీవ చరిత్ర పుస్తక ఆడియో రూపం

ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఆధ్వర్యంలో ఈ ఏడాది సెప్టెంబర్ 6న విజయవాడలో ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ వెంకయ్య నాయుడు, త్రిపుర రాష్ట్ర గవర్నర్ శ్రీ ఇంద్రసేనారెడ్డి, అసెంబ్లీ స్పీకర్ శ్రీ అయ్యన్న పాత్రుడు చేతుల మీదుగా విడుదల అయిన విక్రమ్ పూల రచించిన 1984: పరిరక్షణోద్యమం



సజీవ చరిత్ర పుస్తకాన్ని ఆడియో రూపంలోకి తెస్తున్నాము. ఈ పుస్తకానికి లభించిన అపూర్వ ఆదరణ నేపథ్యంలో దీనికున్న చారిత్రక ప్రాముఖ్యాన్ని దృష్టిలో పెట్టుకుని దీనిని ఆడియో రూపంలో అందిస్తే.. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది సంఖ్యలో ఉన్న తెలుగు ప్రజలకు చేరుతుందనే ఉద్దేశ్యంతో ప్రముఖ యాంకర్ శ్రీమతి గాయత్రి గాత్రధారణలో ఆడియో పుస్తకాన్ని అందిస్తున్నట్లుగా ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టిడి జనార్దన్ పేర్కొన్నారు. నేడు జరిగిన కార్యక్రమంలో ఆడియో పుస్తకం టీజర్ ను ఎన్టీఆర్ తనయులు శ్రీ నందమూరి రామకృష్ణ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ శ్రీ టిడి జనార్దన్ మట్లాడుతూ.. 1984 ఆగష్టులో గుండె ఆపరేషన్ చేయించుకుని తిరిగొచ్చిన ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌ని నాటి కేంద్ర పాలకులు కుట్రపన్ని పదవీచ్యుతుణ్ని చేస్తే.. ప్రజా బలంతో కాంగ్రెసేతర వ్యక్తుల సహకారంతో మహత్తరమైన ప్రజాస్వామ్య పోరాటం సాగించి కేంద్రం మెడలు వంచి తిరిగి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించి చరిత్రను తిరిగిరాసారని అన్నారు.

## "ఆర్‌కె దీక్ష" ట్రైలర్ లాంచ్

ఆర్ కె ఫిలిమ్స్ , సిద్ధ క్రియేషన్స్ బ్యానర్‌లో డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ నిర్మాణ దర్శకత్వంలో బిఎస్ రెడ్డి సమర్పణలో ఢీ జోడి ఫేమ్ అక్సఖాన్, అలేఖ్య రెడ్డి హీరోయిన్స్ గా, కిరణ్ హీరోగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం ఆర్.కె. దీక్ష. తులసి, అనూష,కీర్తన, ప్రవల్లిక, రోహిత్ శర్మ కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రానికి



రాజ్ కిరణ్ సంగీతం అందించగా మేఘన శ్రీను ఎడిటర్ గా పనిచేశారు. విడుదల దగ్గర పడుతున్న సందర్భంగా హీరో సుమన్ గారి చేతుల మీదగా ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్మాత సి కళ్యాణ్, తెలుగు ఫిలిం చాంబర్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్, తెలుగు చిత్ర నిర్మాత మండలి సెక్రటరీ తుమ్మల ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా... చిత్ర దర్శక నిర్మాత డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ... "మా ట్రైలర్ లాంచ్ కార్యక్రమానికి వచ్చిన అందరికీ నా ధన్యవాదాలు. ట్రైలర్ లాంచ్ చేయాలి అని పిలిచిన వెంటనే హీరో సుమన్ షూటింగ్ నుండి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషం. అలాగే ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి అతిథికి, మీడియా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ సినిమా సుమారు ఒక సంవత్సరంలో పూర్తి చేశాము. 5 పాటలు, 3 ఫైట్స్ తో, మరి కొంత మంది ఆర్టిస్టులతో సినిమా చాలా బాగా వచ్చింది. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మురళి నాయక్ కు ఒక పాట ఈ సినిమా ద్వారా అంకితం చేశాము. జవాన్ లకు మనం ఎప్పుడూ సపోర్ట్ చేస్తూ ఉండాలి.

## 'ఓం శాంతి శాంతి శాంతిః' అందరూ ఈ సినిమాని లవ్ చేస్తారు- తరుణ్ భాస్కర్

ట్యాలెంటెడ్ ఫిల్మ్ మేకర్స్ తరుణ్ భాస్కర్ తన అద్భుతమైన నటనతో కూడా తెరపై అలరి స్తున్నారు. 'ఓం శాంతి శాంతి శాంతిః అనే కొత్త ప్రాజెక్ట్‌లో మరోసారి లీడ్‌లో చేస్తు న్నారు. ఈషా రెబ్బా హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఎ.ఆర్. సజీవ్ దర్శకుడిగా పరిచయం అవు తున్న ఈ చిత్రం, సహజమైన హాస్యం, ఆకట్టుకునే డ్రామాతో కూడిన వినోదభరితమైన విలేజ్ కామెడీ. ఎస్ ఒరిజినల్స్, మూవీ వెర్స్ స్టూడియోస్ సంయుక్తంగా మద్దతునిస్తున్నాయి, సృజన్ యరబోలు, ఆదిత్య పిట్టీ, వివేక్ కృష్ణని, అనుప్ చంద్రశేఖరన్, సాధిక్ షేక్ ,నవీన్ సనివరపు ఈ వెంచర్‌ను నిర్మిస్తున్నారు, కిషోర్ జాలాది, బాల సౌమిత్రి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. మొత్తం షూటింగ్ పూర్తయి, పోస్ట్-ప్రొడక్షన్ పనులు పూర్తి కావస్తున్న నేపథ్యంలో, చిత్ర బృందం సినిమా టీజర్‌ను లాంచ్ చేయడం ద్వారా ప్రమోషన్లపై మొదలుపెట్టింది. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ టీజర్ లో కథ అహంకారం, స్వార్థపూరిత స్వభావం గల ధనవంతుడైన చేపల వ్యాపారి అంబటి ఓంకార్ నాయుడు చుట్టూ తిరుగుతుంది. అతను ఓర్పు, సర్దుబాటును కలిగి ఉన్న మంచి, క్రమశిక్షణ కలిగిన మహిళ కొండవీటి ప్రశాంతిని వివాహం చేసుకుంటాడు. వారి విభిన్న వ్యక్తిత్వాలు ఆకట్టుకునే ఫ్యామిలీ డ్రామాకి వేదికగా నిలిచాయి, టీజర్ సూచించినట్లుగా, ఈ కుటుంబ కథా చిత్రంలో ఊహించని మలుపు వుంది. దర్శకుడు ఎ ఆర్ సజీవ్ దీనిని భిన్నమైన, నవ్వించే మూమెంట్స్ నిండిన ఆరోగ్యకరమైన ఎంటర్‌టైనర్‌గా రూపొందించారు. రైటింగ్, కథనం అందరినీ ఆకట్టునేలా వుంది. సినిమాటోగ్రాఫర్ దీపక్ యెరగర గోదావరి జిల్లాల అందాన్ని ఆకట్టుకునే, కంటికి ఆహ్లాదకరమైన ఫ్రేమ్‌లతో తీశారు, జే క్రిష్ సంగీతం ముఖ్యంగా ఉల్లాసమైన థీమ్ ట్రాక్ ఆకట్టుకుంది. నిర్మాణ విలువలు గొప్పగా వున్నాయి. గ్రామీణ నేపథ్యంలో సాగే పాత్రలో తరుణ్ భాస్కర్ తన నటనతో కట్టిపడేశారు. ఐపిఎల్ సంభాషణ తన పాత్రని హైలైట్ చేసే హ్యూమరస్ బిట్‌గా నిలుస్తుంది. ఈషా రెబ్బా తన పాత్రలో ఆకట్టుకుంది. అద్భుతమైన వినో దంతో టీజర్ ప్రామెసింగ్ వుంది. లాంగ్ వీకెండ్ ని సద్వినియోగం చేసుకోవాలనే లక్ష్యంతో జనవరి 23న రిపబ్లిక్ డే వీకెండ్ లో సినిమాని విడుదల చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు.





## "చెన్నై లవ్ స్టోరీ" కంటెంట్ పై కాన్ఫిడెంట్ గా కిరణ్ అబ్బవరం

హీరో కిరణ్ అబ్బవరం రీసెంట్‌గా "కె ర్యాంప్"తో సక్సెస్ అందుకుని ఉత్సాహంలో ఉన్నాడు. ఆ సక్సెస్‌ను తన కొత్త సినిమా "చెన్నై లవ్ స్టోరీ" కంటిన్యూ చేస్తుందనే కాన్ఫిడెన్స్ ఆయనలో కనిపిస్తోంది. సరికొత్త



ప్రేమ కథగా రూపొందుతున్న ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. తాజాగా మేజర్ షెడ్యూల్ కంప్లీట్ చేశారు. ఈ సందర్భంగా కిరణ్ అబ్బవరం మూవీ ఔట్ పుట్ మ్యాజికల్‌గా వచ్చిందంటూ సోషల్ మీడియా పోస్ట్ చేశారు. "చెన్నై లవ్ స్టోరీ" సక్సెస్‌పై ఈ యంగ్ హీరో పూర్తి నమ్మకంతో ఉన్నట్లు తెలుస్తోంది. "చెన్నై లవ్ స్టోరీ" సినిమాను అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై సాయి రాజేశ్, ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు. సాయి రాజేశ్ కథను అందిస్తున్న ఈ చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీగౌరి ప్రియకిరణ్ అబ్బవరంకు పెయిర్‌గా కనిపించనుంది. ఈ చిత్రానికి మెలొడీ బ్రహ్మ మణిశర్మ మ్యూజిక్ అందిస్తున్నారు.

## కామెడీ థ్రిల్లర్ "గుర్రం పాపిరెడ్డి"

నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా "గుర్రం పాపిరెడ్డి". ఈ చిత్రాన్ని డా. సంధ్య గోలీ సమర్పణలో ప్రొడ్యూసర్స్ వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మిస్తున్నారు. డార్క్ కామెడీ





కథతో ఇప్పటి వరకు మనం తెరపై చూడని కాన్సెప్ట్‌తో దర్శకుడు మురళీ మనోహర్ రూపొందిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న "గుర్రం పాపిరెడ్డి" సినిమా ఈ నెల 19న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. "గుర్రం పాపిరెడ్డి" సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ వీడియోను మేకర్స్ ఫన్నీగా రూపొందించారు. ఈ వీడియోలో యాక్టర్స్ ఫరియా అబ్దుల్లా, రాజ్ కుమార్ కాసిరెడ్డి, వంశీధర్ కోసిగి మూవీ ప్రమోషన్ కోసం హిలేరియస్ కంటెంట్ చేయడం, హీరో నరేష్ అగస్త్య వచ్చి రిలీజ్ డేట్ అనౌన్స్ చేయడం చూపించారు. అలాగే ప్రీ రిలీజ్ ఈవెంట్ కోసం ప్రభాస్, మహేశ్ బాబును గెస్ట్ లుగా తీసుకొచ్చేందుకు వీళ్లంతా ప్రయత్నాలు చేయడం సరదాగా ఉండి నవ్విస్తోంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044